VI
2

5th July, 1977.
(Tuesday)
14 Ashadh, 1899 S.E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates
OFFICIAL REPORT

CONTENTS

	PAGES
Oral Answers to Questions.	.. 125
Short notice Questions and Answers	.. 151
Written Answers to Questions (Starred).	.. 154
Matters under Rule 329 :	
(1) Strike by the Medical post-graduate students and interns	.. 156
(2) Admissions into 8th Class in Tirupathi schools	.. 163
Calling Attention to Matters of Urgent public Importance :	
(1) Utilisation of road cess collected by Government for formation of roads in Palnad taluk	.. 165
(2) Agitation by the Tobacco workers in the State	.. 166
(3) Agitation among the students and parents due to closure of Kakatiya Degree College at Warangal	.. 166
Papers laid on the Table :	
(1) Notifications containing amendments to Andhra Pradesh Motor Vehicles Rules, 1964	.. 167
Paper placed on the Table :	
Report on the decisions of the Business Advisory Committee	.. 168
Announcements :	
Time fixed for the receipt of amendment to Bills.	.. 169
Annual Financial Statement (Budget) for 1977-78 —Voting of Demands for Grants	.. 169
Public Works, Road Development, Transport Department, Minor Port Development	.. 169

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD
1978

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMI

Principal Officers

Speaker :	Sri R. Dasaratharama Reddy
Deputy Speaker :	Sri Syed Rahmat Ali
Panel of Chairmen :	1. Sri Kaza Ramanadham 2. M. Narayan Reddy 3. Smt. T.B.S. Ananda Bai 4. Sri Vanka Satyanarayana 5. Smt. N. Vijaya Laxmi 6. Sri Appanna Dora
Secretary :	Sri K. Sreerama Chari
Deputy Secretaries :	1. Sri E. Sadasiva Reddy 2. Sri D L. Narasimham
Assistant Secretaries:	1. Sri M. Ramanadha Sastry 2. Sri S. Purnananda Sastry 3. Sri R. N. Sarma 4. Sri K. Kutumba Rao 5. Sri Md. Ghouse Khan 6. Sri T. L. Balaram 7. Sri M. Viswanatham 8. Sri J. V.Ramana Murthy
Chief Reporter :	Sri Habeeb Abdur Rahman

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Thirteenth Day of the Tenth Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 5th July, 1977.

The House met at Half-Past Eight of the Clock

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

Bringing of Kidney Dialyser to India

166—

* 9457 Q.–Sri Nallapareddi Sreenivasul Reddi(Gudur):—Will the Minister for Health and Medical be pleased to state:

(a) whether it is a fact that Manchester Royal Infirmary has gifted a Kidney Dialyser through Dr. Ramachandra Rao, M.R C.P., Superintendent, Osmania Hospital, Hyderabad for usage in teaching hospitals in Andhra Pradesh;

(b) if so, the reasons for the delay in bringing the Kidney Dialyser to India:

(c) when will it be brought to Andhra Pradesh; and

(d) whether the transport charges will be borne by the State Government?

The Minister for Health and Medical (Sri K. Rajamallu) :—

(a) Yes Sir, They have donated it to Osmania Medical College, Hyderabad through Dr. A. Gopala Krishna, Assistant Professor of Nephrology and not through Dr. Ramachandra Rao in Osmania General Hospital, Hyderabad, A.P.

(b) The delay was due to lack of Foreign Exchange facilities and time taken in completing the required formalities, such as payment of freight charges in England in the shape of pound money etc.

(c) It has already been brought on 30–4–1976 to Osmania General Hospital, Hyderabad.

(d) No, Sir. The transport and other incidental charges were borne by a few doctors from Hyderabad now working in U.K. and Dr. A Gopal Krishna, Assistant Professor, Nephrology contributed and raised the amount needed for transporting thee quipment to India.

---

*An asterisk before the name indicates confirmation by the Member

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—కిడ్నీ డయలైజర్ విలువఎంత ఉంటుంది? అది సరిగా పని చేస్తున్నదా? ఉస్మానియా హాస్పిటల్‌లోనే వున్నదా?

(శ్రీ కె. రాజమల్లు:—మొన్ననే యిన్‌స్టాల్ చేసినారు. యింకా కొన్ని కాంపొనెంట్స్ కావాలి. ఆ కాంపొనెంట్స్‌కు 6 లక్షల 68 రూపాయలు కావాలంటే ఓవర్ ఆల్ ఫండ్స్ నుంచి యివ్వాలని జి.ఓ. యిస్యు చేశాము. మొత్తం యింపార్టెంట్ కాంపొనెంట్స్ వచ్చి ఉంటే ఒక నెలలో ఫుల్‌ఫ్లెడ్జ్‌డ్ ఫంక్షన్ వస్తుంది.

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—దీని కాస్ట్ ఎంత ఉంటుంది?

(శ్రీ కె. రాజమల్లు:—మాంచెస్టర్ రాయల్ యిన్‌ఫర్‌మరి వారు నెఫ్రాలజి మెయిన్ యూనిట్‌కు ఫ్రీగా డొనేట్ చేసినారు. It is costing about more than 10 lakhs.

Sri A. Sriramulu (Eluru):—Are we undertaking Dialyser in this Neptrology unit now and are we successful in that process?

Sri K. Rajamallu;—There is no doubt about that. We are going to make it very successful and concerned doctor has been trained in England and the staff also is being trained.

Sri A. Sriramulu:—Are we now doing that dialysis?

Sri K. Rajamallu :—We are not doing immediately. Within a month's time we are going to do it.

Sri D.Venkatesham (Kuppam) :—How many doctors have been trained in this State and are there any proposals to give this sort of training to any other doctors and whether any doctors have been deputed to foreign countries to learn this.

Sri K. Rajamallu :—There is only one doctor we have sent abroad and he is Dr. Gopalakrishna. He has been fully trained and after commissioning the plant the staff is going to be trained.

Enquiry on the allegations against the Lady Asst. Surgeon of Parvathipuram

167—

*9549 Q—Sri Ch. Parasurama Naidu (Parvathipuram) :—Will the Minister for Health and Medical be pleased to state :

(a) whether it is a fact that in an enquiry on allegations against the Lady Asst. Surgeon of Parvathipuram the enquiry officer recommended her transfer from the place to facilitate further enquiry in view of the fact that she is bringing political pressure;

(b) whether two of the allegations relate to grave professional misconduct resulting in unlawful killing of two patients and suppression of evidence of the mis-conduct ; and

(c) the reasons for not ordering the enquiry by C.I.D. into the allegations.

The Minister for Health and Medical (Sri K. Rajamallu) :— (a) The Enquiry Officer has recommended to the Director of Medical and Health Services for transfer of Lady Asst. Surgeon of Parvathipuram to fecilitate further enquiry as it was not possible to assess real truth in the allegations in the atmosphere of highly surcharged with emotions between different groups of people.

(b) Yes, Sir. The allegations are, however, not established against the Lady Asst. Surgeon, Parvathipuram.

(c) The parents or other interested parties of the deceased have to lodge a complaint with the police for investigation. However, the complaint received by Government from the hon. Members has been referred to the Inspector General of Police for taking necessary action.

Sri D. Venkatesham:—What were the allegations that have been lodged against the said lady doctor and how many are being proved and what is the representation made by the hon. Member.

Sri K. Rajamallu:—I said that they are under investigation. His allegations are (1) that she attends her husband's private clinic (2) She refers the cases to her husband's private clinic from the Government hospital (3) The patients who die in her husband's clinic are being transferred to the Government hospital in order to escape from her mistake and (4) That she demanded money from the patients. There are complaints which are under investigation, and that she killed two patients unlawfully. This is in the year 1973 and they are under investigation.

Sri D. Venkatesham:—When the patients died in her husband's clinic how the dead bodies can be transferred to the Government hospital?

Sri K. Rajamallu:—That is yet to be discovered.

Sri A. Sriramulu :—This allegation in regard to the unlawful killing, I am not able to understand. What exactly is this phrase "unlawful killing" meant, because Minister said 'yes' for this sub-clause. The sub-clause reads like this: professional misconduct resulting in unlawful killing of two patients'. This is the question and you have said 'yes'.

Sri K. Rajamallu:—His complaint is that she is not an anaesthetist but in her husband's hospital she has given anaesthesia. Because she was not a trained anaesthetist the patient died in her husband's hospital and that patient was brought to the hospital. That

is what he claims. All these things are under investigation. It is difficult for me to say whether the patients alleged to have been died on the basis of injection or any other basis, I don't know.

Sri A. Sriramulu:—I am not able to understand this expression. Killing can never be lawful.

Mr. Speaker:—Misconduct resulting in death.

Sri A. Sriramulu :—That is true. We might have put in a question according lo our amenities and according to our convenience. At least the Minister while answering will have to explain to us that there is no lawful killing. Do you believe that there is no lawful killing?

Sri K. Rajamallu:—There will not be any unlawful killing at all. In his report he has mentioned in this language.

శ్రీ వంక సత్యనారాయణ (వెనుగొండ) : — ఇది 1978లో వచ్చినది అన్నారు. మనం 1977లో ఉన్నాము. ఈ ఎంక్వయిరి 4, 5 సంవత్సరాలు పడితే అల్టిమేట్‌గా ఎలక్షన్స్ అయి యింకో అసెంబ్లి సెషన్ వాటివరకు తేలదా? దీనికి టైమ్ ఫిక్స్ చేశారా ? వాలుగు ఏళ్ళు ఒక డాక్టర్ మీద ఎంక్వయిరి వచ్చినది అంటే పబ్లిక్ ఉద్దేశ్యం ఏలా ఉంటుంది ? ఈ డిలే కావడానికి కారణం ఏమిటి ? డిలే చేసిన వారి మీద యాక్షన్ తీసుకుంటారా ?

శ్రీ కె. రాజమల్లు:– డిలే అయింది. ఎంక్వయిరి చేయడానికి ఆఫీసర్‌ను ఎప్పాయింట్ చేసినారు. ఆయన పోయి, వివరాలు బైటకు రావడం లేదు. ఎంతవరకు అయితే ఆమెను షిఫ్టు చేయడానికి వీలు లేదో అంతవరకు— It is difficult to dig out the truth, he said. On that basis that woman was shifted from that place to some other place, but she went to the High Court, హైకోర్టులో రిట్ పెటిషన్ ద్వారానే ఆర్డరు తీసుకువచ్చినది. ఆ స్టే ఆర్డరు చాల కాలం పట్టింది. అంతవరకు ఆమె అక్కడే ఉండవలసి వచ్చింది. గవర్నమెంట్ ప్లీడర్ ద్వారా స్టే వేకెట్ చేయించాలంటే 6 పాయింట్ ఫార్ములా క్రింద ట్రిబ్యునల్ వచ్చినది. ఆది చేయడానికి వీలులేదు.

Ultimately it was vacated. We have shifted that lady to some other place and she has not reported to duty and the whole thing is under investigation. Very soon we will see that the enquiry is completed and action is taken.

శ్రీ వంక సత్యనారాయణ : — ట్రాన్స్‌ఫర్ స్టే ఆర్డరు యిచ్చారా ? ఎంక్వయిరీ స్టే ఆర్డర్ యిచ్చారా ?

శ్రీ కె. రాజమల్లు :— ట్రాన్స్‌ఫర్ స్టే ఆర్డర్.

Mr. Speaker :— Minister has said enquiry could not be conducted without transferring her. Unless she is transferred there is no possibility of getting evidence against her.

Sri A. Sriramulu:— Now very serious information has been brought to the notice of the House that she went to the Court to circumvent the Order of transfer. When the stay was vacated she has not reported for duty. This is a very serious charge against the Government officer, practically flouting the orders of the Government. Why the Government did not keep her under suspension and give her a show cause notice as to why she should not be removed from service.

Sri K. Rajamallu :— That is why the final enquiry is going to be completed very soon. On that basis we will take action.

HOUSE CONSTRUCTION LOANS TO THE INDUSTRIAL WORKERS WHO UNDERWENT STERILIZATIONS

168—

* 9790Q.—Sri M. Nagi Reddy (Gurajala) :— Will the Minister for Labour be pleased to state :

(a) whether the Government propose to introduce a scheme to grant House Construction loans for those industrial workers undergoing sterilisation; and

(b) if so, the details of the Scheme ?

The Minister for Labour (Sri T. Anjaiah);—

(a) No scheme has so far been formulated in respect of Industrial workers.

(b) Does not arise.

HOUSING FACILITIES TO WORKERS WHO UNDERWENT FAMILY PLANNING OPERATIONS

169—

*9329 Q.— Sarvasri Vanka Satyanarayana and M. Nagi Reddy :— Will the Minister for Labour be pleased to state :

(a) whether the Government have issued orders to provide housing accommodation facility, only to those workers who have undergone family planning operation ; and

(b) if so, whether a copy of those orders will be placed on the Table ?

Sri T. Anjaiah :—

(a) No, Sir,

(b) Does not arise.

(శ్రీ) యమ్. నాగిరెడ్డి :—స్లెరిలైజేషన్, ఫామిలి ప్లానింగ్ ఆపరేషన్ అండర్‌గో అయిన వారికి ప్రిఫరెన్స్ ఇచ్చి హౌస్ కనస్ట్రక్షన్‌కు కావలసిన సదుపాయం చేస్తామని పత్రికలలో వచ్చినిది కాదు అంటున్నారు. అనేక ఇండస్ట్రీస్‌లో సిటిస్‌లో ఉండే ఇండస్ట్రీస్‌లో గాని ఎక్కడికి వెళ్ళినా హౌసింగ్ ఫెసిలిటీస్ లేవు అన్నారు. దానికి ఒక ప్రపోజల్ గవర్నమెంట్ తరపున హౌసింగ్ ఫెసిలిటీస్ కలిగించడానికి చేస్తున్నారు. ఎప్పటిలోగా ఇండస్ట్రియల్ లేబర్‌కు అందరికి హౌసింగ్ ఫెసిలిటీస్ వస్తాయో చెప్పగలరా ?

Sri T. Anjaiah :—That is a separate question.

(శ్రీ) వంకా సత్యనారాయణ :—సంజయ్‌గాంధి పేరు చెప్పేటప్పటికి మంత్రిగారు నిజం చెప్పడానికి భయపడుతున్నట్లున్నారు. ప్రతి ఇండస్ట్రియల్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లో ఖచ్చితంగా డైరక్షన్స్ ఏమంటే—ఫామిలి ప్లానింగ్‌ను ఎంకరేజ్ చేస్తూ, ఫామిలి ప్లానింగ్ చేసుకొన్న వారికి ఇచ్చే ఇన్‌సెంటివ్స్‌లో ఇది కూడా ఒకటిగా పెట్టిన మాట వాస్తవం అవునా కాదా ?

Sri T. Anjaiah :—We have discussed at Labour Commissioner's level and at Labour Secretary's level. నేను కూడా మాట్లాడాను. బ్యాంక్స్ ఇచ్చినా ఇంటరెస్ట్ చాల ఉన్నది. 11 పర్సంట్, 14 పర్సంట్, 16 పర్సంట్ వున్నది. అందు గురించి ఈ స్కీమ్ ఫైనలైజ్ కాలేదు.

AMENDMENTS IN CO-OPERATIVE SOCIETIES RULES

8-40 a. m. 170—

*8439 Q.— Sri M. Nagi Reddy :—Will the Minister for Co-operation be pleased to state :

(a) whether the Government have decided to delete the provision in the Co-operative Societies Rules that no person shall continue on the Governing body for more than two years in the Co-operative institutions ; and

(b) if so, when it will come into force ?

The Minister for co-operation (Sri B. Subba Rao) :—(a) No Sir.

(b) Does not arise.

PANCHAYATI RAJ MINISTERS, CONFERENCE AT BANGALORE.

1[illegible]—

*8838 Q.—Sri M. Nagi Reddy:— Will the Minister for Panchayat Raj be pleased to state :

(a) whether Panchayat Raj Ministers, conference was held at Bangalore in the month of September 1976;

(b) if so, the decision taken in the said conference; and

(c) the steps proposed to be taken by our Government to implement the decisions?

The Minister for Panchayati Raj (Sri L. Lakshmanadas):—

(a) The member is apparently referring to the Panchayati Raj Zonal Conference of Southern States which was held at Bangalore in the month of September, 1976, under the auspices of all India Panchayat Parishad New Delhi and Karnataka Panchayat Parishad, Bangalore.

(b) In the said Conference the following subjects were considered and certain recommendations were made:—

(1) System of Election in Village Panchayats and Preservance of Community Life in Villages and Pattern and Problems of Panchayat Raj.

(2) Panchayati Raj Institution and their resources.

(3) Panchayati Raj and Weaker Sections of the Society.

(4) Role of Panchayati Raj Institutions in the implementation of 20 Point Programme and 5 Point Programme-National Population Policy.

(c) The recommendations made by the Zonal Conference are under examination.

(శ్రీ ఎమ్. నాగిరెడ్డి:— ఎలక్షన్స్ మెథడ్ ఎలా ఉండాలని, ఫైనాన్సెస్ ఎలా యింప్రూవ్ చేయాలని, పికర్ సెక్షన్స్‌కు ఎలాంటి కార్యక్రమాలు చేయాలని, యిలాంటి వాటి మీద చర్చలు జరిగినాయి, ఆ చర్చల మీద అక్కడ తీసుకొన్న నిర్ణయాలు ఏమిటి? ఆ నిర్ణయాలు కేబినెట్ మీద పెడతారా? వాటిని ఏ డేట్‌లోగా అమలు జరపాలని అనుకొన్నారు? కన్సిడరేషన్ కాదు వాటిని గురించి యిదివరకే చర్చ జరిగి ఉన్నది.

(శ్రీ ఎల్. లక్ష్మణదాస్:— ఆ రిక మెండేషన్స్ చదువుతాను. ఎలక్షన్స్ విషయంలో Sarpanches of the Gram-panchayats and Presideats of the Panchayat Samithis should be elected directly by the voters. (2) Adequate representation should be given to the members of S. Cs., S.Ts and women on Panchayat Raj bodies. మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు ఈ రెండు ఫుల్‌ఫిల్ చేశాము. థిసోర్సెస్ విషయంలో viable panchayati raj should have a population of not less than thousand with a potential income of Rs. 10,000 per year. (3) Not less than 25% of the State's expenditure should be set apart for rural development works through the various tiers of Panchayat Raj system. This will be over and above other expenditure through departments of Government like P. W. D., Agriculture and Education. (4) Assessment of

taxes, especially in village should be by third party. Collection of taxes should be entrusted to other agency if there is no machinery for collection of taxes at Panchayat Raj level. There should be revision of assessment. 5) All items of expenditure by the State in the panchayat area should be only in consultation with the Panchayat. (6) Per capita grant of Rs. 10 per head should be released to panchayats for welfare activities. (7) Panchayats should be permitted to avail bank loan for viable projects.

Mr. Speaker :—That is enough for the present.

Sri L. Lakshmanadas :—I will place it.

(శ్రీ) డి. వెంకటేశం :—మంత్రిగారు తమ సుదీర్ఘమైన ఉపన్యాసంలో రికమెండేషన్స్ చెప్పారు. ఈ విప్లవాత్మకమైన మార్పులు ఏ స్టేట్‌లో అయినా తెచ్చారా? ఆ పరిక్యులర్స్ చెపుతారా?

(శ్రీ) ఎల్. లక్ష్మణదాస్ :—మన స్టేట్‌లో చాలవరకు తెచ్చాము. మన స్టేట్‌లో పంచాయితీలకు, సమితిలకు డైరక్ట్ ఎలక్షన్సు అన్నాము. వికర్ సెక్షన్స్‌కు మనం అనుకున్న దానికంటే ప్రోపర్ రిప్రజంటేషన్ ఇచ్చాము. వారు 10 రూపాయలు అని చెప్పారు. ఒక రూపాయి ఇచ్చాము. ఫైనాన్స్ కార్పొరేషన్ విషయంలో మనం ఆలోచన చేస్తున్నాము. వేగంగా ఏర్పాటు చేయాలని. చాలవరకు మన స్టేట్‌నే కాపి చేశారు, అన్ని స్టేట్స్ కూడ తీసుకోవాలని అనుకుంటున్నారు.

Sri S. Jaipal Reddy :— Our Minister says they will implement everything.

Mr. Speaker :—Not everything, many things.

Sri S. Jaipalreddy (Kalvakurthy) :—But those many things are only on statement and not on ground. What the Minister has got to say about that?

(శ్రీ) ఎల్. లక్ష్మణదాస్ :—గౌరవసభ్యులు తెలుసుకొని ఉంటారు. మొన్న 16 వ తేది నుంచి అమలులో పెట్టాము. క్రమక్రమంగా ఒక్కొక్కటి ఎఫెక్ట్‌లోకి వస్తాయి.

(శ్రీ) సి. పీటర్ పాల్ :—పంచాయితిరాజ్‌లో రిజర్వేషన్స్ గురించి షెడ్యూల్డు కాస్ట్, గిరిజనులకు ఇతరులకు చెప్పారు. వెనుకబడిన తరగతులవారికి స్థానాలు కల్పించడం గురించి చెప్పలేదు. అది ఏమి చెపుతారు?

(శ్రీ) ఎల్. లక్ష్మదాస్ :—ఆ కాన్‌ఫరెన్సులో జరిగిన రికమెండేషన్స్ చెప్పాను. దానిని గురించి వేరుగా చెప్పడానికి లేదు. వాటిని గురించి ప్రత్యేకంగా వచ్చినారు. చర్చిస్తున్నాము.

(శ్రీ) బి. రామశర్మ (చేవరకొండ) :—నూటికి 80 నుంది గ్రామీణ ప్రాంతాలలో ఉంటారు. గ్రామ పంచాయితీకి పర్ హెడ్ ఒక రూపాయి

ఇవ్వాలని నిర్ణయం చేసుకొన్నా, ఒక్క రూపాయి ద్వారా గ్రామీణ అభివృద్ధి జరగడానికి అటంకంగా ఉంటుంది. బెంగుళూరు సమావేశం దృష్ట్యానైనా దానిని పెంచడానికి ప్రయత్నం చేస్తారా?

(శ్రీ) ఎల్. లక్ష్మణదాస్ :—ఈ విషయంలో మన మంత్రిగారు 1968 లో ఆలోచన చేశారు. మన ఆర్థిక పరిస్థితులు బాగులేవు. కాని రికమెండేషన్స్‌లో కూడ 25% of the State income అని అన్నాము. తప్పకుండా ఆ రోజు వస్తుంది. మనం ఆగాలి.

(శ్రీ) సిహెచ్. కాశయ్య (పాల్వంచ):—పంచాయితీరాజ్ చట్టంలో తెచ్చిన మార్పులు అమలుపరచబడ్డవి. ఆ చట్టం ప్రకారం ఎన్నికలు వెంటనే జరిపించడం అవసరం ఎప్పుడు ఎన్నికలు జరిపిస్తారు?

(శ్రీ) ఎల్. లక్ష్మణదాస్ :—నేను చాలసార్లు చెప్పాను. ఇప్పుడు కూడ చెపుతున్నాను. వీలైనంత వేగంగా ఎన్నికలు జరపాలి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (యల్లారెడ్డి):—బెంగుళూరు కాన్‌ఫరెన్స్‌లో పంచాయితీరాజ్ ఎబాలిష్ చేయాలని మూవ్ చేశారా?

(శ్రీ) ఎల్. లక్ష్మణదాస్ :—అటువంటిది అక్కడ వచ్చేవారు మూవ్ చేయలేదు డెమొక్రసి మీద నమ్మకం ఉన్నవారు మూవ్ చేయరు. ఎన్నికల విషయం చెప్పారు ఈ స్టేట్‌కు సంబంధించినంతవరకు ఎన్నికలు పెట్టి ఉండే వాళ్లం. కాని రాజకీయ వాతావరణం దీనిమీద పడకుండా ప్రశాంత వాతావరణంలో చేయాలని చూస్తున్నాము.

(శ్రీ) పి జనార్దనరెడ్డి :—అధ్యక్షా, వెయ్యిమంది జనాభాగల గ్రామాలను పల్లాలను సెపరేట్ పంచాయితీలుగా చేస్తామని మంత్రిగారు అన్నారు. దానితో పాటు పదివేల ఇన్‌కమ్ కూడా ఉండాలి అన్నారు. వెయ్యిమంది జనాభా ఉండే చోట పదివేల ఆదాయం ఎక్కడ ఉంటుంది. అది తక్కువ చేయాలని మనవి చేస్తున్నాను. 8-50 a. m.

(శ్రీ) జె. వెంగళరావు :—అది ఒక రికమెండేషను. ఆయన చేస్తున్నాను అని ఎక్కడ చెప్పాడు.

(శ్రీ) సి. వి. కె రావు (కాకినాడ) :—అన్నీ మనని ఇమిటేట్ చేస్తున్న సూచనలే వచ్చాయి అన్నారు, అంటే మంత్రిగారి ధోరణికూడా వారు ఇమిటేట్ చేశారా కోతలు కోయడంలో.

(శ్రీ) ఎల్. లక్ష్మణదాసు :—కోతలు ఇక్కడ లేవు. ప్రాక్టికల్‌గా చూపించాము. దక్షిణ ఇండియాలోనేకాదు, యావత్ భారతదేశంలో మనదే మోడల్ పంచాయతీ అనేది అందరూ అంగీకరించిన విషయం. కోతలు ఇక్కడ లేవు. ఆ సిస్టమ్ మన ప్రభుత్వములోనే లేదు.

(శ్రీ) ఎమ్. నాగిరెడ్డి :—10 పర్సంటు బోర్ హెడ్ అని రికమెండేషనులో ఉంటే ఇక్కడ రూపాయే ఉంది. ఎన్నికల విధానం అమలు జరపాలి అనే

చట్టము చేయడము అనేది తప్ప తక్కినవి ఏమీ అమలు జరపడంలేదు. వాటిలో 50 శాతము చేసినా రికమెండేషన్స్ ఉపయోగించినట్టు అవుతుంది. కాని అది ఏమీ కనిపించడంలేదు. అందువల్ల పోనీ కనీసం పది రూపాయలు కాకపోయినా పర్ హెడ్ నాలుగో అయిదో వచ్చేటట్లు అయినా చేస్తారా ?

(శ్రీ జె. వెంగళరావు :—కాదండీ మీరు ఒక ప్రక్కన లాండు రివెన్యూ రద్దు చేయమని నాన్ ఆఫిషియల్ తీర్మానం తీసుకువస్తారు. గత 17, 18 సంవత్సరాలనుంచి పర్ హెడ్ 25 పైసలు ఇస్తున్నాము. అప్పుడు ఒక్క రూపాయి ఇస్తున్నారు.

Suffering of School Children from Various Diseases Due to Lack of Proper Diet

172—

*8921 Q.– Sri P.V. Ramana (Anakapalli): Will the Minister for Education and Cultural Affairs be pleased to state:

(a) whether it is a fact that the Doctors of Medical College at Tirupathi examined 10,000 pupils in 25 primary schools in the month of September 1975;

(b) if so, whether it is not a fact that they were found suffering from various diseases due to lack of proper diet;

(c) whether it is also a fact that there is no proper air, ligh and drinking water facilities in the schools; and

(d) if so, the action taken to rectify the lapses mentioned in clauses (b) & (c) above?

The Minister for Education (Sri M. V. Krishna Rao:)—

(a) The School Health Clinic attached to S.V. Ruia Hospital Tirupathi, examined about 10,000 school children in 52 Elementary and Upper Primary Schools under Tirupathi Municipality as well as private un-aided schools in that Municipality during 1975-76.

(b) It is a fact that many children were found suffering from various vitamin deficiency diseases.

(c) Most of the schools do not have toilet and drinking facilities. Except for two schools i.e. S.V. Upper Primary School and the school in 'D' type quarters the other schools do not have adequate light and ventilation.

(d) Children with vitamin deficiency were given if they need the attention of the specialist they are refferred to the specialists. The Municipality and Managements would be instructed to take steps to provide adequate and suitable accommodation etc., immediately.

(శ్రీ పి. వి. రమణ :—అధ్యక్షా, పెస్టు కండక్టు చేస్తే బయటపడ్డ విషయాలు. కాబట్టి మొత్తంమీద అన్ని బిల్డింగ్సుని సెల్ రైట్ చేయడానికి డైరెక్షన్ తీసుకుంటారా ? డైరెక్షన్ ఇస్తారా ? ఒక్క తిరుపతిలోనే కాకుండా, రాష్ట్రం మొత్తంమీద అంటే మునిసిపాలిటీలోనే కానివ్వండి సమితులలోనే కానివ్వండి జువరల్ డైరెక్షన్స్ ఏమైనా పంపిస్తారా ?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—హైదరాబాదు నీలోఫారు హాస్పటల్‌లో, వైజాగు కె జి. హాస్పటల్‌లో ఇటువంటి క్లినిక్సు పెట్టారు. పబ్లిక్ హెల్తు సెంటర్స్‌లో డాక్టర్స్‌కి కూడా ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది.

శ్రీ సి. పీటర్ పాల్ (ప్రత్తిపాడు) :—రికగ్నిషన్ ఇచ్చేప్పుడు వెంటిలేషను, ఎకామడేషను, ప్లే గ్రౌండు ఇవి అన్నీ సరిగా ఉంటేనేగాని ఇవ్వకూడదు అనే కండిషన్ ఉంది. అది పాటించకుండా రికగ్నిషన్‌కి రికమెండు చేసిన ఆఫీసర్స్‌మీద మంత్రిగారు ఏమి చర్య తీసుకుంటారు ? అవి ఇన్వెస్టిగేట్ చేయిస్తారా ? ఆ విధంగా స్టేటులో ఎన్ని స్కూల్సు ఉన్నాయి ?

శ్రీ ఎమ్.వి.కృష్ణారావు :—కొన్ని స్కూల్స్ బిల్డింగ్స్ లేకుండా కూడా ఉన్నాయి. పిల్లలు చదువుకోవాలి కనుక తరువాత బిల్డింగులు కడతాము అని చెప్పి గౌరవసభ్యులు అడుగుతూ ఉంటే నే పర్మిషన్ ఇవ్వడం జరుగుతూ ఉంది.

శ్రీ వి. శ్రీకృష్ణ :—పిల్లల స్కూల్స్‌లో ఇచ్చిన ఆహారం సక్రమంగా పిల్లలకు అందడంలేదని కంప్లయింట్స్ ఉన్నాయి వాటిమీద జరిగిన చర్య తీసుకోవడం లేదు. అటువంటివి ఏమైనా మీ దృష్టికి వచ్చిచాయా ?

శ్రీ ఎమ్.వి. కృష్ణారావు :—నాకు ఎక్కడైనా కంప్లయింట్స్ వస్తే వెంటనే చర్య తీసుకుంటున్నాను. డి.యి.ఓ. మెడికల్ డైరెక్టర్ ఎన్‌క్వయిరీ చేస్తున్నారు. స్పెసిఫికుగా ఏమైనా ఉంటే అప్పుడు ఎన్‌క్వయిరీ చేస్తాము.

శ్రీ వి. శ్రీకృష్ణ :—కుంట్లూరు గ్రామంలో ఉందని నేను కంప్లయింటు చేశాను. ఎన్‌క్వయిరీ చేశారు. రిపోర్టు కూడా వచ్చింది. సంవత్సరం అయింది. ఇంతవరకు ఏమీ ఏక్షన్ లేకుండా అట్లాగే ఉంది. పిల్లల తిండితో మేనేజిమెంటు తింటోంది.

శ్రీ ఎం.వి. కృష్ణారావు :—దానిమీద ఏక్షన్ తీసుకుంటాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—వెంటిలేషను మొదలైన ఇబ్బందులు ప్రయివేటు స్కూల్స్‌లోనే కాదు, గవర్నమెంటు స్కూల్స్‌లో కూడా ఉంది. నేను స్వయంగా చూశాను. చిమ్మచీకటిగా ఉంటుంది. కిటికీలు ఉండవు. అవి మంత్రిగారి దృష్టికి వచ్చాయా ? దానిమీద తీసుకున్న ఏక్షన్ ఏమి ?

శ్రీ ఎమ్.వి. కృష్ణారావు :—అద్దె ఇల్లు తీసుకున్నప్పుడు వారు రక రకాల అభ్యంతరాలు పెడతారు, వాస్తు శాస్త్ర ప్రకారం ఉండదని వారు మార్పులకు ఒప్పుకోరు. ప్రభుత్వము కట్టేవి మాత్రం కావలసినంత వెంటిలేషను కావలసినంత గాలి వచ్చేటట్లుగా ఏర్పాటు చేసి కడుతున్నాము. పిల్లలు నంతవరకు వెంటిలేషను ఉండేటట్లుగా ఏర్పాటు చేయవలసి ఉంటుంది.

Sri S. Jaipal Reddy :- Sir, school children having malnutrition in Andhra Pradesh is a general phenomenon. This is a very important question, because physical health of children is bearing on the mental health of children. So what is the integrated programme of the Government to meet this problem?

(శ్రీ) యమ్.వి. కృష్ణారావు :—అటువంటి డిసీజు ఏమైనా ఉంటే స్పెషలిస్టు దగ్గరికి వారిని పంపిస్తున్నాము. అది ఇందాకనే చెప్పాను.

Sri S. Jaipal Reddy :—Sir, when it is a general problem, there is no question of bringing specific instances to the notice of specialists. Firsts thing is, the Government should take steps to see that health of children is checked up and the second thing is that Mid-Day Meal Programme is strengthened and extended to every school.

(శ్రీ) యమ్ వి. కృష్ణారావు :—ఇందాక చెప్పాను పిల్లలందరికి మెడికల్ చెకప్ చేయాలని ప్రభుత్వానికి ఉంది. అక్కడ లోకల్ డాక్టర్స్‌కి గవర్నమెంటు ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. కొంతమంది సరిగా చేస్తున్నారు. కొంతమంది చేయడం లేదు. అందుకని హెల్తు మినిష్టరుగారు నేనూ మాట్లాడుకొని దానికి ఒక ప్రోగ్రాము చేయాలని ఒక ఆలోచనలో ఉన్నాము.

(శ్రీ) పి. (శ్రీ)రామమూర్తి (నాగరికటకం) :—ఫస్టుఫారమ్ నుంచి ఇంటర్ మీడియట్ వరకు జూనియర్ కాలేజీలలో ఉన్నాయి. 10 వ క్లాసు వరకు జిల్లా పరిషత్తు మేనేజిమెంటు. ఇంటర్ మీడియట్ ఏమో గవర్నమెంటు మేనేజిమెంటు. వాటిని బాగు చేయడానికి ఉభయులూ కూడా ముందుకు రాకపోవడం మూలాన్ని బిల్డింగ్సు పడిపోతున్నాయి ఓపెన్ స్కూల్స్ నడుస్తున్నాయి. దీని వల్ల చాల వ్యతిరేకమైన పరిణామాలు వస్తున్నాయి. అటువంటివి చెకప్ చేసి ఆ పిల్లల భవిష్యత్తును కోరి ఆ బిల్డింగ్సు రిపేర్స్ చేకప్ చేస్తారా ?

(శ్రీ) ఎమ్. వి. కృష్ణారావు:—రిపేర్స్ అంటే నిధులు ఉండాలి. ప్రజల యొక్క సహకారం ఉంటే తప్పనిసరిగా బిల్డింగులు అన్నీ కూడా రిపేరు చేయడం జరుగుతుంది.

(శ్రీ) బి. రామశర్మ :—ఈ మధ్యాహ్న భోజన పథకాన్ని కొన్ని ప్రాథమిక పాఠశాలలో అమలు జరుతుపున్నారు, మిగతా ప్రాథమిక పాఠశాలలో కూడా అమలు జరుపుతారా ? ప్రాథమిక పాఠశాలలలో ఉన్న విద్యార్థులను ప్రయిమరి హెల్తు సెంటర్ వాళ్లు హెల్తు చెకప్ చేసి వాళ్ళకు అవసరమైనటువంటి మందులు ఇవ్వడానికి ఏమైనా సూచన చేస్తారా ?

9-00 a. m.

(శ్రీ) ఎమ్. వి. కృష్ణారావు :—మొదటి వేసే ప్రశ్న వేయాలి. రెండవది నేను చెప్పాను. పబ్లిక్ హెల్తు డాక్టర్స్‌కి ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది.

(శ్రీ) మహమ్మద్ రజాబ్‌అలి (ఖమ్మం) :—మెడికల్ చెకప్ రెగ్యులర్‌గా చేయడంలేదు. సంవత్సరానికి రెండుసార్లు అయినా చెకప్ చేయిస్తారా ?

(శ్రీ) యం. వి. కృష్ణారావు :—ప్రయత్నం అదే. హెల్త్ మినిస్టరుగారితో మాట్లాడి మొత్తం పిల్లలందరకూ మెడికల్ చెకప్ చేయించటానికి ప్రయత్నిస్తాము.

(శ్రీ) సి. దామ (సత్యవేడు):—కొన్నిచోట్ల భవనాలు లేకుండా స్కూల్స్ నడుపుతున్నాము, ప్రజా ప్రతినిధుల ప్రోద్బలం వల్ల శాంక్షన్ చేశామని మంత్రిగారు చెబుతున్నారు. కనీసం అటువంటి చోట్ల పాకలు అయినా వేయిస్తారాలి

(శ్రీ) యం. వి. కృష్ణారావు:— ప్రజల సహకారం వుంటే ఆ పనిచేయవచ్చు. గవర్న్‌మెంటు పక్కా భవనాలు కట్టించాలి తప్ప పాకలు వేయించటానికి వీలులేదు.

(శ్రీ) సి. పీటర్ పాల్ :—మెడికల్ చెకప్‌కు హైస్కూల్స్‌లో ప్రొవిజన్ వుంది. అక్కడ దానికి స్పెషల్ ఫీజ్ వసూలు చేస్తాము. కాని ఎలిమెంటరీ స్కూల్స్‌లో అటువంటి ప్రొవిజన్ లేదు. హైస్కూల్స్‌లో కాని, కాలేజీలలో కాని స్పెషల్ ఫీజ్ వసూలు చేస్తూ మెడికల్ చెకప్ జరిపిస్తున్నారు కాని వారికి అవసరమైతే మందులు మాత్రం సప్లయి చేయడం లేదు.మందులు కూడా సప్లయి చేయటానికి పూనుకుంటారా ?

(శ్రీ) యం. వి. కృష్ణారావు:—ఆరోగ్యశాఖా మంత్రిగారు సహకరిస్తే తప్పని సరిగా మందులు ఇస్తాము.

(శ్రీ) సి. వి. కె. రావు :—ఈ దేశంలో జబ్బులన్నిటికి కారణం తిండి లేక పోవడం ఒక పూట ఉప్మా పెట్టటం, అది రుచిగా లేకపోవడం, మధ్య దళారీలే డబ్బు తినివేయడం జరుగుతున్నది. పిల్లలకు పౌష్టికాహారం రెండు పూటలా సప్లయి చేయటానికి పూనుకుంటారా ?

(శ్రీ) యం. వి. కృష్ణారావు :—ఒక్కపూట పెడుతుంటేనే సరిగా అమలు జరగడంలేదని అంటున్నారు. రెండు పూటలూ పెట్టటం అంటే కష్టం.

(శ్రీమతి) జె. ఈశ్వరీబాయ్ :—పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. ప్రతి స్కూలులో డ్రింకింగ్ వాటర్, బాత్ రూమ్, లేవటరి ఏర్పాటు చేస్తారా ?

మిస్టర్ స్పీకర్ :— దేరీజ్ నో పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఇట్ నీడ్ నాట్ బి అన్సర్డ్.

(శ్రీ) డి, వెంకటేశం :—పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. మంత్రిగారు సమాధానం చెబుతూ ఆరోగ్య శాఖ సహకరిస్తే మందులు ఇస్తామని చెప్పారు...

మిస్టర్ స్పీకర్ :—నీడ్ నాట్ బి అన్సర్డ్.

Sri C.V.K. Rao ;—I rise a point of order. Sir, is there any rule in the rules provision that the Hon'ble Speaker can say, 'this question need not be answered'?

Mr. Speaker :—Yes.

Sri C.V.K. Rao :—By which rule, Sir?

Mr. Speaker :—In the guise of Point of Order, the Hon'ble Member take advantage of the situation and put a question, though he was not permitted to put the question. Now I have not permitted him to put the question. Therefore, it need not be answered.

Sri D Venkatesam :—The Minister has to cooperate with us and you must come to our rescue.

Mr. Speaker : I cannot give a ruling on this point of order. What is the use of your appealing to me? You can talk to me privately.

Constitution of Academy for the Integrated Development of Child's Personality

173—

*8223 Q.—Sri M. Nagi Reddy: —Will the Minister for Education and Cultural Affairs be pleased to state:

(a) whether the State Government have constituted an Akadami for the integrated development of the Child's personality;

(b) if so, who are the members; and

(c) the functions of the Committee?

Sri M.V. Krishna Rao :—

(a) Yes, Sir.

(b) and (c) List of members of the General Council and Exeeutil Committee along with their functions are placed on the Table of the House.

I. List of Members of the General Council of the Andhra Pradesh Balala Akademi:—

1.	Sri M.V. Krishna Rao, (Minister for Education and Cultural Aanirs.)	.. President
2.	Smt. D. Krishna Veni Sanjiviah, (Minister for Women and Child Welfare.)	.. Vice-President.
3.	Sri N. Raghava Rao, (Radio Annayya)	.. Secretary.
4.	Officer on Special Duty for Cultural Affairs.	.. Financial Adviser
5.	Education Secretary, Ex-Officio.	.. Member.
6.	Finance Secretary or his nominee Ex-Officio.	.. Member.
7.	Director of School Education, Ex-Officio.	.. Member.
8.	Director, Child Welfare.	.. Member.
9.	Representative of Andhra Pradesh Sahitya Akadami.	.. Member.
10.	Representative of Andhra Pradesh Sangeeta Nataka Akademi.	.. Member.
11.	Representative of Andhra Pradesh Lalita Kala Akademi.	.. Member.

12. Representative of Andhra Pradesh Akademi of Photography. .. Member.
13. Smt. Santa Bai. M.L.A., Hyderabad .. Member.
14. Kum. Sarada Devi (Jawahar Bala Bhavan) .. Member.
15. Sri Bapu (Madras.) Member.
16. Sri B.V. Narasimha Rao (Krishna) .. Member.
17. Sri Babji (Hyderabad) .. Member.
18. Sri Edida Kameswara Rao, A.I.R., Vijayawada. .. Member.
19. Smt. Abida Bilgrami, Hyderabad .. Member.
20. Dr. P. Tirumala Rao (Hyderabad) .. Member.
21. Sri Paladugu Nagaiah (Adilabad) .. Member.
22. Sri Masuna (Visakha) .. Member.
23. Sri Miriyala Ramakrishna Rao, (East Godavari) .. Member.
24. Sri Kavi Rao (Guntur) .. Member.
25. Sri J. Prasada Rao (Khammam) .. Member.
26. Smt. V. Vasundhara Devi (Kurnool) .. Member.
27. Smt. Jayamani Devid (Anantapur) .. Member.
28. Sri G. Munirathanam (Chittoor) .. Member.
29. Sri K.L. Narsimha Rao (Nalgonda) .. Member.
30. Smt. Ratna Bai, M.L.A. (East Godavari District) .. Member.
31. Kum. M.K. Devaki, Research Scholar Sri Venkateswara Udiversity Tirupathi. .. Member.

II. List of Members of the Executive Committee of the Andhra Pradesh Balala Akademi:

1, Sri M.V. Krishna Rao.
2. Smt. D. Krishnaveni Sanjeevaiah.
3. Sri N. Raghava Rao.
4. Financial Adviser.

5. Joint Secretary.

6. Sri Masuna (Visakhapatnam.)

7. Dr. P. Tirumala Rao.

3. Sri B.V. Narasimha Rao (Krishna)

9. Smt. Santa Bai, M.L.A., Hyderabad.

10. Sri J. Prasad Rao.

11. Director, Jawahar Bal Bhavan.

Article 14:—Functions of the General Council:

The General Council shall have the following functions and powers, namely;

(1) to elect a President and a Vice–President from among its members.

(2) to elect twelve members from among themselves to serve on the Executive Board as required by article 16 (6) and to prescribe the rules of procedure for the Executive Board in this regard;

(3) to elect three representatives from among its members to serve on the Finance Committee, as required by article 18 (1) (b) and to prescribe the rules of procedure for the Finance Committee in this regard;

(4) to consider and pass the annual budget of the Akademi presented by the Executive Board subject to such modifications as it may deem necessary;

(5) to elect its representatives to serve on the other cultural Akademies;

(6) to elect by a majority of not less than three-fourths of the members present and voting at a meeting of the General Council, persons of outstanding ten at time, as Fellows of the Akademi from among those recommended for selection by the Executive Board in accordance with the rules approved by the General Council:

Note:—The Fellows so selected shall not be members of the General Council.

(7) to select important children or cultural organisation in the State for according recognition for purposes of receiving assitance from the Akademi or State Government and for other purposes provided in the constitution;

(8) to determine policies and draw up progrmmes and projects for the realisation of the aims and objects of the Akademi.

(9) to consider and approve programmes and specific projects proposed by the Executive Board; and

(10) to frame the rules of procedure, regulations and bye-laws of the Akademi.

Article 17:—Functions of the Executive Board:—

(1) The Executive Board shall have the following powers and functions, namely: —

(a) to exercise the executive authority of the Akademi, subject to policy directives of the General Council;

(b) to be responsible for the supervision and control of the affairs of the Akademi and its office;

(c) to consider and prepare programmes for the Akademi and specific projects for submission to the General Council for its approval;

(d) to prepare the annual budget of the Akademi, subject to financial limits prescribed by the Finance Committee, to be submitted for approval of the General Council;

(e) to prepare the annual report and accounts of the Akademi for the consideration of the General Council;

(f) to select and appoint suitable persons as Secretary and Organising Secretary of the Akademi and other members of the office staff except those, the power to appoint whom is delegated to the Secretary;

(g) to consider and recommend to the General Council names of prominent writers and artistes in the field of Children art and literature, for selection as Fellows of the Akdemi;

(h) to collect donations from individuals, corporations and public bodies and the like;

(i) to propose rules and regulations for carrying out functions of the Akademi;

(j) to recommend to the State and Central Governments or State and Central Akademies distinguished individuals and recognised institutions for financial assistance, awards and the like ; and

(k) to elect one representative from among its members to serve on the Finance Committee as required by article 18 (1) (c).

(2) Members of the Executive Board shall continue so long as they continue to be the members of the General Council.

Provided that any member of the Executive Board absenting himself from three meetings of the Executive Board consecutively, without a reasonable cause and previous intimation, shall automatically cease to be a member of the Board, but on an application made to the Executive Board, the Board may consider the restoration of his membership, whose decision thereon shall be final.

(శ్రీ) యం. నాగిరెడ్డి :—కమిటిని పర్చాటు చేయడం, ఆఫీస్ బేరర్స్ ను పర్చాటు చేయడం తప్ప వారి కార్యక్రమం ఏమిటో టేబుల్ మీద పెట్టిన స్టేటు మెంటులో లేదు. వారి ఫంక్షన్స్ ఏమిటి? నామినేట్ చేయబడిన పేర్లలో కాలల ఎకాడమిలో (శ్రీమతి శాంతాబాయ్ పేరు వుంది. జీవరత్నం నాయుడు గారిని కూడా మెంబర్ గా వేస్తారా ?

(శ్రీ) యం. వి. కృష్ణారావు :—నామినేషన్స్ అయ్యాయి.

Maintenance Grants to the Private Managements

174—

*9433 Q:—Sri Peter Paul Chukka: —Will the Minister for Education and Cultural Affairs be pleased to state:

(a) whether it is a fact that Education Department issued maintenance grants to the Private managements taking into account the total number of the teaching staff? and

(b) if so, the pattern adopted by the Government in the case of Z.P. and Panchayat Samithi Schools ?

Sri M.V. Krishna Rao:

(a) The maintenance grant is given to the private aided managements, equivalent to 6% of the teaching grant eligible to the school.

(b) The Zilla Parishads and Panchayat Samithis are also given rtontingent grant similar to the maintenance grant for specified items cihe total admissible grant limited to 10% of the expenditure on salaries or requirements which ever is less.

(శ్రీ) సి. పీటర్ పాల్ :—ప్రైవేటు మేనేజిమెంటువారికి మైంటైనెన్స్ గ్రాంటు ఇచ్చేటప్పుడు 6 పర్సంట్ ఆఫ్ టీచింగ్ గ్రాంటు ఇస్తామని మంత్రిగారు చెప్పారు. అదేవిధంగా జిల్లా పరిషత్తు, సమితికి ఎందుకు ఇవ్వకూడదను? జిల్లా పరిషత్తులో ఎక్కువ స్కూల్సు వుంటున్నాయి. వాటికి ఇచ్చే గ్రాంట్లు చాలటం లేదు కనుక వాటికి మైన్ టైన్ చేసుకొనే కెపాసిటి వుండటం లేదు. కనుక జిల్లా పరిషత్, సమితి స్కూల్స్‌కు ఎక్కువ సహాయం చేస్తారా?

(శ్రీ) యం. వి. కృష్ణారావు :— మైంటైనెన్స్ గ్రాంటు ఎయిడెడ్ స్కూల్స్‌కు ఎంత ఇవ్వాలి, జిల్లా పరిషత్ స్కూల్స్‌కు ఎంత ఇవ్వాలి అనే విషయాలు చూడటానికి కమిటి వేశాము. జగన్మోహనరెడ్డిగారి కమిటీకి ఇది రిఫర్ చేశాము. ఆ కమిటి కన్సిడర్ చేసిన తరువాత వారి రిపోర్టును పరిశీలిస్తాము.

Sri S. Jaipal Reddy:—Sir Will the Government propose to take over all private educational institutions in the State except those managed by minority communities, since they have become centres of rockefeers ?

(శ్రీ) యం. వి. కృష్ణారావు :—ఆలోచన లేదు.

INCREASE IN THE QUANTUM OF SCHOLARSHIPS TO POST MATRICULATE S. C. STUDENTS

175—

* 8760 Q.—Smt. J. Eshwari Bai :—Will the Minister for Tribal Welfare and Teachnical Education be pleased to state:

(a) whether the Government of India have increased the quantum of scholarships to post matriculate S.C. Students from 1974 ; and

(b) if so, whether the State Government will also follow suit?

The Minister for Harijan Welfare and Marketing (Sri P. Mahendranath):—(a) Yes Sir.

(b) The State Government are sanctioning pre-matric scholarships only. There is no proposal to enhance the rate of scholarships for the present.

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ :—పోస్టు మెట్రిక్యులేట్ వారికి ఎన్‌హాన్స్ చేయాలనే ప్రపోజల్స్ పెట్టారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :—రాష్ట్రస్థాయిలో ఆలోచన లేదని చెప్పాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ :—మీ ప్రపోజల్ వున్నదా? అటువంటి ఆలోచన చేస్తారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :—అటువంటిది ఆలోచించకూడదని లేదు. కాని ప్రస్తుతానికి అటువంటి ఆలోచన లేదు.

Sri D. Venkatesam:—Sir, some of the High Schools were converted as Junior Colleges. The students who were studying upto SSLC were provided accommodation i.e., boarding and lodging, in the hostels. As soon as they pass their SSLC Examination, the students are not being admitted in the same hostels. What is the proposal for this, by the Government?

శ్రీ జె. వెంగళరావు :—గవర్నమెంట్ ఆఫ్ ఇండియా 80 రూపాయలు ఇస్తున్నది. దానితో వారు హాస్టల్స్ నడుపుకోవచ్చు.

శ్రీ డి. వెంకటేశం :—మెట్రిక్ వరకూ చదివే వారికి హాస్టల్ ఫెసిలిటి తీసివేస్తున్నారు. ఇంటర్మీడియేట్‌కు వచ్చేసరికి సీట్ లేదని పంపిస్తున్నారు. అటువంటివిద్యార్థుల భవిష్యత్తు ఏమిటి?

శ్రీ జె. వెంగళరావు :—వారు హాస్టలు పెట్టుకుంటే ఒక్కొక్కరికి సెంట్రల్ 9.10 a.m.
గవర్నమెంటు 80 రూపాయల గ్రాంటు యిస్తుంది, ఆ రకంగా సుమారు పది వేల మంది లాభం పొందుతున్నారు.

శ్రీ డి. వెంకటేశం :— ప్రైవేట్ మేనేజ్డ్ హాస్టల్సులో యిస్తారంటే, అయిదారుగురు ఎస్. సి. స్టూడెంట్సు వుంటారు. Any grant is going to be given to the students ? Otherwise there is no Provision.

(No reply)

శ్రీ డి. వెంకటేశం :— స్టూడెంట్సు—మేనేజ్డ్ హాస్టల్సు పెట్టుకోమంటున్నారు.

శ్రీమతి కె. ఈశ్వరీబాయి:— ఒక మెంబరు సప్లిమెంటరీ వేసిన తరువాత ఆన్సర్సు యివ్వాలి, ఆన్సరు యివ్వకుంటే This is an insult to a member.

Mr. Speaker:— No; it is not so when you are not permitted to put a supplementary.

Smt. J. Eswari Bai:—Your permission was taken.

Mr. Speaker:—No.

FUNCTIONING OF HARIJAN HOSTELS IN THE STATE

176—

*8851 Q.—Smt. J. Eshwari Bai:—Will the Minister for Tribal Welfare and Technical Education be pleased to state:

(a) whether all the Harijan hostels are functioning in the State during the current year ;

(b) how many of them are being managed by the Government;

(c) whether there are still private managed hostels;

(d) the number of Harijan hostels functioning specially for girls; and

(e) whether there are proposals to open more Girls' hostels?

Sri P. Mahendranath:—(a) Yes, Sir.

(b) All are managed by the Government only.

(c) No Sir.

(d) 258 hostels.

(e) No such proposals for the present.

శ్రీమతి కె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, హాస్టల్సును పెంచడం లేదన్నారు. పిల్లల జనాభా బాగా పెరిగిపోతున్నది. యీ హాస్టల్సును ప్రభుత్వం నడుపుతున్నది. ప్రైవేటు మేనేజ్‌మెంటు నడిపించడం లేదు, వాటిని మంత్రిగారు గాని వారి డిపార్టుమెంటువారు గాని పోయి చూస్తున్నారా ? పిల్లలకు పురుగులతోనవా అన్నం పెడుతున్నారు, అది మీ దృష్టికి వచ్చిందా ?

(శ్రీ) పి. మహేంద్రనాథ్ :—చూస్తున్నాం, మంత్రిగారు చూస్తున్నారు, డైరెక్టరుగారు వెళ్ళి చూస్తున్నారు, ఇతర అధికారులు చూస్తున్నారు. ఇప్పుడు రూ. 50 లకు పెంచాము. ఆహారం సక్రమంగా యివ్వడం జరుగుతుంది.

(శ్రీ) పి. (శ్రీ)రామమూర్తి :—హాస్టల్సులో అడ్మిషన్సుకు యిప్పుడున్నటు వంటి పద్ధతి, డిస్ట్రిక్టు సోషల్ వెల్ఫేర్ ఆఫీసరు మొత్తం అప్లికేషన్సును కాల్ ఫర్ చేసి ఒక ప్రాంతం నుండి యింకొక ప్రాంతముకు ఎలాట్ చేయడం జరుగుతున్నది. ఏ సమితి ఏ ఏరియాలో హాస్టలు వుంటుందో అక్కడి అభ్యర్థులకు అందులో అడ్మిషను యిచ్చేట్లు చూస్తారా? వంద మైళ్ళ నుండి వచ్చి చదువుకోవలసి వుంటుంది. లోకల్ కాండిడేట్సుకు యిచ్చే ఏర్పాటు చేస్తారా?

(శ్రీ) పి. మహేంద్రనాథ్ :—ప్రతి హాస్టలులో సలహా సంఘం ఏర్పాటు చేశాము. వారి సలహా ప్రకారం చేస్తున్నాం.

(శ్రీ) జె. చామోదరరావు (బుగ్గారం) :—హాస్టల్సును పెంచే వుద్దేశం లేదన్నారు. పిల్లల సంఖ్య పెరుగుతున్నది. హరిజన పిల్లలను చదివించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. హాస్టల్సు పెట్టుకుంటే మినిస్టర్సు యిండ్లలో వారిని వుంచి చదివించే ఏర్పాటు చేస్తారా?

(శ్రీ) పి. మహేంద్రనాథ్ :—వర్తమాన సంవత్సరంలో 51 హాస్టల్సును పెంచాం. అవసరాన్ని బట్టి పెంచుతున్నాము.

(శ్రీ) ఇ. అయ్యపురెడ్డి (పాణ్యం) :—గరల్స్ హాస్టల్స్ 258 అన్నారు. బోయస్ హాస్టల్స్ ఎన్ని? ఈ హాస్టల్సుకు ఎవరైనా, ముఖ్యంగా హరిజన వెల్ఫేరు మంత్రిగారు, వెళ్ళి, ఒక పూట రెండు పూటలు వుండి స్టడీ చేసి భోజనం చేసి అక్కడ వున్నటువంటి సానిటరీ కండిషన్సును బాత్‌రూమ్సును ఎగ్జామిన్ చేశారా?

(శ్రీ) పి. మహేంద్రనాథ్ :—బోయస్ హాస్టల్సు 782 వున్నవి. హైస్కూల్ బోయస్‌కు సంబంధించి 1028, కాలేజి బోయస్‌కు సంబంధించి 46, 22 గరల్స్‌కు. యీ విధంగా వీటి అన్నింటిలో 51,486 మంది బోర్డర్సు వున్నారు. రెండవ పాయింటు, మంత్రిగారు వెళ్లారా అని అడిగారు. నేను వెళ్లాను. ఉదయం సాయంత్రం పిల్లల భోజనములో భాగస్వామినై తెలుసుకున్నాను, ఏమి లోపాలు లేవు.

(శ్రీ) యం. వానాదాసు (సర్వేపల్లి) :—మంత్రిగారు అన్నరు టు 'సి' ప్రైవేటు మేనేజ్ హాస్టల్సు ఏమీ లేవన్నారు. ఎన్ని రకాలైన హాస్టల్సు వున్నవి? ఏ రకమైన హాస్టల్సు ప్రైవేటు మేనేజ్‌మెంటు క్రింద వున్నవో చెప్పగలరా?

(శ్రీ) పి. మహేంద్రనాథ్ :—ప్రైవేటు హాస్టల్సు ఏమీ లేవు. వంద బోర్డింగు హోమ్స్ వున్నవి. అవి విద్యాశాఖవారు గుర్తించినటువంటివి. సోషల్ వెల్ఫేరు డిపార్టుమెంటు నుండి వారికి రెసిడెన్సియల్ స్కాలర్‌షిప్స్ ఒక్కొక్కరికి నెలకు 40 రూపాయలు యివ్వడం జరుగుతుంది.

(శ్రీ) పి. పీటర్ పాల్ :—వంద బోర్డింగు హోమ్స్ వున్నవన్నారు. సోషల్ వెల్ఫేరు నుండి గ్రాంటు వస్తుందన్నారు. రికగ్నిషన్ ఎడ్యుకేషను డిపార్టుమెంటు యిస్తుందన్నారు. ప్రతి సంవత్సరం రికగ్నిషన్ కొరకు చాలా యిబ్బంది పడుతున్నారు. రెన్యూవల్ తెచ్చుకోవడం కష్టంగా ఉంటుంది. ఎడ్యుకేషను డిపార్టుమెంటు అని గాకుండా మొత్తం సోషల్ వెల్ఫేరు క్రింద వుంచడానికి ప్రయత్నం చేస్తారా? బోర్డింగు హోమ్సుకు హాస్టల్సుకు తేడా గమిటో చెబుతారా?

(శ్రీ) పి. మహేంద్రనాథ్ :—ఈ చిక్కు కొంత వుంది, దానిని ఆలోచన చేయాలి.

(శ్రీ) వి. నరసింహారావు :—మంత్రిగారు తాలూకాలలో సలహా సంఘాలు కానిస్టిట్యూట్ చేశారన్నారు, ఎప్పుడు కానిస్టిట్యూట్ చేశారు? ఇదివరకు మీటింగు జరిగిందా? ఆ సలహా సంఘాలు చెప్పిన విధంగా అక్కడ వున్న అధికారులు నడిచారా?

(శ్రీ) పి. మహేంద్రనాథ్ :—ఇప్పుడిప్పుడే ప్రారంభం అయినవి, వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగరం జిల్లాలలో చేశాము, మిగతా జిల్లాలలో చేస్తాము.

(శ్రీ) ఎన్. అమరనాథరెడ్డి (అాయల్‌పాడు) :—హరిజన హాస్టలులో బేక్ వర్డ్‌క్లాస్ స్టూడెంట్సును మరి యితరులను చేర్చుకుంటున్నారా?

(శ్రీ) పి. మహేంద్రనాథ్ :—40 శాతం హరిజనేతరులు వున్నారు, బేక్ వర్డ్ క్లాస్ వారు వున్నారు. హరిజన క్రైస్తవులు వున్నారు.

(శ్రీ) కె. కె. పి. సత్యనారాయణరాజు (ఎలమంచిలి) :—సలహా సంఘములో స్థానిక ఎం. ఎల్. ఎ. లు సభ్యులుగా వున్నట్లు తెలియపరిచారు. ఒకసారి అయినా సలహా సంఘం మీటింగు ఏర్పాటు చేశారా? ఎకాడమిక్ యియర్ స్టార్టు అయ్యే ముందు ఎం.ఎల్.ఎ.లను పిలిచి మీటింగు వేసి ఫైనలైజ్ చేస్తారా? రెండవది, హరిజనులు లేకుంటే బేక్‌వర్డ్‌క్లాస్ వారికి ఎలాట్‌మెంటు యిస్తారా? లేకపోతే ఆ సీట్సును అలాగే వుంచుతారా?

(శ్రీ) పి. మహేంద్రనాథ్ :—సలహా సంఘములో శాసనసభ్యులు వున్నారు. ఎక్కడెక్కడ సలహా సంఘాలు ఏర్పాటు చేయబడినవో అక్కడక్కడ వారిని ఆహ్వానించడం జరుగుతుంది.

(శ్రీమతి కె. ఈశ్వరీబాయి :—గరల్స్ హాస్టల్స్ విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా, తాతలు పిల్లలను రూములో పడి పెట్టి బయట తాళం వేస్తారు. బయట వాచ్‌మెన్ వుంటాడు. లేడీస్ వేరే ఎవరు వుండరు. నిజామాబాదు ప్రూవర్ సంగతి చెబుతున్నాను. మిగతా చోట్ల అలాగే వుంటుంది.

(శ్రీ) పి. మహేంద్రనాథ్ :—సలహా సంఘాలు ఏర్పాటు చేస్తున్నాం. అది పిల్లల రక్షణకు యింకా వాచ్‌మన్‌ను పెట్టాలనే ఆలోచన చేస్తున్నాం.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:— రాత్రిళ్లు ఒక లేడీ కూడ వుండదు. కొన్ని చోట్ల మేల్స్ హాస్టల్సును కండక్టు చేస్తున్నారు, ఆడ పిల్లల హాస్టల్స్‌లో నైట్ డ్యూటీలో లేడీస్‌ను వేస్తారా? ఈ విషయాలు అన్ని మంత్రిగారి దృష్టికి వచ్చినవా ?

శ్రీ పి. మహేంద్రనాథ్:— అన్ని విషయాలు దృష్టికి వచ్చినవి. తగిన ఏర్పాట్లు చేస్తున్నాం.

శ్రీ సుబ్బారెడ్డి:— హరిజన హాస్టల్సులో బేక్‌వర్డ్ క్లాసెస్ హాస్టల్సులో అడ్మిషన్సు యిచ్చేప్పుడు డి. ఎస్. డబ్ల్యు. ఓ. యిస్తున్నారు, కంబర్సం ప్రొసిజరు వుంది. ఐ. డి. ఓ. అప్లికేషన్సు తీసుకొని పంపాలి, అలాగాకుండా ఐ. డి. ఓ. గానే అడ్మిషన్సు యిచ్చేలా చేస్తారా ?

శ్రీ పి. మహేంద్రనాథ్:— పలవో సంఘాలు ఏర్పాటు చేశాము, వారి పలవో ప్రకారం జరుగుతుంది.

శ్రీ యం నాగిరెడ్డి:— అధ్యక్షా, ఇదివరకు యీ హాస్టల్సు పరిస్థితులు పరిశీలించేందుకు శ్రీ వంకా సత్యనారాయణగారి అధ్యక్షతన ఒక కమిటీని వేశారు, ఆ కమిటీని దాదాపు 80 రికమండేషన్సు చేసింది, బోర్డర్సు మెడికల్ ఏడ్ గురించి మిగతా విషయాల గురించి రికమండు చేసింది. వాటి మీద ఏమి చర్య తీసుకున్నారు? పోతే బోర్డింగు హౌసెస్‌ను వారికి షారే హ్యాండోవరు చేస్తామంటే ప్రభుత్వం తీసుకోడానికి సిద్ధంగా వుందా ?

శ్రీ పి. మహేంద్రనాథ్:— సెపరేట్ క్వశ్చన్.

శ్రీ యం నాగిరెడ్డి:— రికమెండేషన్సు సెపరేట్ క్వచ్చన్ ఎట్లాగా అవుతుంది ? 9-20 a. m.

శ్రీ పి. మహేంద్రనాథ్:— ఆ ప్రశ్నకూ దీనికి సంబంధం లేదు అధ్యక్షా.

Recognition and Sanction of Grant to the Sectarian Hostels 177—

*8855 Q—Smt. J. Eshwari Bai: —Will the Minister for Tribal Welfare and Technical Education be pleased to state:

whether the Government have withdrawn the ban imposed on the sectarian hostels like the Reddy Hostel, Goud Hostel, Munnuru Kapu Hostel in respect of recognition and sanctioning of grants etc ?

The Minister for Sugar & Backward classes Welfare: (Sri K.B. Narasappa): —Yes, Sir.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:— అధ్యక్షా, ఈ హాస్టలుపైన బాన్ ఉండేది. అది ఎప్పుడు తీసి వేశారు, ఇది సెక్యులర్ స్టేట్ అని ప్రభుత్వానికి గుర్తు ఉందా? రెడ్డి హాస్టలు అని, మున్నూరు కాపు హాస్టలు అని, వైశ్యా హాస్టలు అని కుల ప్రాతిపదికమీద ఉంటున్నాయి. వాటికి మీరు కలర్ ఇస్తున్నారు. అలాగాకుండా

హాస్టల్ ఫర్ బాయిస్, హాస్టల్ ఫర్ గరల్సు అని ప్రభుత్వం ఎందుకు తీసుకొని రాదు ?

(శ్రీ యం. నాగిరెడ్డి:— సెక్టేరియన్ హాస్టల్సు అంటే ఏమిటి?

(శ్రీ కె. వి. నర్సప్ప:— సెక్టేరియన్ హాస్టల్సు అని శ్రీమతి ఈశ్వరీబాయి గారు అడిగిన ప్రశ్నలోనే ఉంది.

శ్రీమతి కె. ఈశ్వరీబాయి:— అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్నకు మంత్రి గారు సమాధానం చెప్పలేదు.

శ్రీ కె. వి. నరసప్ప:— ఈ బాన్ 1974లో పెట్టారు. 1976లో లిఫ్ట్ చేసారు.

(శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి):— ఈ కులతత్వాలు పోగొట్టడానికి హరిజన విద్యార్థులను, బ్యాక్‌వర్డ్ కమ్యూనిటీ విద్యార్థులను జనరల్ హాస్టల్సులో పెడితే గ్రాంట్సు ఇచ్చేవారు. మంచి పనిచేసారు అనుకున్నాము. ఇప్పుడు కుల ప్రాతిపదిక మీద హాస్టల్సు ఉన్నటువంటి వాటికి గ్రాంట్సు ఇవ్వడం మానుకుంటుందా ప్రభుత్వం ?

(శ్రీ కె. వెంగళరావు:— ఎకనామికల్లీ బ్యాక్‌వర్డ్‌వారికి బోర్డింగ్ గ్రాంట్సు ప్రభుత్వం ఇస్తుంది.

(శ్రీ వి. శ్రీకృష్ణ:— ఇప్పుడు రెడ్డి హాస్టలు ఉంది—అటువంటి కుల ప్రాతిపదికమీద ఉన్న హాస్టల్సుకు గ్రాంట్సు ఇవ్వకుండా ఉంటారా?

(శ్రీ కె. వెంగళరావు:— అక్కడకూడా ఎకనామికల్లీ బ్యాక్‌వార్డువారు ఉండవచ్చు.

(శ్రీ వి. శ్రీకృష్ణ:— కులతత్వంమీద హాస్టల్సును కాని కాలేజీలనుకాని లేకుండా చేయడానికి ప్రయత్నం చేయాలి. ఆ విధంగా కులతత్వంమీద ఉండే వాటికి గ్రాంట్సు ఇవ్వకుండా ఉండుటకు ప్రయత్నం చేస్తారా ?

(శ్రీ కె. వెంగళరావు:— ఆ రెడ్డి హాస్టలులో కూడా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వారు ఉన్నారు.

(శ్రీ వంకా సత్యనారాయణ:—ఇప్పుడు ఈ కులాలపేర ఉన్న హాస్టల్సులో కూడా ఇతర కులాలకు - బ్యాక్‌వర్డ్ కమ్యూనిటీస్ వారికి కూడా ఇంత రేషియో ఉండాలని పెట్టి వారికి కూడా స్థానం ఇస్తేనే గ్రాంట్సు ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందా ?

(శ్రీ కె. వి. నర్సప్ప:— ఈ కులతత్వంమీద ఉన్న హాస్టల్సును ప్రభుత్వం ఆర్గనైజు చేయడం లేదు. ఎవరో కొన్ని కులాల వారు హాస్టల్సు నడుపుతున్నప్పుడు బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వారికి హరిజనులకు, గిరిజనులకు వసతి కల్పిస్తే-ఆ విద్యార్థులకు స్కాలర్‌షిప్సు రెసిడెన్షియల్ స్కాలర్‌షిప్సు ఇస్తున్నాము.

(శ్రీ) ఇ. అయ్యపురెడ్డి:— ఒక కమ్యూనిటీవారు వారి కమ్యూనిటీవారిని అభివృద్ధి చేయాలని త్యాగంచేసి హాస్టల్సు ఏర్పాటు చేయడం జరుగుతూ ఉంటుంది. We do not want to come in the way of the help that will come from a particular community. అది మంచిదే. కాని ఈ హాస్టల్సును రికగ్నైజ్డు చేసేప్పుడు విధిగా 60, 70% అదర్ కమ్యూనిటీవారు ఉండాలనే నిబంధన ఎందుకు పెట్టకూడదు? అటువంటి రూల్సు, స్కీము ఎందుకు తయారు చేయకూడదు? కమ్యూనిటీ హాస్టల్సు రికగ్నైజు చేసేప్పుడు మేజరుగా ఇతర కులాలవారిని తీసుకోవాలనే నిబంధన పెడితే సెక్టేరియనిజం చాలా వరకు తగ్గుతుంది. కాబట్టి అటువంటి ఆలోచన చేస్తారా?

(శ్రీ) కె. బి. నరసప్ప:—అటువంటి ఆలోచన లేదు. కాని వారి పుణ్యమా అంటూ మా వారిని చేర్చుకొంటున్నారు. వారిని ఫోర్సు చేయడం లేదు.

(శ్రీ) వి. శ్రీకృష్ణ :— వెనుక జస్టిస్ పార్టీ ఉన్నప్పుడు కమ్యూనల్‌గా గుంటూరులో కమ్మా హాస్టల్ అని ఇంకొక చోట ఇంకొక హాస్టలు అని చాలా పెట్టారు. ఇతరులను చేర్చుకునేవారు కాదు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, ఓరియంటేషను మారవలసిన సందర్భంలో ఇటువంటి కమ్యునల్ హాస్టల్సును మనం ఎంకరేజి చేయకూడదు. ఆ హాస్టల్సులో ఇతరులను చేర్చుకుంటాము అంటే డొనేషను ఇచ్చేవారు ఇవ్వరు. ఇది చాలా సీరియస్ విషయం. గవర్నమెంటు పునరాలోచన చేస్తుందా?

(శ్రీ) జె. వెంగళరావు:—గవర్నమెంటు ఆ హాస్టల్సుకు మొత్తం గ్రాంటు ఇవ్వడం లేదు. చాలీలో హరిజనులను, గిరిజనులను, బ్యాక్‌వర్డు క్లాసెస్ వారిని చేర్చుకుంటే వారికి గ్రాంటు ఇస్తున్నాము. ఇప్పుడు రెడ్డి హాస్టలుకు గవర్నమెంటు గ్రాంటు అంతా ఎక్కడ ఇస్తున్నది.

(శ్రీ) ఎన్. వెంకటయ్య (కొడంగల్) :— గవర్నమెంటు ఏర్పాటు చేసి నటువంటి హాస్టల్సుకు గవర్నమెంటు గ్రాంటు ఇస్తున్నదా? ప్రయివేటు యాజమాన్యం చేసుకున్న హాస్టల్సుకు—ఎట్లాగ ఉన్నప్పటికి వారికి కూడా గ్రాంటు ఇస్తున్నారా? వారికి గ్రాంటు ఇవ్వనప్పుడు ఈ ప్రశ్న ఎక్కడ ఉత్పన్నమవుతుంది?

శ్రీ యన్. వెంకటరత్నం:—అధ్యక్షా, తమరు 20 నిమషాలే ఇచ్చారు కాబట్టి డిమాండ్సు మీద కాకుండా ఒక దాని మీద మాట్లాడిన మైము సరిపోదు. అందుకని ఒక్క ఆర్.టి.సి. మీద మాట్లాడతాను. మనము బస్సులను జాతీయం చేశాము. దానికి కారణం సేవనలయిజు చేస్తూ వారు కరపత్రములో వ్రాసినది ఏమంటే సమర్థవంతమైన, యుక్తమైన, లాభసాటి అయిన, సక్రమమైన పద్ధతిలో స్వయం సమీకృతమైన సర్వీసు లంద చేయడానికి ప్రజలకు సేవనల్లైజు చేశాము అనేటటువంటి వాగ్దానము మనము చాకుతున్నాం. మరి ఇందులో ఏ ఒక్కటీ అయినా నిర్వహించామా అని మనము ఆలోచించాలి. ఈ చెప్పిన కండిషన్లలో ఏ ఒక్కటీ కూడా పుల్‌ఫిల్ అయినట్లు మనకు కనిపించడం లేదు. ఇవి అన్నీ ఎందుకు చేస్తున్నాము అంటే ఇది వరకు ప్రైవేటు ఓనర్సు లతులలతులు గడించి ఆ లతులు వారి స్వంత జేబుల్లోవేసుకుంటున్నారని వారు పాసింజర్లకు సౌకర్యములు కలుగచేయడము లేదని మనము జాతీయము చేశాము. ఈ నాడు జరిగినది ఏమిటి? ఆర్. టి. సి జాతీయము చేశాక ఏమిటి జరిగిందని మనము ఒకసారి ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ పరిణామను జాతీయం చేయడానికి ఎవరూ వ్యతిరేకులు కాదు, అందరూ కూడా అనుకూలురే. కాని జాతీయము చేసినందువల్ల ప్రజలకు కలిగిన ప్రయోజనము ఏమిటని ఆలోచించవలసిన అవసరం ఉంది. ఆలోచిస్తే ఈ రేట్ల విషయంలో సామాన్య ప్రజలకు కూడా అర్థము అయ్యేది ఒకటి ఉంది. ఇదివరకు గుంటూరు నుంచి బెజవాడకు బస్సు ఛార్జి రూపాయి, రూపాయిన్నర ఉండేది. అది ఈనాడు రూ. 2–50,8·00 అయింది. ఈ రేటు ఎక్కువ అయింది. మరి ఈ రేటు ఎందుకు ఎక్కువ అయింది అంటే నేను తరువాత మనవి చేస్తాను. పోనీ సౌకర్యాలు ఏమయినా ఎక్కువ అయ్యాయా అంటే అవి మన కళ్ళకు కనిపించేవి మాత్రము లాంటి డిపైన్స్ బస్సులు వేయడం, మంచి రంగులు బస్సులకు వేయడం, కుపన్ సీట్సు వేయడం, నాన్‌స్టాప్ బస్సులు ఎక్కువ చేయడం ఇటువంటి సౌకర్యాలు ఎక్కువ చేస్తున్నట్లుగా కనబడుతోంది కాని సామాన్య ప్రజలు మాత్రము చాలా బాధ పడిపోతున్నారు. ఒక విషయం మీకు చెపితే తెలుస్తుంది. ఇదివరకు ఇవే రూట్సులో ఇంతకాలంగా ప్రైవేటు ఆపరేటర్సు బస్సులు ఆపరేట్ చేస్తూ సంవత్సరానికి ఎన్ని బస్సులు ఎక్కువ చేస్తూ నడిపేవారో అన్ని బస్సులు కన్నుడు మన ఆర్. టి సి వారు నడుపుతున్నారా దాని లెక్కలు తీసుకుంటే ఆర్. టి. సి వారు ఆ రూట్లలో నడపవలసినన్ని బస్సులు నడపడం లేదనేది అందరికీ తెలుసు అటువంటప్పుడు ప్రజలకు అసౌకర్యం గాక సౌకర్యం ఏమిటి ఉంటుంది అని ఆలోచించినప్పుడు సౌకర్యాలు లేవనడానికి ఇది ఒక్కటి చాలు. సౌకర్యాలు అట్లా ఉంచితే ఆర్. టి. సి ప్రాఫిట్స్‌కూడా సంపాదించవచ్చు కాని అది not at the cost of the passengers మనవాళ్ళు డిక్లేరు చేసిన ప్రకారం మన కాపిటల్ ఇన్‌వెస్టుమెంటు 6 కోట్ల రూపాయలు. 68 కోట్లతో 2.5 కోట్లు లాభం సంపాదించామని మనకు లెక్కల్లో ఇస్తున్నారు. మనకు 4,900 బస్సులు ఉన్నాయని డిక్లేరు చేశారు. రోజుకు వచ్చే ఆదాయం 27 లక్షలు. ఇవీ మనకు ఇచ్చిన లెక్కల వివరాలు.

మంత్రిగారు ఇచ్చినటువంటి పేంప్లెటులో అన్నీ మంచి సంగతులే ఉంటాయి. లోపాలు మాత్రము విడిచిపెట్టి అతిమా విషయాలు మాత్రము చెపుతారు. 68 కోట్లు పెట్టుబడితో సంవత్సరానికి 2.5 కోట్లు లాభము సంపాదించడం అన్నది ఏమంత శాతం లాభమో తమరు ఆలోచించండి. దాదాపు 4 శాతము లోపునే లాభాలు గడిస్తున్నారు. కాబట్టి ఇటు సక్రమమైన సౌకర్యాలు కలించలేక పోతున్నారు. అటు సక్రమమైన లాభాలు కూడా సంపాదించలేకపోతున్నారు. ఈ రెండూ కలిగించలేకపోతున్నారు. మరి ప్రజలు మాత్రము ఆదాయము బాగానే ఇస్తున్నారు. మనకు ఇచ్చిన లెక్కలను బట్టి రోజుకు 27 లక్షలు ఆదాయం వస్తోంది. ఇంత ఆదాయము తెచ్చే కార్పొరేషను మన స్టేటులో మరొకటి లేదేమో, కాని నేను మనవి చేస్తున్నది ఏమంటే ఈ ఆదాయంలో చాలా దుర్వినియోగం చాలా వేస్టుపుల్ ఖర్చు, మిస్‌ప్రోప్రియేషను అవుతోందని నేను మనవి చేస్తున్నాను. ఒకవైపు ఆదాయము ఎక్కువ చేయడానికి ప్రయత్నము చేయాలి, రెండవ వైపువచ్చిన ఆదాయం వేస్టు కాకుండా ప్రయత్నము చేయాలి. వేస్టు కాకుండా చూస్తే మనకు మిగులుతుంది, మిగిలిన దానితో ప్రజలకు సౌకర్యాలు కలిగించ వచ్చు, ఈ వేస్టుపుల్ ఖర్చు ఏమిటో నేను మనవి చేస్తాను. ఇందులో ఫస్టు పాయింటు ఎవరంటే ఆర్. టి. పి చైర్మన్ గారు. ఈ చైర్మన్ గారి పదవి చాలా ఖర్చుతో కూడిన పదవయిపోయింది. మేము ఇదివరకు గవర్నరు గారికి ఇచ్చిన మెమోరాండములో వివరాలు తెలియజేశాము. ఈ చైర్మన్ గారికి మూడు కారులు ఉన్నాయి. 18 వందలు అద్దె ఇస్తున్న బంగాళా ఉంది. అలాగే అనేక రకాలైన సౌకర్యాలు. ఇవే కాకుండా ఈయన విదేశపర్యటనలు, చెయిర్మన్ అయ్యాక పారిస్ కూడా వెళ్లారు, అట్లానే గౌహతి సెషనుకు వెళ్లారు. ఈయన పారిస్ వెళ్ళేటప్పుడు వీరికి ఎయిర్ పోర్టులో ఏర్పాటు చేసిన విందులో అయినటువంటి సారాయి ఖర్చు కొన్ని వేల రూపాయలు. అది ఆర్.టి.సి. వారే పేచేశారు. వారి బిల్లులో కూడా ఉన్నాయి. తరువాత కర్నాటక నుంచి రవాణా శాఖ అధికారులు వస్తే వారికి సికింద్రాబాదు క్లబ్‌లో జనరల్ మేనేజరు ప్రభాకరరావుగారు డ్రింక్సు పార్టీ ఇచ్చారు. దాని క్రింద అయిన ఖర్చు 1500 రూపాయలు, ఇది సారా క్రింద ఖర్చు అయిన డబ్బు కార్పొరేషను వారే పే చేశారు. ఇవి అన్నీ సెన్సేషను కోసము చెప్పడం లేదు. విమర్శనా దృష్టితో చెప్పడం లేదు. ఇవి అన్నీ మనము తగ్గించుకోవాలనే దృష్టితో తమకు మనవి చేస్తున్నాను. ఇంక చెయిర్మన్ గారు ఆర్.టి.సి. వర్కు షాపు నుంచి ఎయిర్ కండిషనర్సు, ఫేన్సు, ఫర్నిచరు బంజారాహిల్సులో ఉన్నవారి బంగాళాకో లేక నల్లొండలో ఉన్నవారి ఇంటికో తీసుకుపోయారు. ఒకసారి దీనిని విచారించమని కోరుతున్నాను. గేటు పాసులు పరిశీలన చేస్తే వారి ఇంటికి ఎన్ని వెళ్లినదీ తెలుస్తుంది. మరి ఈ చైర్మనుగారి అంటి వారు లేరనో లేక వారి ఎఫిషియన్సీ చూసో ఈయనకు ఎక్స్‌టెన్షన్ ఇచ్చారు. అందరికి లేని ఎఫిషియన్సీ ముఖ్య మంత్రిగారికి ఈయనలో ఏమి కనిపించిందో మరి. ఇదివరకు చాలా మంది ప్రము ఖులు చెయిర్మన్లు ఈ చేశారు కాని వారికి లేనటువంటి ఎక్స్‌టెన్షన్ ఈ నరసింగ రావుగారికి ఎందుకు ఇచ్చారో. కాని ప్రజలకు తెలుసు ఇప్పుడు ఈ సంస్థకు

వచ్చిన వారు ఇది వారి స్వంత సంస్థగా పరిగణించి మేనేజ్ చేయడం జరుగుతోంది. ఇంక సోదర సభ్యులు ఏమీ అనుకోకపోతే మెంబర్ల సంగతి కూడా నేను చెబుతాను. ఈ కార్పొరేషనులో మెంబరు కావడం అనేది ఒక చిన్న మంత్రి పదవి లాంటిది. మెంబరు అయిన తరువాత వారికి ఒక కొత్త ఎంబాసిడర్ కారు ఇస్తారు. వారికి మీటింగులకు 100, 125 రూపాయలదాకా ఇస్తున్నారు. ఏమీ అనుకోకూడదు, ఇందులో ఉన్నటువంటి మెంబర్లు అందరూ సోషలిస్టులే, అందుకే మనవి చేస్తున్నాను. వారికి కారులు ఎందుకు ఇస్తున్నారు అంటే ఇక్కడ సిటీలో జరిగే కార్యకలాపాలు చూడడం కోసము. ఈ కారులను వీరు ఇళ్ళ దగ్గర గేదెలను కట్టుకుంటున్నట్లుగా కట్టేసుకుంటున్నారు. వారు టూర్సుకి వాటిని ఉపయోగించి దుర్వినియోగం చేస్తున్నారు. ఆ దుర్వినియోగం చెప్పడానికి వీలులేదు. మనము బయట ఎవరో తప్పు చేస్తూంటే చెప్పుకుంటాము మన మెంబర్లు తప్పు చేస్తూంటే చెప్పుకోక పోవడం మంచి పద్ధతి కాదు, అందుకని ఇది మనవి చేశాను. ఈ ఖర్చు చాలా తక్కువ చేయవలసిన అవసరం ఉంది. మనకు ఫస్టు క్లాసు కమిటీలలోనే రోజుకు 10 రూపాయలు ఇస్తున్నారు. మరి 100, 125 ఎందుకు ఇవ్వాలి అన్నది నాకు అర్థం కావడం లేదు, It must be commensurated with the work they turned out, వారికి ఒక కారు ఇంటికి ఇస్తున్నారు 125 రూపాయలు ఎందుకు ఇస్తున్నారో తెలియదు. ఇంక చేయిర్మన్ గారు వెళితే ఆది లక్షలలో ఉంటుంది. అది ఒక కమిటీనీ వేసి విచారించవలసిన విషయము. అంతేకాని అది మనము చెప్పడానికి వీలులేదు. దీనానికి 27లక్షల రూపాయల ఆదాయంవస్తుంటే టిక్కెట్లు ఇవ్వకుండా డబ్బుసంపాదించేపద్ధతికూడావున్నది. కరీంనగర్, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలలో ఇది ఎక్కువగా జరుగుతున్నది. ఆది అధికారుల కుమ్మక్కుతో జరుగుతున్నది. ఇవాళ చెకింగ్ ఫండదు, మీరు టిక్కెట్లు చింపకుండా డబ్బు తీసుకోండి అని ముందే ఇన్ఫర్మేషన్ వస్తుంది. కృష్ణ, గుంటూరు జిల్లాలలో ఇలా 6, 7 పర్సంటు జరుగుతుంటే మహబూబ్‌నగర్, కరీంనగర్ జిల్లాలలో 10 పర్సంట్ వరకూ జరుగుతున్నది. రోజుకు 27 లక్షల ఆదాయం వస్తున్నదంటే దాదాపు 2.7 లక్షలు ఇలా రావలసిన డబ్బు రాకుండా పోతున్నది. ఈ డబ్బు ఆలా సంపాదించకుండా అరికడితే మరో రెండు బస్సులు కొనవచ్చు. చెకింగ్ స్టాఫ్‌ను వేశారు కాని వారు తమకిష్టమైన రూట్‌కు వెళ్ళటానికి వీల్లేదు. వారికి అవసరమైన జీప్స్ వుండవు. వారికోసం వున్న వెహికిల్స్‌ను ఆఫీసర్లు వాడుకుంటున్నారు. చెకింగ్ స్టాఫ్‌కు అవసరమైన వెహికిల్స్ ఇచ్చి స్ట్రెంథెన్ చేయవలసివుంది.

10-30 a.m.

ఇక, పర్చేజెస్ విషయంలో చాలా కుంభకోణం జరుగుతున్నది. పర్చేజెస్ కమిటి వుంది. ఏ పర్చేజ్ జరిగినా ఆ కమిటి ద్వారా జరగాలి. కాని అలా జరగడం లేదు. ఒక్కో ఐటమ్ క్రింద లక్షల రూపాయల లాభం వుంటుంది. ఒక ఆఫీసర్ క్వాలిటి చూసి ఫయిల్ పైకి పంపిస్తే డెప్యూటి జనరల్ మేనేజర్ అది పనికి రాదని వ్రాస్తాడు. ఆ పై ఆఫీసర్ కూడా పనికిరాదని వ్రాస్తాడు ఫయిల్ చైర్‌మన్‌కు వెళ్ళగానే కలవండి అంటాడు. కలసిన తరువాత, సంప్రదింపులు అయిన తరువాత, సర్దుబాట్లు అయిన తరువాత అవి కొనండి అంటాడు.

ముఖ్యంగా కొనే వస్తువులు సిలిండర్ లైనర్స్, స్ప్రింగ్స్, బ్యాటరీస్, పెయింట్స్, తిన్ వాల్ బేరింగ్స్ మొదలైనవి. ఈ ట్రూత్ తప్పే విషయం మంత్రిగారికి తెలిసివుండవచ్చు. తెలియకపోతే మంత్రిగారు పరిశీలిస్తే ఈ కుంభకోణాలన్నీ బయటపడతాయి మరో పెద్ద ఇస్యూ బాడీ బిల్డింగ్ వ్యవహారం వుంది. ఇందులో 10 వేల నుండి సూపర్ డీలక్స్ అయితే 20 వేల రూపాయల వరకూ మిగులుతుంది. దీనికి సంబంధించి నేను రిప్రజెంటేషన్ ఇచ్చాను. కంట్రాక్టు కంక్లూడ్ అయ్యేవరకూ సెక్యూరిటి డిపాజిట్ మన దగ్గరే వుంచుకోవాలి. కంట్రాక్టు పూర్తి అయిన తరువాతనే వారికి తిరిగి ఇవ్వాలి. సబ్ కమిటిలో విచారణలో వుండగానే 40 లక్షలు వారికి ఇవ్వడం జరిగింది. దానిని మంత్రిగారు విచారించాలని కోరుతున్నాను. ఇక, నేషనలైజేషన్‌చేసే ముందు సర్వే జరగాలి కాని అలాసర్వే జరపకుండా ఓవర్ యాంబ్లెయిటితో చేస్తున్నాము. ఆ రూట్‌లో బస్సులు వేయవచ్చునా లేదా అని కూడా ఆలోచించడం లేదు. ఉదాహరణకు చెప్పాలంటే నిడదవోలు నుండి నాలుగు రూట్స్ తీసుకున్నారు. ప్రజల రిపోర్ట్స్ ప్రకారం అరగజం గోతులు గల రోడ్లు అవి. బస్సులు నడవటానికి వీలులేని రోడ్లని. 170 అంగుళాల వీల్ బేస్‌గల బస్సులు తిరగవు. అందువల్ల ఎక్కువ బస్సులను నడపడం లేదు. ప్రైవేటు బస్సులు తిరగటానికి వీలులేదు. ప్రజలు ఎంత ఇబ్బంది పడుతున్నారో గమనించాలి. ఈ మంత్రి కంటే ముందు వున్నవారు డిసెంట్రలైజ్ చేస్తామన్నారు. మద్రాసులో చేశారు. ఇక్కడకూడా డిసెంట్రలైజ్ చేస్తామని వాగ్దానం ఇచ్చినా ఇంతవరకూ చేయలేదు. ఎందుకంటే వున్న పవర్స్ పోతాయి. కావాలనే వాయిదా వేస్తున్నారు. ఇక చెప్పాలంటే పెద్ద విషయం ఇంజనీరింగ్ వర్క్స్. ఒక బస్తా సిమెంటు వాడి ఆ ఒకటి ట్రక్కున రెండు సున్నాలు చేర్చి వంద బస్తాలు అంటున్నారు నాలుగు సంవత్సరాల క్రితం నేను పిటిషన్ ఇచ్చాను. ఇప్పుడు నా దగ్గరకు వచ్చి ఆ కాగితాలు వున్నాయా అని అడుగుతున్నారు యూనస్, సంజయ్‌గాంధి ఇక్కడకు వచ్చినప్పుడు 300 బస్సులు రెండు పేజీ లారీలు ఉపయోగించబడ్డాయని స్టాటిస్టికల్ ఆఫీసర్ ఉమా శంకరన్ చెప్పారు. దీనివల్ల ఆర్.టి.సి. కి ఎంత లాభం వచ్చిందో తెలియదు. మొన్న పార్లమెంటు ఎన్నికలలో 8 కార్లు, 20 జీపులు కొత్తవి కొన్నారు, రిజిస్ట్రేషన్ కాకముందే ఎన్నికలలో ఉపయోగించారు. ఎన్నికల పిదప వాటిని వర్క్‌షాప్‌కు పంపి మీటర్‌ను తిరిగి 0 మీదకు తీసుకు వచ్చారు. ఇది 16 లక్షల రూపాయల వ్యవహారం, నేను గవర్నరుగారికి మనవి

10-40 a.m. చేసుకున్నాను. వీటినన్నిటిని విచారించాలి. ఇక, బస్సులో ప్రయాణం చేసే ప్రయాణికులకు ఎక్కువ సౌకర్యాలు కలుగ చేయాలి. అందుకని ఎక్కువ బస్సులు వేయవలసిన అవసరము వుంది, వర్కర్సుకు కూడ ఫెసిలిటీస్ కల్పించాలి, అలా కల్పించకపోవడంవల్లనే వారు స్ట్రయిక్ చేశారు. నిటిలో ఒకటి జరుగుతున్నది. సెక్షన్ 78 ఎ. బి. ప్రకారము పాసింజరును కోర్టు వారు పట్టుకుంటున్నారు, అయిబలిటి పాసింజరుమీద వుంది. ట్రాఫిక్ వున్నప్పుడు డ్రైవరును ఎక్కిస్తారు, కండక్టరు దూరంగా వుండి టికెట్టు యివ్వకపోయినా, అంతా పాసింజరును పట్టుకొని డిసేవ్ చేస్తున్నారు, అందుకని గ్రౌండు బుకింగు పెట్టాలి. బోడే రోడ్ - ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ వరకు ఆరేడు వన్ థర్డ్

ఎమౌంట్ వరకు సెంటరు యిస్తున్నది: ప్రతి రైల్వే స్టేషనులో ముఖ్యమైనటు వంటి ట్రైన్ వచ్చే సమయములో బస్సులు వేయాలి. దాని గురించి ఆలో ంచాలి. ఇక రిస్క్ యిన్సూరెన్స్ విషయం. ఆర్. టి. సి. యిన్సూరెన్స్ వీదు. ఆర్. టి. సి. లో ఎవరైన చనిపోతే నాలుగైదు వందలు యిస్తున్నారు. యిన్సూరెన్సు సిస్టం వుండాలి, మనకు 4000 బస్సులు వున్నవి, అందులో దాదాపు 40 పర్సంటు సిక్ బస్సులు, ఎప్పుడు రిపేర్సులో వుంటవి, అంటే మూడు వేల బస్సుల కంటే ఎక్కువ తిరగడంలేదు, మదరాసులో 9000 బస్సులు తిరుగుతున్నాయి, బస్సులు యింకా ఎక్కువ చేయాలని కోరుతున్నాను. ఆర్. టి సి. రూల్సు ప్రకారము 10 పర్సంటు రిజర్వులో వుండాలి, అంటే 490 బస్సులు రిజర్వులో వుండాలి, రిపేర్సు సక్రమంగా చేసే పర్పాటు లేదు. నిజాయితీ, ఆర్. టి. సి. లో, ప్రభుత్వములో వుంటే ఆర్. టి. సి. విషయం పరిశీలించడానికి ఒక కమిటీని వేయాలి. ముందు చైర్మన్‌ను రిమూవ్ చేయాలి, ఆఫీసర్సును సస్పెన్షన్‌లో పెట్టి ఎంక్వయిరీ చేయాలి. మినిస్టరుగారు నవ్వుతున్నారు. విచారించవలసింది పోయి, కోట్ల రూపాయలు ప్రజల డబ్బు పెట్టి నడుపు తున్నారు, దీనిని చాలా సీరియస్‌గా తిసుకొని నిజంగా నిజాయితీ వుంటే కమిటీని వేయమనండి, లెట్ దెమ్ కం బిఫోర్ ది కమిటీ అండ్ ప్రూవ్ దెయిర్ యిన్నోసెన్స్ - మేము ప్రూవ్ చేయడానికి రెడీగా వున్నాం. మెయిన్ ట్రెయిన్‌ను ప్లగ్ చేయాలంటే చైర్మన్‌ను తీసివేయండి, ప్రభుత్వ ఎక్స్‌పర్ట్సును వేయండి, లేక పోతే హౌస్ కమిటీని వేయండి, మదరాసులో నష్టం వస్తే కమిటీవి వేశారు, విచారణ చేయమని. ఆ రిపోర్టును తెప్పించుకోమనండి. అందుకని ఒక హౌస్ కమిటీని వేయండి. చైర్మన్‌గారు వారి పొలములో పది బావులను ఒకేసారి త్రవ్వించుకున్నట్లు రిపోర్టు వుంది. అటువంటి దుశ్చారాలు వున్నవి, ఎలక్షన్స్‌లో ఎలా ఖర్చుపెట్టారు, కంట్రాక్టర్సునుండి ఎలా వసూలు చేశారు, ఆ నిజాలు అన్ని బయటకు రావాలంటే హౌస్ కమిటీని వేయాలని కోరుతూ సెలవు తీసు కుంటున్నాను.

Sri Ayyappa (Wanaparthy): —Speaker Sir, while supporting the Demand on Transport I would like to make few suggestions for smooth functioning of R.T.C. Private Transport has been nationalised, but I am sorry to say in the House that buses running on fair weather routes have not been nationalised. There are many villages all along the national highway, about five miles away from the national highway connected with good morum roads, so R.T.C. or private buses are operating on those fair weather routes. Therefore, I implore the Ministry of Transport to use its good office and see that R.T.C. buses are put on fair weather routes where there are no R.T.C, buses, If there are no R.T.C. buses, atleast persuade private buses to operate their buses on fair weather routes. In the note given to the Legislators the total length of the fair weather routes existing in Andhra Pradesh is not at all mentioned. Therefore, I urge upon the Ministry of Transport to let the members know the total length of the fair weather routes in K.Ms, and the number of K.Ms., covered by R.T.C, and private buses. I would like to state that buses especially the R.T.C. buses in mofussil areas are not

running in time. There are so many factors for not running the buses in time. I come to the fare structure. It is slightly higher in Andhra Pradesh when compared to Maharashtra. The Maharastra fare structure is about 4 1/2 n.p. whereas in Andhra Pradesh our fare structure per k.m. 5 n.p There are so many fair structures existing in India-Telescopic stage fare, flat fare, block fare. What is the fare structure we are adopting in Andhra Pradesh I am not aware of it. Therefore, I will be very grateful to the Minister if he could let me know the fair structure that we are adopting. We are asking telescopic fair structure. If it is telescopic fare, the more we go the less the fair should be. But that is not the case here. The more distance we travel the more fare we have to pay; whereas in Tamilnadu and Maharashtra that is not there I have forgotten to mention one thing. In Maharashtra, M.S.R.T.C. buses are running their buses in rural areas. The rural area is not at all neglected there. They are plying their buses on fair weather routes, contract routes, but here on pucca morrum roads where P.W.D. authorities say it is a pucca morum road, there also the R.T.C. refused to operate. That is very distressing. Therefore I once again request the Minister to see that buses are put on the roads which are good. The third point is, bus stop ratio. Here, on one bus 11 persons are working whereas in Karnataka Maharashtra, Tamilnadu it is 1:10·5. Our cost per kilometre in Andhra Pradesh is Rs. 1-85 np. If you compare our cost per k.m. with other uudertakings our is highest. Therefore there is a need to have a look at it. There are three types of buses in Andhra Pradesh-Super Express, Passenger Super Express, Super Deluxe and passenger buses We can afford to dispense with the Super Deluxe buses. Why should we have Super Deluxe buses at all, I don't understand. When there are only two types of buses in Maharashtra, Tamilnadu and Karnataka, here we have Super Deluxe buses we are charging exhorbitant rates, 9 np. per km. We can efford to dispose with the Super Deluxe buses and provide Super Deluxe facilities in express buses. R.T.C,is proud of its vehicular utilisation. Here in Andhra Pradesh vehicle utilisation is 300 kms· per bus per day. Vehicle utilisation can be achieved by running buses on only main roads. on national highways. We can achieve vehicle utilisation definitely, We can iucrease it by 10% over and above whate we have now,

Checking of buses:—For checking the passengers, the T.T.I. gets into the bus and he takes 1 to 2 hours. In Maharashtra they dot'n take more than 10 minutes. Why should we not do on those lines? If you go muffassil areas, and see, the T. T. I. will take two hours to check up the passengers.

Contract carriages:-Contract carriages are plying as stage carriages in Andhra Pradesh. From Hyderabad to Bombay, there are so many contract carriages plying as stage carriages. There is no check over this. If you permit contract carriage as stage carriage, R.T.C. will get loss. Therefore, there is every need to curb contract carriages plying as stage carriages. The same problem has arisen in Karnataka i.e., contract carriages were running as stage carriages. To stop that, the State Government has nationalised all the routes. Therefore, I

urge the Minister for Transport to see that contract carriages do not ply as stage carriages.

Reorganisation of the R.T.C.:—The APSRTC requires reorganisation. it has a fleet of 5,000 buses. If you do not reorganise it, it will go to dogs. The R.T.C. has constituted a Sub-Committee and it is expected to submit its report by June, 1976. It has not submitted its report. Why? I was also associated with one of the Sub-Committees. Chief Minister has asked Mr. Ajit Singh to finalise the report. Before his finalisation, he was transferred to Allwyns. Who are responsible for this? You are responsible for this. Unless we decentralise those powers, our R.T.C. will not function well. 10-50 a m

In the present set up, it hasa 3—tier system and it requires only 2—tier system. Reorgansation is very essential. There are instances where buses were kept idle for want of (for non-supply of) parts to Depots. Unless you reorganise the R.T.C., you cannot supply spares to Depots in time.

Sub-Committee on Stores:—There was a Sub-Committee constituted for the formulation of stores procedure. It was constituted in 1974 and it was asked to submit its report in 1975. It has not formulated any procedure because its Chairman happend to be an officer of an institution. So he did not find time to finalise the procedure. It had to be brought to the notice of the Board Members but it was not.

Fire accidents :—I have said many a time in the House about the fire accident in the R.T.C. stores. There was no Master Register. In the absence of such register, it is very difficult to come to know that how many tyres were burnt and how many were stolen. They are not maintaining this Master Register from the inception of the R.T.C. It was stated that only 122 tyres were lost.

(శ్రీ వి. పాలవెల్లి (చోడవరం) :—అధ్యక్షా, ఈ రోజున పబ్లిక్ వర్క్సు శాఖామాత్యులు, ట్రాన్స్‌పోర్టు శాఖామాత్యులు, ఫిషరీస్ శాఖామాత్యులు ప్రవేశ పెట్టిన డిమాండ్లను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను పబ్లిక్ వర్క్సు శాఖామాత్యులు ప్రవేశ పెట్టిన డిమాండులలో మనకు చాలా విషయాలు అందించి ఉన్నారు ఇది హర్షించవలసిన విషయమని తెలిపిస్తున్నాను, ఈ పబ్లిక్ వర్క్సు శాఖ (శ్రీ) చనుమోలు వెంకటరావుగారి చేతిలో ఒక నూతనమైనటువంటి శక్తిని, ఉత్తేజాన్ని పుంజుకొన్నది. ప్రజావసరాలను తీర్చడానికి చాలా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని చెప్పడానికి ఈ నోటులో ఇచ్చిన విషయాలు నిదర్శనమని తెలిపిస్తున్నాను అయితే దురదృష్టవశాత్తు ఈ రోడ్లును ప్లానింగు కమీషను వారు ఆన్ ప్రొడక్టివ్ క్రింద ఆలోచనచేయడం విచారకమైన విషయం. రాష్ట్ర ప్రభుత్వం కూడా అదే దృక్పథతో ఉంచే మనంత బాధకరమైన విషయమని మనవిచేస్తున్నాను. మన రాష్ట్రంలో చాలా ప్రధానమైనటువంటి భూభాగాన్ని ఈ రోడ్లు వహిస్తున్నాయని నేను అభిప్రాయ

పడుతున్నాను. మన శరీరానికి గుండె ఎటువంటిదో, హృదయానికి రక్తనాళాలు ఎటువంటివో అదే విధంగా ఈ జాతి పురోభివృద్ధికి తోడ్పడేదానికి ఈ రోడ్లు రక్తనాళాలని మనవిచేస్తున్నాను. అటువంటి శక్తివంతమైన పరిస్థితి ఈ రోడ్లకు ఉంది. ఎక్కడో మారు మూల గ్రామాలలో ఉత్పత్తి అయిన వ్యవసాయ పంటలు కాని ఇతర వస్తువులు కాని మార్కెట్‌కు తీసుకొని వచ్చుటకు రోడ్లు చాలా ఉపయోగపడతాయి. వీటివల్ల ప్రజలకానికి హెచ్చు లాభం కలుగుతుందనేదానిలో సందేహం లేదు. ప్రొడక్షన్ ఇంప్రూవ్ కావడానికి ఈ రోడ్లు ఎక్కువ దోహదం చేస్తాయి కనుక ప్రొడక్టివ్ క్రింద వాటిని కన్సిడర్ చేయాలని మనవిచేస్తున్నాను. మనకు షుగర్ కేన్ ఉంది. దీని క్రింద సుమారు 4 కోట్ల రూపాయలు వసూలు అవుతున్నాయి. ఇంతకుముందు మొత్తం అంతా కన్సాలిడేటెడ్ ఫండు క్రింద జమ కట్టి దయాదాక్షిణ్యాలమీద ప్రసాదం పంచిపెట్టినట్లు అక్కడక్కడ కొంచెము కొంచెము ఇచ్చేవారు. మన ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డిగారు ధర్మమా అంటూ అందులో 50% ఎలకేషన్ చేయడం అనేది హర్షించవ దగిన విషయం. ఇకరకమైన ముందటి ప్రగతి మనకు ప్రతీ గ్రామంనుంచి కనిపించాలి అనుకున్నప్పుడు షుగర్ కేన్ ఏరియాలో ఎంతో అభివృద్ధి చేయాలనుకున్నప్పుడు ఈ 50% చాలదని, ఈ మొత్తాన్ని హెచ్చు చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. జిల్లా పరిషత్ రోడ్లను డవలప్ చేయుటకు జిల్లా పరిషత్ వారి నిధులు తక్కువ. వారు రిపేర్సు చేయడానికి కాని మెయిన్‌టెనెన్సు చేయడానికి కాని ప్రజల అవసరాలను తీర్చడానికి కాని అవకాశం లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయంలో చాలాసార్లు జిల్లా పరిషత్ దృష్టికి, పంచాయితీ రాజ్ శాఖామాత్యుల దృష్టికి, పి. డబ్ల్యు. డి. శాఖామాత్యుల దృష్టికి తీసుకొని రావడం జరిగింది, అయితే ఈ విషయంలో మంత్రిగారు గణనీయమైన కృషి చేస్తున్నారని భావించాలి. 1974 మార్చి 31 వరకు 2,488 కిలో మీటర్లు స్వాధీనం చేసుకున్నారు. 1974 మార్చి31 వరకు స్వాధీనం చేసుకున్న జిల్లాపరిషత్తు రోడ్లు 2 488 కిలో మీటర్లే. 5వ ప్రణాళికలోని మొదటి 3 సంవత్సరాలలో అనగా 74-75, 75-76, 76-77 సంవత్సరాలలో చూసినట్లయితే 404౬ కి.మీ ల జిల్లాపరిషత్తు రోడ్లు స్వాధీనం చేసుకొన్నారు. ఇది చాలా హర్షించవలసిన విషయం. కాస్త మరిపగించినట్లయితే మనం అభివృద్ధి సాధించలేము. ఇంకా ముందుకు పోవాలని, ఇంకా జిల్లాపరిషత్తు రోడ్లను స్వాధీనం చేసుకొని, ప్రజలకు ఇతోధికమైన సౌకర్యాలు కలిగించాలని మంత్రిగారిని కోరుతున్నాను. మా నియోజకవర్గంలోని గౌరవం, నిమిరాం, కాశీపురం రోడ్డును ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని విజ్ఞాపన చేశాను. దానిమీద ఎస్ ఇ గారు సి.ఇ. గారికి ప్రపోజల్సు పంపినట్లు తెలిసింది దాని విషయమై వెంటనే చర్యలు జారీ చేయవలసిందిగా కోరుతున్నాను. ఇది చాలా ప్రధానమైన రోడ్డు. చోడవరం కాలవాతాలో షుగర్ కేన్ ఎక్కువగా పండుతుంది. ఈ రోడ్డు స్వాధీనం చేసుకున్నట్లయితే అక్కడి ప్రజలకు చాలా సౌకర్యంగా ఉంటుంది. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న చోడవరం, మాడుగుల రోడ్డు మండపాకతో తోడులోని చెక్డేమ్ మీద వంతెన నిర్మించాల్సి ఉంది. అది కూడా ప్రభుత్వం పరిశీలించాలని

11-00 a m

కోరుతున్నాను. కస్మాజగన్నాధపురం దగ్గిర షుగర్ ఫ్యాక్టరీ తాలూకు పై బ్రిడ్జి ఉన్నది. కేన్ తీసుకురావాలంటే ఏరు దాటి రావలసి ఉంటుంది. చోడవరం తాలూకా కస్మాజగన్నాధపురం దగ్గిర ఒక వంతెన నిర్మించినట్లయితే చాలా ఉపయోగకరంగా ఉంటుంది. విశాఖపట్టణం వేళ్ళే త్రోవలో సబ్బవరం దాటిన తరువాత వెందుర్తి వద్ద రైల్వే లెవెల్ క్రాసింగు ఉన్నది. ఒక్కొక్కసారి అరగంట, గంట కూడా గేటు మూసివేయడం జరుగుతున్నది. అందువల్ల చాలా ఇబ్బందిగా ఉన్నది. ఆ వెందుర్తి లెవెల్ క్రాసింగు వద్ద ఒక ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కోరుతున్నాను. పి. డబ్ల్యు. డి. శాఖ గత మూడు సంవత్సరాలలో చాలా అభివృద్ధి సాధించింది. ఇంకా ముందుకు సాగాలని కోరుతున్నాను. నా నియోజకవర్గంలో 28 లక్షల ఖర్చుతో శారదా నదిపైన గౌరవరం వద్ద ఒక వంతెన మంజూరు అయింది. వెంటనే పని ప్రారంభించాలని, పని చురుకుగా కొనసాగాలని కోరుతున్నాను. వంతెనల విషయంలో ప్రత్యేకమైన కృషి చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఎక్కడెక్కడ అవసరం ఉందో అనేక వంతెనలు మంజూరు చేస్తున్నట్లు తెలుస్తున్నది. కడపలోని పాపాగ్ని నదిపై 55 లక్షల రూ. లతో వంతెన మంజూరు చేశారు. నాగావతి మీద పాలకొండ తాలూకాలో శంకలివద్ద 75 లక్షల రూ. లతో ఒక వంతెన మంజూరు చేశారు. అదిలాబాదు జిల్లాలో పెద్దవాగు మీద 50 లక్షల రూ. లతో ఒక వంతెన, గోదావరి మీద కాసర్ వద్ద 100 లక్షల రూ. లతో ఒక వంతెన కూడా ప్రభుత్వం తలపెట్టిందంటే చాలా హర్షించవలసిన విషయం. కృష్ణానది మీద వాడపల్లి దగ్గిర వంతెన ఇంకా మంజూరు కావలసి ఉంది. 74 లక్షల రూ. లతో దానిని తొందరగా మంజూరు చేయాలని కోరుతున్నాను. మెయింటినెన్సు విషయంలో కూడా తగు శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. నా నియోజకవర్గంలోని చోడవరం, గౌరవరం రోడ్లకు రిపేర్సు, మైంటినెన్సుకోసం ఇతోధికమైన మొత్తం మంజూరు చేయాలని కోరుతున్నాను. ట్రాన్స్‌పోర్టు పద్దుల విషయంలో ప్రభుత్వానికి తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయాన్ని సమకూర్చేది ఈ ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటు మాత్రమేనని చెప్పాలి. అసిస్టెంటు వెహికిల్ ఇన్స్‌పెక్టర్లు, వెహికల్ ఇన్స్‌పెక్టర్లూ ఇదివరకు ఎంతమంది ఉన్నారో అదేరకంగా కొనసాగుతున్నది. పెంచడం లేదు. వెహికల్ ట్రాఫిక్ బాగా పెరిగింది. కనుక దానిని రియార్గనైజ్ చేయాలని కోరుతున్నాను. అసిస్టెంటు వెహికల్ ఇన్స్‌పెక్టరుగా జాయిన్ అయినవాడు రిటైర్ అయ్యేటప్పటి వెహికల్ ఇన్స్‌పెక్టరు కావడం గగనంగా ఉందన్న నిరుత్సాహం, నిస్పృహకి వస్తున్నది. కనుక రీఆర్గనైజ్ చేసి ఎక్కడైతే కొత్త పోస్టులు సృష్టించవలసి ఉందో అవి సృష్టించి ప్రమోషన్‌లు ఇచ్చి ఇంకా ఎఫెక్టివ్‌గా కంట్రోల్ చేసే ప్రయత్నం చేస్తే ఆదాయం కూడా పెరుగుతుంది. కనుక ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకువస్తున్నాను. కోనసీమలోని మైనర్ పోర్టుల విషయం ప్రత్యేక శ్రద్ధ వహించవలసిన అవసరం ఉంది. ఆంధ్రులు నౌకాయానంలో చాలా ప్రసిద్ధి చెందిన వారని చరిత్ర మనకు స్పష్టంగా చెబుతున్నది. అటువంటి పూర్వ వైభవాన్ని బట్టి చూసినట్లయితే ఇవ్వాళ్ల చిన్న చిన్న ఓడరేవులు చాలా అధ్వాన్నమైన

స్థితిలో ఉన్నాయి. వాటిని అభివృద్ధి చేయలేక పోతున్నాము. యువకులు ఉత్సాహవంతులు అయిన మనుస్వాగారి చేతిలో ఉన్నది. వారు ఇంకా శ్రద్ధ వహించి చేయాలని కోరుతున్నాను. కళింగపట్నం, భీమునిపట్నం రేవులు ఒకప్పుడు ఎంతో వైభవంగా ఉండేవి. ఇవ్వాళ మొండిగోడలతో ఉన్నాయి. అవి మన దుస్థితినే కాకుండా మన మొండితనాన్ని కూడా చాటుతున్నాయేమో. ఆంధ్రుల పూర్వ నౌకాయాన ఔన్నత్యాన్ని పునరుద్ధరించాలంటే ఇతోధికమైన నిధులు కేటాయించి చిన్న చిన్న రేవులను అభివృద్ధి పరచాలని కోరుతున్నాను, ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ వంకా సత్యనారాయణ :—అధ్యక్షా. ఆర్.టి.సి. విషయంలో ప్రధానంగా ఒక విషయం మంత్రిగారి దృష్టికి తీసుకురావాలి. మిస్ యూజ్ ఆఫ్ ఆర్.టి.సి. బసెస్ చాలా విమర్శకు గురైంది. దానికి ఉదాహరణ ఏమంటే సంజయగాంధీ స్పెషల్స్ వేశారు; నిజాం కాలేజ్ గ్రౌండ్సుకుగాని, కొత్తగుండెం మీటింగుకు గాని. దానికి ఏ రూల్సున్నా పర్మిట్ చేస్తాయా? ఒకే టిక్కెట్టు మీద టు అండ్ ఫ్రో తీసుకువెళ్లడం జరిగింది. ఆయనను వి.ఐ.పి.గా గుర్తించి స్పెషల్స్ వేయాలంటే ఆ డబ్బు అంతా కూడా ప్రభుత్వం భరించాలి, లేకపోతే కాంగ్రెస్ పార్టీ నుంచి తీసుకోవాలి. కాని ఆర్.టి.సి. ఎందుకు భరించాలి? ఆర్.టి.సి. భరించిందంటే అర్థం ప్రయాణికులంతా భరించారనే కదా వర్కర్సుకు రావలసిన రెమ్యూనరేషన్ తగ్గిపోతోంది కదా? సంజయ్‌గాంధీ స్పెషల్సు మీద ఆర్.టి.సి.కి ఎంత నష్టం వచ్చింది ఆ నష్టం అంతా ప్రభుత్వమే భరించాల్సిన బాధ్యత ఉంది. భవిష్యత్తులో ఈ మిస్ యూజ్ ఆఫ్ ఆర్.టి.సి. బసెస్ జరగకుండా తగిన చర్య తీసుకోకపోతే ఆసలు ఈ ఆర్.టి.సి యొక్క ఉద్దేశ్యమే దెబ్బ తింటుంది. సిటీలోనూ జిల్లాలలోనూ ఒకేరకమైన టాక్సులు వేస్తున్నారు సిటీలో అనేక రకాలైన కన్‌సెషన్సు ఇస్తున్నారు. విద్యార్థులకు, ఉద్యోగులకు కన్‌సెషన్సు ఇస్తున్నారు. కనుక సిటీ సర్వీసులన్నిటికి కూడా లాస్ వస్తుంది. ప్రభుత్వం ఇచ్చే కన్‌సెషన్సు పుచ్చుకుంటూ ఇక్కడ ఒక కేక్‌సెషన్. జిల్లాలలో సామాన్య ప్రయాణం వాడుకొనే వాటిలో ఒకే రకమైన కేక్‌సెషన్ అనేది కరక్టు కాదు. ఇతర చోట్ల సిటి సర్వీసులకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంది. సబ్సిడీ ఇచ్చి కన్‌సెషన్సు ఎన్ని ఇచ్చినా పరవాలేదు. కాని దానివల్ల ఆదాయం తగ్గి ప్రయాణీకుల మీద ఎక్కువ రేట్లు పెంచడానికి కారణం అవుతున్నది. కనుక ఈ విషయంలో మాత్రం జిల్లాలకు, సిటీకి కేక్‌సెషన్‌లో తేడా ఉండాలి. అసలు ప్రభుత్వం ఈమెథడ్ ఆఫ్ ప్రైవేటైజింగు పాలసీతో ఆర్.టి.పి.లో రేట్లుబడి మీద వడ్డి తీసుకుంటోంది. ఈ ప్రయాణీకులు ఎక్కువ ఫీజు కడుతున్నారంటే టిక్కెట్ల వేల్యూ పెరుగుతున్నదన్నా, కార్మికుల జీతాలు పెరుగుతున్నాయన్నా కారణం ఏమంటే ప్రభుత్వం యొక్క ఈ ప్రైవేటైజింగు పాలసీ అన్నమాట. పాత కోటి రూపాయలు పెట్టుబడి పెట్టి ఎవ్వడూ వడ్డిలేకుండా ఉంటారు. కార్పొరేషన్లలో ప్రభుత్వం పెట్టుబడి పెట్టినప్పుడు అది ఉట్టినే లాభాలు పొందాలని పెట్టి వడ్డి వ్యాపారము

11-10 a.m.

చేయడం మాత్రము సరైనది కాదు. దీనివల్ల ఫైనాన్సియల్ పొజిషన్ ఎట్లా మారుతుంది అంటే అటు ప్రజల మీద భారంగా ఉంటుంది. ఇటు వర్కర్లకు రావలసిన రెమ్యూనరేషను రావడం లేదు. అందుకోసం ఫైనాన్సియల్ పాలసీ కూడా మార్పు చెందాలి. అది సరయిన దృష్టిధము. అందుకని గవర్నమెంటు వడ్డీ వ్యాపారము చేస్తూ భారమంతా ప్రజల మీద వేయడం సరయినది కాదు. రోడ్ల కండీషను వచ్చేటప్పటికి చాలా బాడ్ కండీషనులో ఉన్నాయి. ముఖ్యంగా మంత్రులు చనుమోలు వెంకట్రావు గారు చేబ్రోలు హనుమయ్య గారు కోపిజన్ తోటి ఈ పరిస్థితి చర్చించాలి. లేకపోతే అవి సక్రమంగా ఉండవు. ఆదాయం కూడా అక్కడ నుంచే వస్తోంది. దానికి రోడ్లు ఇంకా అభివృద్ధి చేసి ఇంకా ఎక్కువ ఆదాయాన్ని రాబట్టడానికి ప్రయత్నం చేయాలి కాని రోడ్లను, ఆదాయం ఎలాగూ వస్తోంది కదా అని, కేవలం గోతులతోటి, గొప్పులతోటి ఉంచితే ఆర్.టి.సి. నష్టపోతుంది. అందుకోసం ఏమిటంటే ఈ రోడ్ల విషయము వచ్చేసరికి ఒక పార్టీ మంత్రులమే కదా అని ఊరుకుంటే లాభంలేదు. చాలా జాగ్రత్తగా కోహిజన్ లేకపోతే నష్టపోయేవారము మేము. అందుకోసం రోడ్లు డెవలప్ చేయడం కోసం అవసరమైతే ఆర్.టి.సి. వారు ప్రత్యేకంగా కొన్ని రోడ్లు డెవలప్ చేసే కార్యక్రమము తీసుకోవాలి అ ఖర్చు లేక్సేషనులో తగ్గించుకుంటారు. అలాగే మరొక విషయము మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఈ మధ్య ఆర్.టి.సి. లో సమ్మె జరిగింది. ఇప్పుడు ఒక పోలసీ ఉండాలి. మెజారిటీ యూనియన్‌ను గుర్తించినపుడు, ఆ మెజారిటి యూనియన్‌తో అగ్రిమెంటు చేసుకున్నప్పుడు అది కోడ్ ఆఫ్ కాండక్టు. ఇప్పుడు మేము మెజారిటీలో ఉండవచ్చు. రేపు మైనారిటీ అవవచ్చు, ఇప్పుడు జనతా పార్టీవారు మెజారిటీలో ఉన్నారు. మీరు మైనారిటీ అయ్యారు. ఒకప్పుడు మీరు మెజారిటీలో ఉన్నారు. ఈ డెమాక్రసీలలో ఇటూ అటూ మారడం సహజం. అందుచేత కోడ్ ఆఫ్ కాండక్టు ఎట్లా ఉండాలి అంటే మెజారిటీ యూనియన్‌ను గుర్తించినపుడు మైనారిటీని ప్రెషరు చేసి సమ్మె తీసుకు వస్తారు అనుకోండి. అటువంటప్పుడు మీలోనే కొంతమంది యమ్.ఎల్.ఏలు గాని మంత్రులు గాని ఆ సమ్మె ఎంకరేజ్ చేస్తే అది ఎక్కడికి దారితీస్తుంది. అందుచేత కోడ్ ఆఫ్ కాండక్టు అనేది సంస్థ డెవలప్ అవడం కోసము మీకు గాని మాకు గాని, ఎవరికైనా గాని పరిస్థితుల మీద ఆధారపడి ఉండాలి. మనము ఒక సంస్థ రెండు, మూడు యూనియన్లను కంట్రోలు చేయవచ్చు కదా అని ఎంకరేజ్ చేస్తే చివరకు ఎంకరేజి చేసిన వారి నెత్తి మీదకే చేతులు వస్తాయి. సంస్థకు దెబ్బ తగులుతుంది అటువంటి మెథడ్ మాత్రము మనకు ఉండడానికి వీలులేదు. అలాగే మనకు కండక్టర్సు, టికెట్ లెస్ ట్రావిలర్స్ విషయంలో కూడా వైరుధ్యము ఉంది. బస్సులో టికెట్ లేకుండా ట్రావెల్ చేస్తే అటోమేటిక్‌గా కండక్టరును సస్పెండు చేస్తున్నారు. అందులో టికెట్ లేకుండా ప్రయాణము చేసేవారి తప్పు ఉంటుంది కొంతమంది టిక్కెట్టు లేకుండా ప్రయాణము చేసే వారు ఉంటారు. అలాగే టిక్కెట్లు ఇవ్వకుండా డబ్బులు తీసుకునే కండక్టర్లు ఉంటారు. ఇక్కడ ఈక్విటీ ఉండాలి. అన్నిటికి కండక్టరులే కారణమని నోటీసు ఇవ్వకుండా వారిని

సస్పెండు చేయడము తప్పు. అలాగే ఎక్స్‌పెరిమెంటల్ బేసిస్‌గా ఇక్కడ మొబైల్ కోర్టు పెట్టారు. దీని విషయము గౌరవసభ్యులు వెంకటరత్నముగారు చెప్పారు. దీని రిజల్టును కూడా మీరు దృష్టిలో పెట్టుకోవాలి. ఆఫీసు టైములో రష్‌గా ఉండడము వల్ల అందరూ ఎక్కేస్తారు. అందరూ కూడా టిక్కెట్టు లేకుండా ప్రయాణము చేసే వారు కాదు. అందులో కొంతమంది ఉండవచ్చు. కాని ఎవరికైతే టిక్కెట్లు లేవో వారందరినీ కూడా హెరాస్సు చేయడం జరుగుతోంది. అందుకోసం ఫ్లైట్ బూతులు పెట్టాలి. ఈ బూతులలో టిక్కెట్లు అమ్మితే తప్ప మనము న్యాయము చేకూర్చలేము. అలాగే గ్రివేన్‌సెస్ మిషనరీ కూడా ఏర్పాటు చేస్తాము అన్నారు. ఆమలు జరిగిందా? గ్రివేన్‌సెస్ మిషనరీ డిపో లెవెల్ మొదలుకొని సెంట్రల్ లెవెల్ వరకు ఉన్నప్పుడు ఎప్పటి సమస్యలు అప్పుడు పరిష్కారము చేస్తే ఆందోళనలకు, సమ్మెలకు పరిస్థితులు దారితీయవు. ఈ విషయంలో గ్రివేన్‌సెస్ మిషనరీ అనేటటువంటిది కంపల్సరీగా డిపో మొదలు పైవరకు ఉండాలి. ఈ మధ్య విశాఖ పట్టణములో పెద్ద సమ్మె జరిగింది. చాలా నష్టము వచ్చింది. ఎందుచేత వచ్చిందంటే అక్కడ ఉన్న గ్రివెన్‌సెస్ బాగా పైలప్ అయిపోయాయి. హైకోర్టులో ఉన్న కేసులేనా డిస్పోజు అవుతున్నాయిగాని మన ఆర్.టి.సి.లో గ్రివెన్‌సెస్ కేసులు మాత్రము డిస్పోజ్ కావడం లేదు. అందుకోసం డిపో మొదలుకొని సెంట్రల్ లెవెల్ వరకు ఈ గ్రివెన్‌సెస్ కమిటీలను ఏర్పాటు చేయాలి. అలాగే మీకు మనవి చేసేదేమంటే ఈ క్లరికల్ స్టాపుకు షాపు అండ్ ఎస్టాబ్లిష్‌మెంటు ఏక్టు వర్తించకుండా చేశారు. ఈ విషయం నేను దఫదఫాలుగా సభవారి దృష్టికి తీసుకువచ్చాను. అది చాలా అన్యాయము. దీనికి కూడా షాపు అండ్ ఎస్టాబ్లిష్‌మెంటు ఆక్టు వర్తింపచేయాలని మీ ద్వారా కోరుతున్నాను. ముఖ్యంగా కొత్తగా నేషనలైజు చేసిన జిల్లాలలో చూస్తే తిరుపతిలోఈ మధ్య సమ్మెజరిగింది మనము నేషనలైజు చేసినప్పుడు ప్రైవేటు బస్సులలో ఉండే కండక్టర్లను, డ్రైవర్లను, మెకానిక్కులను తీసుకుంటామని హామీ ఇస్తాము. ఈ రిక్రూట్‌మెంటు పాలసీలో ఒక బస్సు మీద కండక్టర్లను 8 మంచి 10 వరకు రిక్రూట్ చేయడం జరిగిన ఘటనలు ఉన్నాయి. ఆ సందర్భంలో జెన్యూయన్ వర్కర్లు డ్రాపు అయిన ఘటనలు కూడా ఉన్నాయి. అందుకోసం ఏ జిల్లాలో అయితే నేషనలైజు చేస్తారో వారిని అక్కడే ఉంచాలి. తిరుపతి సమస్య ఉందనుకోండి. అక్కడ ఉన్న వారందరినీ ఒక బస్సుకు ఒక కండక్టరును చొప్పున తీసుకున్నప్పుడు మిగిలిపోయిన వారందరినీ దూరంగా వేయనక్కర లేదు. పోస్టులు ప్రత్యేకంగా సృష్టించనక్కర లేదు. అక్కడ ఉన్న ప్రక్క కాలూకాలకు తిరుపతి నుంచి బస్సులు వేసి వారందరిని అక్కడ ఉంచవచ్చును. ఈ గ్రివేన్‌సెస్ ఫైల్ అవ్ అయిపోయి సమ్మెకు ఎలా దారి తీస్తుందో చెపుతున్నాను. అలాగే తూర్పుగోదావరి, విశాఖపట్టణం జిల్లాల విషయంలో చూస్తే 400 వరకు కూడా వర్కర్లు వెయిటింగు లిస్టులో ఉన్నారు. ఇందులో కొంతమంది జెన్యూయన్ వర్కర్లు. నేషనలైజు చేసినప్పుడు సహజంగా రికమెండేషనుల మీద, ఎకౌంట్సు పుస్తకాలలో పేర్లు వ్రాయించుకొని ఎక్సేంజీల నుంచి పేర్లు తెచ్చుకున్నటు వంటి బోగస్ జెన్యూయన్ వర్కర్లు ఉందులో ప్రవేశిస్తారు. అసలు జెన్యూయన్ వర్కర్లు మన దేశ ఎలాగో ఉంది ఇలా ఉద్యోగం

వస్తుంది అనుకుంటారు. వారంతా వెయిటింగు లిస్టులో పడిపోతున్నారు. కాబట్టి వెయిటింగు లిస్టులో ఉన్న వారిని చాలా త్వరగా అబ్సార్బ్ చేయాలి. దానికి ఒక సిస్టము ఇంటర్ డ్యూస్ చేయాలి. ముఖ్యంగా నేను సూపర్ డీలక్సు బస్సులలో రెండు సారులు భీమవరం నుంచి హైదరాబాదు ప్రయాణం చేయవలసి వచ్చింది. ఒకసారి భీమవరం నుంచి వస్తూ తాడేపల్లి గూడెంలో దిగిపోయి కంప్లయింట్సు బుక్‌లో ఈ బస్సు చివరిదాకా వెళ్ళదు అందుకని దిగిపోయానని రాశాను. వాస్తవంగా ఆ బస్సు హైదరాబాదు చేరకుండా మధ్య దారిలో ఆగిపోయింది. అలాగే ఒకసారి మేము ఎమ్ ఎల్ ఏసు. అంతా తిరుపతి వెడుతూంటే ఆ బస్సు కూడా మధ్య దారిలో ఆగిపోవడం జరిగింది.సూపర్ డీలక్సు బస్సులువేసి ఎంతో డబ్బు వసూలు చేస్తున్నారు. నేను ఎన్నో సార్లు ఆర్.టి.సి, అధికారులతో దూరప్రయాణం కోసం వేసే బస్సులను మంచివి చూసివేయమని చెప్పాను. అంతేగాని బస్సులలో మనము రాత్రంతా దాని సంగీతము వింటూ మరునాటికి చేరుకుంటామో లేదో అనే విధముగా ఉండకూడదు. ఇప్పుడు పశ్చిమగోదావరి, గుంటూరు, కృష్ణాజిల్లాలలో నేషనలైజేషను ఎప్పుడో జరిగిందని ఆ పాత బస్సులనే ఉంచేస్తున్నారు. కొత్తగా నేషనలైజు చేసినచోట్ల కొత్త బస్సులు వేస్తున్నారు. కాని బాగా డబ్బు వచ్చేది ఈ పై జిల్లాల నుంచే. అందుచేత ప్రతి జిల్లాకు ప్రపోర్షనేటుగా ఇన్ని కొత్త బస్సులు, ఇన్ని పాత బస్సులు,ఇన్ని కండెము చేయడానికి వచ్చేపరిస్థితులలోఉన్న బస్సులు అనివర్తీకరించి వేయాలి. ఆర్.టి.సి. నేషనలైజేషనుకు మొట్టమొదటలో ప్రజలు వ్యతిరేకించేవారు. ఇప్పుడు నేషనలైజేషను కావాలనే రెండెన్సీ రాష్ట్ర ప్రజానీకములో వస్తోంది. ఇది ఇంకా త్వరగా రావాలంటే ఈ సర్వీసు కండిషన్సు, ప్రయాణీకుల సౌకర్యాలు, ఆదాయము ఎక్కువ రాబట్టడము వచ్చిన ఆదాయము సక్రమంగా వినియోగించడము మీద ఆధారపడి ఉంటుందని మనవి చేస్తున్నాను. ఇంక సి డబ్ల్యు డి విషయము తీసుకున్నప్పుడు ఒకటి చెప్పదలచుకున్నాను, మొత్తము ఆంధ్రప్రదేశ్‌లో షుగర్ ఫ్యాక్టరీ తరువాత పెద్దది తణుకులో ఉన్న ఆంధ్ర షుగర్ ఫాక్టరీ, ఇది రోజుకు 4800 టన్నులు క్రష్ చేస్తుంది, అక్కడికి 15 మైళ దూరములో పాలకల్లు కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ ఉంది. ఇది రోజుకు 1500 టన్నులు క్రష్ చేస్తుంది. దమ్మెన్ను—లంకలకోడేరు అనే రోడ్డు ద్వారా రోజూ 8 వేల టన్నుల్ని చెరకు కేరీ అవుతూ ఉంటుంది. ఈ రోడ్డు ఆర్. టి. సి. వారు చేసుకున్నారు. నాలుగు బస్సులు నడవవలసిన దానికి ఒకే ఒక బస్సు నడుపుతున్నారు. అది నా నియోజకవర్గంలో ఉంది.రోజూ అక్కడికి రైతులు, ప్రజలు వచ్చి నా దగ్గర గోలపెడుతూఉంటారు. అందుకోసము వేను చెప్పేదేమంటే మీరు ఆ రూటు తీసుకోవటం ఎందుకు? తీసుకుంటే సక్రమంగా నడపాలి. పాలకొల్లు షుగర్ ఫ్యాక్టరీకి వెళ్ళవలసిన రోడ్డు బాగు రోడ్డు అది పాలకొల్లు పూలపల్లి రోడ్డు. బాన్ చేసిన రోడ్డులో లారీలు నడవాలంటే రైతాంగం చాలా ఇబ్బందులపాలవుతోంది. ఈ రోడ్డు మీద లారీలు నడవడానికి 165 రూపాయలు ఫ్యాక్టరీ కడుతోంది. ఆ రకంగా ఫ్యాక్టరీ ఆక్కడ ఉంది. బాన్ చేసిన రోడ్డు ఉంది కదా అని ఫ్యాక్టరీ ఎత్తి వేయలేము కదా. అక్కడ 165 రూపాయలు స్పెషల్ ఫీజు కట్టాలి. అది ఎఫరిపీదపడుతోంది ఫ్యాక్టరీ కడుతోంది కాబట్టి అది వర్కర్ల మీద, షేరుహోల్డరు మీద, రైతు మీద

11.20 a.m.

పడుతోంది. అందుచేత షుగర్ ఫ్యాక్టరీలు ఉన్నచోట్ల ఈ బాన్ తీసివేసి సిమెంటు రోడ్లు వేయవలసిన అవసరం ఉంది. మొన్న పి. డబ్లు. డి. మినిష్టరుగారు నేను కాకరపర్రు వంతెన గురించి అడిగిన ప్రశ్నకు జవాబు చెపుతూ దీనికి రెండు పిలిచారు అన్నారు. ఆ వంతెన నిడదవోలు - నరసాపురము రోడ్డు మీద ఉంది. అది పెద్ద ట్రాఫిక్ రూటు, అది ఇప్పుడు కూలిపోయే ప్రమాదము ఉంది. ఈ రోజు నేను బడ్జెటు ఎలాటు మెంట్సు చూస్తే దాని విషయము లేదు. ఈ రకంగా రోడ్లు ఉంచకుండా మనము హైవేసు రోడ్లుగా బాగా మెయిన్ రెయిన్ చేయవలసిన అవసరము ఉందని మనవిచేస్తున్నాను. ఖాండసారి ఫ్యాక్టరీ వున్నచోట పర్చేస్ టాక్స్ వసూలు చేస్తున్నారు. చుట్టూ రోడ్లు డెవలప్ చేస్తాము అంటున్నారు. కాని, ఇప్పుడు ఒక్క నయాపైసా కూడ కేటాయించలేదు అక్కడ. పరుచేజ్ టాక్సు వసూలు చేస్తూ కూడా రోడ్లు బాగు చేయకుండా మన మంత్రి గారు ఎందుకు వూరుకున్నారు? దీని గురించి చెప్పవలసిందిగా కోరుతున్నాను.

మరొక విషయం. విశాఖ తరువాత పెద్ద పోర్టు కాకినాడ పోర్టు విశాఖ ఇంటర్ నేషనల్ పోర్టు. డిఫెన్స్ అవసరాల దృష్ట్యా సెంట్రల్ గవర్నమెంటు చేతిలో వుంది. తద్వారా భవిష్యత్తులో ఇంకా అభివృద్ధి చెందే అవకాశం వుంది. దాని తర్వాత, నేచురల్ రిసోర్సెస్ వున్నది కాకినాడ. దాని డెవలప్ మెంటు కొరకు ముమస్వామిగారు చాలా తక్కువ కేటాయించారు. కాకినాడ పోర్టు డెవలప్ చేయడం వలన అక్కడ ఫిషరీస్ చాలా డెవలప్ అవుతుంది దీనికి ఎక్కువ డబ్బు కేటాయించాలి కొన్నిచోట్ల ఫిషర్ మన్ వారిజనులకంటే కూడా బాక్వర్డ్ గా వున్నారు. షెడ్యూల్డు కాస్టు లిస్టులో వారిని చేర్చమని మనం అసెంబ్లి ద్వారా కేంద్రాన్ని కోరాము. కాని వారు దానిని ఆలోచించలేదు. ఫిషరు మన్ కాయ్స్‌కు ఎన్ని హాస్టల్స్ కట్టారు. అందువలన, నేను మరోసారి మనవి చేసేదేమంటే—యీ పోర్టు డెవలప్ మెంట్ యాక్టివిటీ కొరకు—రోడ్లు నిర్మాణం చేయడం ద్వారా కూడా యిక్కడ వుండే ఫిషరుమన్‌కు వుపయోగ పడుతుంది కాబట్టి—ఆ పని కూడా చేయవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు(నందిగామ):— అధ్యక్షా, ఈ రోజున పి.డబ్ల్యు.డి. ట్రాన్స్‌పోర్టు డిమాండ్సు ప్రవేశపెట్టారు. పి. డబ్ల్యు. డి. మినిస్టరుగారు గత మూడు సంవత్సరాలుగా ఆంధ్రదేశంలో రోడ్లు తీసుకుంటూనే వున్నారు అయితే, దీనికి కేటాయింపులు మాత్రం తొంభై తక్కువగా వున్నారు. నందిగామా-రామన్నపేట రోడ్డు తీసుకున్నాము; నందిగామా-పొక్కునూరు, చవిటికల్లు-వత్సవాయి రోడ్లు తీసుకున్నారు. అయితే, వీటికి యింకా ఎక్కువ నిధులు కేటాయించాలని మనవిచేస్తున్నాను. మీరు చేస్తున్న కృషికి అభినందిస్తున్నాను. అట్లాగే కేటాయింపులు కూడా ఎక్కువ చేయాలని కోరుతున్నాను.

ఇక ట్రాన్స్‌పోర్టు మినిస్టర్ గారు, మీరు రైతు కుటుంబం నుంచి వచ్చారు. మీరు మంత్రి కాగానే ఒక ప్రకటన చేశారు, ట్రాక్టర్సుకు గూడ్స్ వెహికిల్స్‌గా రిజిస్టరు చేసుకుంటే కాంట్రాక్టు వున్న పన్నులు రద్దు చేస్తామన్నారు. దీనికి ఆంధ్ర దేశంలోని రైతాంగమంతా హర్షించారు. ఫలానుయోగాత్రం వచ్చిన తరువాత

తమకు మేలు జరగబోతున్నదని ఆనందించారు. ఆయన ట్రాక్టరు పెట్టుకొని దున్నుకుంటే ఫర్వాలేదుగాని, ఎక్కడయినా అది కొంత దూరం పోవాలంటే, తన మిత్రుడికో, బంధువుకో యివ్వాలంటే యిప్పుడు చాలా యిబ్బందిగా వుంది. వ్యవసాయదారుడన్న తరువాత ఆ అవసరం వుంటుంది. ఈ భూసంస్కరణల చట్టం వచ్చిన తరువాత ఏ రైతుకు 20 ఎకరాలకు మించి వుండదు. ఇతర మిత్రులకో, బంధువులకో దున్నుకోడానికి పంపించాలంటే, ట్రాన్స్‌పోర్టువారు గూడ్స్ లగేజ్ క్యారేజ్ క్రింద తీసుకొని ఆ పన్ను వేస్తున్నారు. అందువలన, ట్రాక్టరు ఎక్కడికి పోయినప్పటికి దానిపై పన్ను లేకుండా చేయడానికి, రైతాంగానికి ఉపయోగం కలిగించడానికి, వెంటనే ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ గారు యీ చర్య తీసుకోవాలని నేను కోరుతున్నాను.

ఇకపోతే. ఎ.పి యస్.ఆర్.టి.సి. గురించి చాలామంది పెద్దలు చెప్పారు, నేను చెప్పాలన్నప్పుడు-ఎ. పి. యస్. ఆర్. టి. సి. గత మూడు సంవత్సరాలలో బ్రహ్మాండమైన ప్రగతిని సాధించిందని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. 1958 లో కార్పొరేషన్ ఏర్పడినప్పుడు 560 బస్సులు వుంటే, '74లో మూడు వేల బస్సులు మాత్రమే వుంటే యీనాడు 5100 బస్సులు కలిగి వుంది. బస్సులు పెంచడమే కాదు, '74లో రోజుకు 16 లక్షల మంది ప్రయాణీకులు ప్రయాణిస్తుంటే, యీ రోజున 27 లక్షల మంది ప్రయాణీకులు ప్రయాణిస్తున్నారు, పెద్దలు వెంకటరత్నంగారు యీ విషయం గమనించాలి, ఆదాయం చూస్తే –'74లో 16 లక్షలు మాత్రమే వుంటే యీ రోజున 29 లక్షల రూ. లు ఆదాయం తీసుకువచ్చి. భారతదేశంలో వున్న ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్స్ అన్నిటికంటే ఎంతో నైపుణ్యంగా, సమర్థవంతంగా, నీతి నిజాయితీతో మన కార్పొరేషన్ పని చేస్తున్నదని నేను మనవి జేస్తున్నాను. ఇంక కాపిటల్. '74లో 32 కోట్లు మాత్రమే వుంటే, ఈనాడు అది 67 కోట్లకు పెరిగింది. అదేకాదు '74లో రోజుకు 8 లక్షల 37 వేల కిలో మీటర్లు ప్రయాణిస్తుంటే, యీ రోజున 18 లక్షల 7 వేల కి మీ. రోజుకు ప్రయాణం చేయడం జరుగుతున్నది. సభ్యులందరూ కూడా అనుమతిస్తే, సహకారం యిస్తే యిది యింకా పెరగడానికి అవకాశం వుంది. ఇవాళ ఒక ప్రయాణీకుడు 5 కి.మీ. నడవకుండానే, ఆంధ్రదేశంలో ఏ మూలనుంచి అయినా సరే ప్రయాణం చేయగలిగిన కార్యక్రమం ఎ. పి. యస్. ఆర్. టి.సి. అందజేస్తుందని మనవి జేస్తున్నాను. ఆ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా ఆర్.టి.సి. అమలు జరుపుతుందని మనవి జేస్తున్నాను. ఇంక. నికరాదాయం 2 కోట్ల 70 లక్షలు వచ్చిందప్పటికి, మనం ఆన్ని వైపులనుంచి ఆలోచించినప్పుడు, యీ కార్పొరేషన్‌లో వున్న 48 వేల మంది కార్మికుల విషయంలో కార్పొరేషన్ ఏ నాడూ.....

శ్రీ పి. జనార్దనరెడ్డి:—ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్, ఆర్.టి.సి.లో మెంబరుగా వుంటూ ట్రాన్స్‌పోర్టు డిమాండుపై మాట్లాడడం ఎన్నడూ జరగలేదు. He represents R.T.C. He has got vested interests there. He cannot speak.

Sri C.V.K. Rao:— The hon. Member is not speaking the truth because whereas the hon. Minister states that there are 42,000 and

old employees. the hon. Member tells us that 48,000 are the employees. If an R.T.C. Member is posted with such information to deliberately mislead the House, what about the Government? It will be much worse.

Sri P. Govardhan Reddy (Mungode):— He has to withdraw, Sir. It is not parliamentary to speak against a member. I request that he would withdraw the words 'not speaking the truth' or you may expunge the words.

Sri C. V. K. Rao:— Is Mr. Govardhan Reddy uncontrollable, Sir ?

శ్రీ పి. గోవర్ధనరెడ్డి:—ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్. ఒక మెంబరు మాట్లాడుతున్నప్పుడు అతను అబద్ధాలు మాట్లాడుతున్నాడు, నిజాన్ని మాట్లాడడం లేదని అనడం అన్ పార్ల మెంటరీ అవుతుంది. He should withdraw those words.

Mr. Deputy Speaker:— I think there is nothing wrong in it.

(శ్రీ) వసంత నాగేశ్వరరావు :—నేను ఆర్. టి. సి. సాధించినదానితో తృప్తిపడడం లేదు, ఇంకా సాధించవలసినది వున్నదనే చెబుతున్నాను. ఎంప్లాయీస్ వెల్ ఫేర్ గురించి మాట్లాడుతున్నప్పుడు-81 మార్చి నాడు జరిగిన ఎగ్జిమెంటు క్రింద ఒక కోటి 80 లక్షలు యివ్వడానికి కార్పొరేషన్ నిర్ణయం తీసుకుంది. సామాన్యమైన కార్మికుడికి యింతకుముందు రూ. 240 దొరికితే, ఈనాడు దీనివలన రూ. 280 దొరికే అవకాశం ఏర్పడుతుంది. ఈ విధంగా ఎంప్లాయీస్‌కు సౌకర్యం కలిగించడానికి కార్పొరేషన్ ప్రయత్నాలు చేస్తున్నది. కార్పొరేషన్ కార్మికుల సౌకర్యార్థం 40 లక్షల రూపాయలతో ప్రబ్మాండమైన హాస్పటల్ కడుతున్నది. 40 లక్షల రూపాయలతో హడ్కో సహకారంతో కార్పొరేషన్ ప్రబ్మాండమైన గృహ వసతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. ఈ విధంగా ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. దినదినాభివృద్ధి చెందుతున్న సమయంలో నేను మంత్రి
11-30 a.m. గారికి కొన్ని విషయాలు మనవి చేస్తాను. ఫ్రాడ్ జరుగుతున్న కార్యక్రమాలకు సంబంధించి మనవి చేస్తున్నాను. పెనాల్టి విధించే కార్యక్రమం ట్రాన్స్‌పోర్టు అధికారులకు కాకుండా, ఎ.పి ఎస్.ఆర్.టి.సి. అధికారులకు యిచ్చినప్పుడు ఎక్కువగా ఫ్రాడ్ జరగకుండా చూసే అవకాశం వున్నది. కనుక దానిని ఆలోచించవలసిందని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. స్లాబ్ సిస్టమ్ ప్రకారం రేట్ చేస్తున్నారు. ప్రయాణం చేసినా చేయకపోయినా బస్‌కు డబ్బు కట్టవలెనని. ఆంధ్రదేశంలో అనేక పండుగలు, ప్రత్యేక వారాలు, తిథులు ఉన్న పరిస్థితిలో ఒక రోజున బస్సులు ఎక్కువ ప్రయాణం చేయవలసి వస్తుంది. ఒక రోజున తక్కువగా చేయవలసి వస్తుంది. స్లాబ్ సిస్టమ్ కాకుండా ప్రయాణం చేసిన మీటర్ను దృష్టిలో పెట్టుకొని టాక్స్ వేసినప్పుడు ఆర్. టి. సి. తన సామర్థ్యాన్ని చూపెట్టుకొనే అవకాశం వున్నది. ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. భారతదేశంలో ఆన్ని

ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్స్ కన్న అగ్రగణ్యంగా, శక్తివంతంగా, నైపుణ్యంగా ఉత్సాహంగా పని చేస్తున్నది. దీనికి ఈ రోజున ఉన్న పేరు ప్రఖ్యాతులు పెంచాలి అన్నప్పుడు సూచనలు కార్పొరేషన్ స్వీకరిస్తుంది. అమలు పరచడానికి ప్రయత్నం చేస్తున్నది తప్పితే యింకో దురుద్దేశ్యం ప్రజలకు ఉండాల్సిన అవసరం లేదు. రూ. 2 కోట్ల 70 లక్షలు నికరాదాయమే గాక 1970 లో రూ. 15 లక్షలు పాసెంజెర్స్ ఎమినిటీస్ కోసం ఖర్చు పెట్టగా ఈ రోజున కార్పొరేషన్ 400 లక్షల రూపాయలు ప్రయాణీకుల సౌకర్యార్థం ఖర్చు పెట్టి తాలూకా హెడ్ క్వార్టర్స్‌లో పంచాయతి సమితి హెడ్ క్వార్టర్స్‌లో బస్ స్టాండ్స్ కట్టడమే కాకుండా, హోటల్స్ కట్టడమే కాకుండా ప్రయాణికుల సౌకర్యార్థం అన్ని రకాలైన కార్యక్రమాలను చేపడుతోందని మనవి చేస్తున్నాను. టాక్స్ విషయంలోను స్లాబ్ సిస్టమ్ విషయంలోను రిలాక్స్ చేయాలని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. లక్ష్మణరావు :—అధ్యక్షా, పి.డబ్ల్యుడి. మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండ్‌ను సమర్థిస్తూ కొన్ని విషయాలు తెలియపరుస్తాను. మైనర్ పోర్ట్స్ గురించి కొన్ని విషయాలు చెప్పాలి. మన ప్రభుత్వానికిగాని మన మంత్రులకు గాని మైనర్ పోర్ట్స్ యొక్క యింపార్టెన్స్ ఈరోజు వరకు తెలియలేదని చెప్పాల్సి ఉంటుంది. ఈ మధ్య మంత్రిగారు మమ్ములను వార్తరన్ సైడ్ ఉన్నటువంటి పేరుపల్లి, పోరుబందరు మొదలైన ఆ రేవులను చూపించడానికి తీసుకువెళ్ళారు. అక్కడ ఒక్కొక్క జిల్లాలో 48 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి రెండు మైనర్ పోర్ట్స్ డెవలప్ చేశారు. ఆ విధంగా కంపేర్ చేసుకుంటే అసలు మనకు మైనర్ పోర్ట్స్‌లో ఉండే వ్యాపారం గాని పోర్ట్స్‌లో ఉండే పరిస్థితులు గాని ఈ రోజు వరకు అర్థం కాలేదని చెప్పాల్సి ఉంటుంది. మూడవ పంచవర్ష ప్రణాళికలో మచిలీపట్నం పోర్టు డెవలప్‌మెంట్ కోపం కోటి 80 లక్షల రూపాయలు రెకమెండ్ చేశారు. మూడవ పంచవర్ష ప్రణాళిక అయిపోయింది. నాలుగవ పంచవర్ష ప్రణాళికలో మొదలు పెట్టలేదు. 5వ పంచవర్ష పరిణాళికలో 50 లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు. స్లోవ్ వర్క్స్ కోసం 20 లక్షలు ఖర్చు పెట్టారు. 25 లక్షలు బోట్స్ కన్‌స్ట్రక్షన్‌కోసం, 10 లక్షలు గోడౌన్స్‌కు రోడ్సుకు ఖర్చు పెట్టారు. ఒక కోటి 85 లక్షల రూపాయలు మూడవ పంచవర్ష పరిణాళికలో ఖర్చు పెట్టాల్సి ఉంటే అది 5వ పంచవర్ష పరిణాళికలో దాని ఎస్టిమేషన్ మూడు కోట్ల రూపాయలకు చాటిపోయింది. లక్షా 50 వేల రూపాయలు ఖర్చుపెట్టి, ఫర్ దర్ గా ఖర్చు పెట్టాలంటే డబ్బు లేదని 15 లక్షలు ఖర్చు పెడుతూ మొసలికన్నీరు లాగా ఆర్థిక పరిస్థితి చూపిస్తే ఆ పోర్టు డెవలప్ చేయవలెనియా, లేక క్లోజ్ చేయవలెనియో అర్థం కాకుండా వున్నది. మేము బ్రతికి వుండగా ఆ పోర్టు డెవలప్‌మెంట్ చూడగలుగుతామా అనే ఆందోళన కలుగుతూ వున్నది. పోర్టు మినిస్టర్ గారు ఈ విషయంలో సంవత్సరానికి 50 లక్షల రూపాయలు కేటాయించినట్లయితే నాలుగు సంవత్సరాలలో డెవలప్ చేయడానికి అవకాశం ఉంటుంది. అయిదారువేలమంది దానిమీద ఆధారపడి ఉన్నారు. సెంట్రల్లీ లోకేటెడ్ పోర్టు అది. తెలంగాణ రాయలసీమ, గుంటూరు, కృష్ణా జిల్లాలకు సెంట్రల్లీ లోకేటెడ్ పోర్టు. చీమ్

ఎగుమతి దిగుమతులు చేసుకోడానికి అవకాశం వుంటుంది. అటువంటి పోర్టును నెగ్లెక్టు చేస్తున్నారంటే అర్థంలేని విషయమని మనవి చేస్తున్నాను. నార్తరన్ సైడ్ ఒక్క జిల్లాలో రూ. 4½ కోట్లు మైనరు పోర్టుకు ఖర్చు పెట్టారంటే మన ఆఫీసర్స్ నిద్రపోతున్నారో, మంత్రులు నిద్రపోతున్నారో ఏమి అనాలో అర్థం కావడం లేదు. సెంట్రల్ గవర్నమెంటునుంచి ఫండ్ తెచ్చుకోడానికి ప్రపోజల్స్ లేవు తెచ్చుకోడానికి మనకు యిన్ఫ్లుయన్స్ లేక వదిలిపెట్టాము. మంత్రిగారికి వారు స్వయంగా చూసిన తరువాత వారికి అవగాహన అయిందని మనవి చేస్తున్నాను. 1937 నుంచి 48 వరకు 8 పోర్టులు ఉండేవి పాలవెల్లిగారు చెప్పారు. భీమునిపట్టణం, కళింగపట్టణం, కాకినాడ, కృష్ణపట్టణం మచిలీపట్టణంవగైరా 8 పోర్టులు ఉంటే యివ్వాళ ఒక్క పోర్టు వర్క్ చేయడానికి కారణం ఏమంటే ప్రభుత్వం వారికి మైనర్ పోర్టులు డెవలప్ చేయాలనే దృష్టి లేకపోవడం వల్లనే ఈ పోర్టులు నుంచి రవాణా జరగడం లేదని చెప్పాల్సి ఉంటుంది. సైక్లోన్ వచ్చినప్పుడు రెండు కోట్ల రూపాయలు ఎక్కడో అక్కడ తీసుకువస్తున్నారు. మన ప్రభుత్వానికి డబ్బు లేదంటే వెంకటేశ్వరస్వామి దేవాలయంనుంచి ఒక కోటి రూపాయలు తీసుకువచ్చి ఖర్చు పెడితే తేలికగా జరగడానికి అవకాశం వున్నది. 10 లక్షల రూపాయలు డిస్ట్రిబ్యూషన్ కోసం ఒక మంత్రిని పెట్టుకోవడం కూడ అర్థంలేని పని చెప్పాల్సి ఉంటుంది.

ఆర్.అండ్ బి మినిష్టర్‌గారు ఒక చిన్న అన్యాయం చేశారు. రోడ్స్ అండ్ బిల్డింగ్స్ నుంచి 15 పర్సంట్ ఫిషరీస్ రోడ్స్ కోసం గ్రాంట్ యిస్తున్నారు. ఆ 15 పర్సంట్ ప్రతి జిల్లాకు యింత యివ్వాలని ఎలోకేషన్ చేశారు. మాకు జరిగిన నష్టం ఏమంటే ఆ జిల్లాలో యాలోకేషన్ చేసిన 15 పర్సంట్ ఫిషరీస్ రోడ్స్ ఒకే తాలూకాలో వేశారు. మిగతా తాలూకాలలో ఫిషర్‌మెన్ లేరనా? అక్కడ రోడ్స్ అక్కరలేదనా? ఫిషరీస్ రోడ్స్ వేయాల్సిన పని లేకనా? లేక ఒక తాలూకా తరువాత యింకో తాలూకా డెవలప్ చేద్దామనా? మాకు అర్థం కాలేదు. ఒక తాలూకాలో 15 పర్సంట్ ఖర్చు పెట్టడంతో విచారపడుతున్నాం. దానికి ప్రపోజల్స్ మిగతా తాలూకాల నుంచి ఉన్నాయి. కలెక్టర్లు రికమెండ్ చేశారు. దానిప్రకారం సర్దుబాటు చేయాలనిమీ ద్వారామంత్రిగారిని కోరుతున్నాను.

11-10 a.m. ఆర్. టి. సి. విషయం. మచిలీపట్నం నుంచి హైదరాబాదు ఒక సూపర్‌డీలక్స్ రోజు విడిచి రోజు నడుపుతున్నారు. అందులో 8 సీట్లు మచిలీపట్నంలోకాకుండా విజయవాడలో రిజర్వేషనుకు ఉంచుతున్నారు. మచిలీపట్నం నుంచి విజయవాడ నరకే రిజర్వేషను ఇస్తున్నారు. ఎక్కువమంది హైదరాబాదు వచ్చే వారు మచిలీపట్నంలో ఉన్నప్పటికీ 8 సీట్లు ఖాళీగా ఉంచి నరాసరి హైదరాబాదుకు బస్సు వస్తున్నది. ఇది కార్పొరేషనుకు నష్టం. మచిలీపట్నం ప్రయాణీకులు ఇబ్బందిపడుతున్నారు. ఈ బస్సువల్ల నష్టం వస్తున్నది. కనుక దీనిని తీసివేయాలని ఆలోచన ఉన్నట్లు తెలుస్తున్నది. విజయవాడనుంచి డైరెక్టు బస్సులు చాలా ఉన్నాయి కనుక 8 సీట్లు కూడా మచిలీపట్నంలోనే రిజర్వ్ చేయడానికి అవకాశం కల్పించాలని కోరుతూ నెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి :—అధ్యక్షా, ట్రాన్స్‌పోర్ట్ డిమాండు పై మాట్లాడాలంటే చాలా సిగ్గుచేటుగా ఉంది. ఎమర్జెన్సీలో ఏ డిపార్టుమెంటు చేయనిసేవ ఈ డిపార్టుమెంటు సంజయ్‌గాంధీ వంటి నోటెడ్ క్రిమినల్స్‌కు చేసింది. వారికిఎన్నో సౌకర్యాలు కల్పించింది. పబ్లిక్ అండర్ టేకింగ్స్ అనేవి సోషలిస్టు సమాజ వ్యవస్థకు పునాది వంటివి. పబ్లిక్ అండర్ టేకింగ్స్‌లో ముఖ్యమైనదైన ఆర్. టి. సి. సోషలిస్టు సిద్ధాంతాన్ని క్రుంగదీసే విధంగా ఈ కార్యక్రమం సాగించారని చెప్పవలసి ఉంది. సోషలిజంపేరుతో కాంగ్రెసు పార్టీ వారు ఓట్లు తెచ్చుకున్నారు. అధికారంలోనికి వచ్చిన తరువాత వ్యక్తి ఆరాధన పెరిగిపోయింది. మిత్రులు వెంకటరత్నంగారు చెప్పినట్లు, దేశంలోని అట్టడుగున ఉన్న ప్రజలు ఛేర్స్‌ద్వారా ఆర్. టి. సి. కి చెల్లించిన డబ్బు వారి సౌకర్యాలకు కాకుండా ఈ విధంగా ఖర్చు కావడం సిగ్గుచేటు వ్యవహారం. సంజయగాంధీ ఈ రాష్ట్రానికి వచ్చినప్పుడు మూడు వేల బస్సులను మూడు రోజులుగా ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఇందిరాగాంధీ మద్రాసు వచ్చినప్పుడు ఇక్కడ నుంచి ప్రజలను మద్రాసు తీసుకుపోవడం జరిగింది. పబ్లిక్ అండర్ టేకింగ్స్ ఈ విధంగా ఖర్చుచేస్తుంటే సోషలిస్టు సమాజం ఎట్లా వస్తుంది? భారతదేశ ప్రజలు గ్రహించి ఈ క్రిమినల్స్‌ను గద్దె నుంచి దించారు. ఎమర్జెన్సీని సిగ్గుచేటుగాను ఒక పీడకలగాను భావిస్తున్నారు. ఐనప్పటికి ఎ. పి. జడ్ —7899, ఎ. పి. జడ్.—8188 బస్సులలో ఇంకా ఎమర్జెన్సీవల్ల ప్రయోజనాలగురించి వ్రాయబడే ఉంది. ఎంత సిగ్గుచేటు? ప్రజాస్వామ్యంలో విశ్వాసంలేని ఈ మంత్రులు తక్షణం రాజీనామా చేయాలి. ఇంకా ఎమర్జెన్సీని పొగడడమా? కాంగ్రెసు పార్టీలోని సీనియర్ సభ్యులే ఇందిరాగాంధీ రాజీనామా చేయాలి, వర్కింగ్ కమిటీలో ఉండడానికి లేదు, సంజయగాంధీ మీదక్రిమినల్ చార్జి పెట్టాలని నినాదాలు చేస్తుంటే అక్కడ మంత్రులు ఎమర్జెన్సీవల్ల లాభాలు ప్రజలకు చెబుతూ ఉండడం సిగ్గుచేటు కాదా? ప్రయాణికులకు చేసిన సౌకర్యాలు ఏమైనా ఉన్నాయా అంటే లేనేలేవు పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ రిపోర్టు ప్రకారం ప్రయాణికుల సౌకర్యాలకై 80 లక్షలు ప్రభుత్వం యిస్తే అందులో 20 లక్షలు మాత్రమే ఖర్చు చేసి మిగతాది దుర్వినియోగం చేశారు. ఆపరేషన్స్ తీసుకుంటే ఒక్కొక్క బస్సుకు ఇద్దరు, 2.5, పని చేస్తున్నట్లు కమిటీ రిపోర్టులో ఉంది. అదికూడా డ్రైవర్లు, మెకానిక్లు కాదు. ఆఫీసు స్టాఫ్, ఎల్‌డిసి. యుడిసి. వంటి వైట కాలర్ స్టాఫ్. దీనివల్ల ఆర్.టిసి. ఓవర్ హెడ్ చార్జీలు పెరగడం, కార్పొరేషనుకు నష్టం రావడం జరుగుతుంది. వెంకటరత్నంగారు చెప్పినట్లు, యిది ఒక డేస్ ఆఫ్ కరప్షన్ ఐపోయింది. ఐదువేలమంది కళాసీలను వర్కర్లను ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజితో నిమిత్తం లేకుండా తీసుకోడం జరిగింది. ప్రమోషన్ల విషయంలో స్టోరు కీపర్లులో శాస్త్రి అనే ఆయన్ను డబ్బు తీసుకుని ప్రమోషను యిచ్చారు. స్టోర్సు అంటే బాగా లాభాలు వస్తాయి. ఎమర్జెన్సీ కాలంలో బాగా నడిచే కార్పొరేషను యీ విధంగా తయారైనదంటే దీనిని మంచి లైనులో పెట్టే ప్రయత్నం చేయాలి. లేకపోతే ప్రజలకు పబ్లిక్ అండర్ టేకింగ్స్ అంటేనే అవిశ్వాసం కలుగుతుంది. ఈ బ్రోచర్ ఎంత మంచి కాగితంపై మంచి గెటప్‌తో వేశారో చూడండి.

మిగతా డిపార్ట్‌మెంట్సు మామూలు కాగితంపై వేస్తే పీ రీ విధంగా డబ్బు వేస్ట్ చేస్తున్నారో చూడండి. 1974-75 సంవత్సరానికి 364 లక్షల లాభం వచ్చినట్లు చూపించారు. ఈ సంవత్సరం 515 లక్షలు చూపించారు. ఐతే అక్కడ ఒక చుక్క పెట్టి క్రింద ఒక ఎక్స్‌ప్లనేషను యిచ్చారు :

"This profit includes an expenditure of Rs. 49 lakhs towards increase in surcharge on vehicle tax and also Rs. 185 lakhs towards revised pay scales to be paid."

అంటే యిందులో 284 లక్షలు తీసివేయవలసి వుంటుంది. ఈ ఫిగర్సు యెంత డిఫెక్టివ్‌గా ఉన్నాయో చూడండి. ప్రాఫిట్ అన్నప్పుడు నెట్ ప్రాఫిట్ చూపాలి. అది పోగా రెండుకోట్ల చిల్లర లాభం వస్తుంది. ఈ సంవత్సరం బస్సులు యెక్కువ చేసినప్పటికి, యెయ్యి బస్సులు ఎక్కువగా నడిపినప్పటికి, గత సంవత్సరం 364 లక్షలు వస్తే యీ సంవత్సరం రెండు కోట్ల చిల్లర వస్తున్నది. ఎంత విచిత్రంగా వుందో చూడండి. దుబారా ఖర్చులు, రాజకీయ ఖర్చులు—క్రితం బడ్జెటు సమావేశంలో మనవి చేశాను. కాంగ్రెసుపార్టీ ఎన్నికలకోసం క్రొత్తగా జీపులు కొన్నారు. నంబర్లు తీసివేసి ఎన్నికల్లో తిప్పారు. ఈ సంగతి తెలిసిపోయింది. ఈ కార్పొరేషను సక్రమంగా జరగాలంటే నీతి నిజాయితి ఉన్నవారి చేతుల్లో ఉంచాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

11-50 a.m.

*శ్రీ జి. కోటయ్య (చీరాల) :—అధ్యక్షా. రవాణా శాఖ మంత్రిగారు, ప్రవేశపెట్టినటువంటి పద్దును బలపరుస్తూ నేను మాట్లాడుతున్నాను. భారతదేశంలోని రోడ్డు రవాణా సంస్థలలో మన రోడ్డు రవాణా సంస్థ నాల్గవ స్థానాన్ని ఆక్రమిస్తుంది. 68 కోట్ల రూపాయల పెట్టుబడితో 4,900 బస్సులు, 48,000 ఉద్యోగస్తులు రోజుకు 24,000 పాసెంజర్స్‌ని రాష్ట్రంయొక్క ఈ మూలనుంచి ఆ మూలకు చేరవేస్తూ 27 లక్షల రూపాయలు ఆర్థిక వనరులు సంపాదిస్తూ ఉంది. రాష్ట్రంలో దాదాపు రాష్ట్రీ వైశాల్యంలో నూటికి 80 వంతులు ఈ ఆర్. టి. సి. బస్సులు ఆక్రమించుకొని ఉన్నాయి. విశాఖపట్టణం జిల్లాలో కొంత భాగము, నెల్లూరు ప్రకాశము జిల్లాలలో కొంత భాగము శ్రీకాకుళము జిల్లా తప్ప మిగిలిన రాష్ట్రం అంతా రోడ్డువెంట మన ఆర్. టి. సి. బస్సులు పరుగెడుతూ ఉన్నాయి. కాని ఈ 68 కోట్ల రూపాయలు పెట్టుబడితో సంపాదించిన లాభం ఏమిటని మనం జమాఖర్చులు వేసుకుంటే అంత ఉత్సాహకరంగా లేదు. 2 కోట్ల 88 లక్షల రూపాయలు లాభం కనిపిస్తూ ఉంది. ఈ 68 కోట్ల రూపాయలు మనం బ్యాంకులో వేసినట్లయితే 10 శాతము వడ్డి చొప్పున సాలుకి 7 కోట్ల రూపాయలు వడ్డి వస్తుంది. అయితే ఒక విధమైనటువంటి తృప్తి ఉంది. 42 వేల మంది ఉద్యోగస్తులు బ్రతుకుతూ ఉన్నారు. వారిమీద ఆధారపడిన కుటుంబాలు కూడా బ్రతుకుతున్నాయే అనే మీమాంస ఇక్కడ ఉన్నది. అందుచేత మరి బాళ్లను సవరించి ఉమించవలసి వస్తుంది. లేకపోతే ఈ ఆర్. టి. సి. వారిని ఉమించవల్సిన అవసరం లేదు. 68 కోట్ల రూపాయల పెట్టుబడితో 2 కోట్ల 84 లక్షల రూపాయల లాభము చాల తక్కువ లాభము ఏ ప్రయివేటు బస్సు ఓనరు అయినా వ్యాపారం చేస్తే వారు ఒక బస్సు మీద కొన్ని వేల రూపాయలు

సంపాదిస్తారు. ట్విన్ సిటీస్ మీద ఒక కోటి 57 లక్షల రూపాయలు నష్టము వస్తూ ఉంది. గ్రామాలలోనూ, జిల్లాలలోనూ ఉన్నటువంటి ప్రజలు ఇచ్చిన డబ్బును తీసుకు వచ్చి సిటీలో పెట్టి ఇక్కడ నష్టము తెస్తున్నారు. మంచిదే. ఎందువల్ల అంటే సిటీ సర్వీస్ ఎప్పుడూ నష్టములోనే ఉంటుంది. మరి గ్రామాలనుండి తెచ్చే దానికి ప్రత్యామ్నాయంగా గ్రామాలలో గాని, జిల్లాలలో గాని ఉన్నటువంటి పాసెంజర్స్‌కి మనం కలగజేస్తూ ఉన్న సౌకర్యాలు ఏమిటి? చాల గ్రామాలకు ఫెయిర్ వెదర్ రూట్స్ లేవు. మెయిన్ రోడ్డునుండి గ్రామాలలోనికి వెళ్లాలి అంటే, గ్రామాలలో ఉన్న ప్రజలను తీసుకు వచ్చి మెయిన్ రోడ్డుకి అందించాలి అంటే అటువంటి సౌకర్యాలు లేవు. ఇది మంత్రిగారు నోటు చేసుకోవాలి.

ఇంత పెద్ద సంస్థ ఉంది. మన హైదరాబాదు చుట్టూ అనేకమైన పరిశ్రమలు ఉన్నాయి. కాని బస్సులకు కావలసిన స్పేర్ పార్ట్స్ 7 కోట్ల 82 లక్షల రూపాయల ఖరీదు గల స్పేరు పార్టులు లోకలుగా ఒక కోటి 60 లక్షలు మాత్రమే ఒక కోటి 60 లక్షల విలువగలిగినవే ఉన్నాయి. నాకు తెలిసిన ఇన్‌ఫర్మేషన్ పబ్లిక్ అండర్ టేకింగ్సు కమిటీ మెంబరుగా నాకు తెలిసింది ఏమిటంటే స్పేర్ పార్టులు చాల భాగము అనగా 60 శాతము ఇతర చోట్ల నుండి తెప్పిస్తూఉన్నారు. అది ఇక్కడ ఉన్న మాతృ సంస్థకి అనుబంధ ఇండస్ట్రీగా పెట్టి వాటిని పోషించాలి. కావలసిన స్పేరు పార్టులు చెప్పి తయారు చేయించుకోవచ్చు. అనేక మంది నిరుద్యోగులకు ఉద్యోగము కూడా కల్పించవచ్చు. తరువాత ఫ్లైయింగు స్క్వాడు తెలంగాణా మొత్తకి 9 జిల్లాలకు ఒకటే ఉంది. తెలంగాణా జిల్లాలో బస్సులు చాల ఫ్రాడ్. అంతా కుంభకోణం. ఇది అయోమయం కంపెనీ. అసలు డబ్బు ఎక్కడికి పోతుందో ఏమిటో కండక్టరు ఎంత డబ్బు జేబులో వేసుకుంటాడో టిక్కెట్లు ఎన్ని కోస్తాడో తెలియదు. ఒకటే ఫ్లయింగు స్క్వాడు ఉంది. అందు చేత కనీసం రెండు ఫ్లయింగు స్క్వాడ్స్ అయినా పెట్టాలి. అదీగాక సిటీలో పాసెంజర్స్‌కి ఆఫీసు అవర్స్‌లో గాని స్కూల్స్ అవర్స్‌లో గాని విపరీతమైన రష్షు. బస్సు ఎక్కాలి అంటే వీలు లేదు. ఈ అధికారులు ఉన్నారే వీరు కార్లలో బ్రహ్మని తారు రోడ్డుల మీద సిమెంటు రోడ్డుల మీద జారిపోతూ ఉంటారు. వీళ్ల యొక్క బాధలు వాళ్లకి తెలియదు. వాళ్లని సిటీ బస్సులలో ట్రావెల్ చేయ మనండి. నేను తీసుకు వెడతాను వానుమయ్య గారిని నాతో రమ్మనండి. మనిషి పుట్టిగా ఉన్నప్పటికీ బస్సు ఎక్కడం అయిన తరం కాదు. అటువంటి పరిస్థితి ఉన్నది. పాసింజర్స్‌కి సైడు స్క్రీన్సు లేవు. మండు వేసవి రోజులలో స్క్రీన్సు లేని బస్సులు సూపర్ ఎక్స్‌ప్రెస్‌లు నడుపుతూ ఉన్నారు. పాసెంజర్స్‌కి ఎండ తగలకుండా స్క్రీనులు ఏర్పాటు చేయాలి. వాటర్ ఫెసిలిటీస్ ఏర్పాటు చేయాలి. ఇక్కడ లోకల్‌గా ఉన్నటువంటి ప్రయాణీకుల ఇబ్బందులు ఏమిటో తెలియజేస్తూ నేను ఒక గేయము వ్రాశాను. దయచేసి పర్మిషన్ ఇవ్వండి.

భాగ్యనగరు బస్సులలో
పలు బాధలు మాకెప్పుడు
చెప్పనలవి కాదు—మా
యిక్కట్లను యీ సభలో
బడికి పోవు విద్యార్థులు
యల్.డి. సి; యు. డి. సి.
ఆఫీసరు, ఆఫీసరు
గడియారం చూచుకొని
గబ గబ పోవాలి.
బస్సు స్టాండుకెళ్లి వారు
క్యూలోపల నిలుచుంటే
బస్సు వచ్చి ఆగినపుడు
త్రొక్కుకొంటు
త్రొక్కుకొంటు
మోచేతుల పోటులతో
మోకాటి తోపులతో
బస్సు ఎక్క ప్రయత్నిస్తే
తురుమంటు బస్సు
బ్రున వరుగెత్తిపోవు
బస్సు ఎక్క ప్రయత్నంలో
చెప్పరాని కష్టాలు
పరమేశునికైన వద్దు
బస్సు ఎక్కినపుడు పాట్లు
పాఠశాల వదిలినపుడు
ఆఫీసులో విడిచినపుడు
బస్సు స్టాండులో రోజూ
తొక్కిసలాటలు
ఎప్పటివలె మామూలే
ఆఫీసులో పనిజేసి
బస్సుకొరకు స్టాండుకొచ్చి
తొక్కిసలాటల్లో
బస్సు ఎక్కలేని మహిళ
అచ్చటనే నిలిచిపోతె
యింటివద్ద పసిపాప
తల్లికొరకు అల్లాడుము
పాలకొరకు ఏడిస్తే
ఎవ్వరికీ పాపం

ఆర్.టి.సి. వారిది కాదా ?
ఆఫీసుకు వెళ్లునపుడు
ఆఫీసులు విడిచినపుడు
బడికిపోవు వేళలందు
బడి విడిచిన సమయమందు
అదనపు బస్సులు నడిపి
ప్రజలకు సౌఖ్యం గూర్చి
ఆర్ టి.సి అధికారులు
మా మన్ననలు పొందాలి
ప్రయాణీకుల పట్ల
మర్యాదగ ప్రవర్తింప
కండక్టర్లకు పాఠాలో
ఖచ్చితముగ నేర్పాలి
డబ్బు యిచ్చి పోషించే
ప్రయాణీకుల పట్ల
మంచి మర్యాదగ
కండక్టరులుండాలి.
బస్సు నడుపు డ్రైవరెపుడు
స్టాప్ బోర్డు ఉన్న చోట
తప్పక బస్సును ఆపి
ప్రజలను ఎక్కించాలి
స్టాపు దాటి ముందుకెళ్లి
బస్సు నచట ఆపుజేసి
బస్సు ఎక్కు ప్రజలంతా
పరుగెత్తుకు వస్తుంటె
ఱైరుమంటు బస్సు నడిపి
ప్రజలను హింసించరాదు.
అధికారుల బ్రతలలో
యీ సలహాలుంచుకొని
బస్సులను నడపండి
మా మన్ననలు పొందండి.

ఆర్.టి.సి. పద్దు నేను బలపరుస్తున్నాను.

(శ్రీ) పి. గోవర్ధనరెడ్డి :—అధ్యక్షా, ఈ ట్రాన్స్‌పోర్టు పద్దును, పి. డబ్లు. డి. పద్దును, రేవుల శాఖ పద్దును నేను బలపరుస్తున్నాను. ముఖ్యంగా ఆ శాఖలకు సంబంధించిన మంత్రులను వాళ్లయొక్క అధికార బృందాలను కూడా అభినందించక తప్పదు ఎందుకంటే ముఖ్యంగా ఈ రోడ్డు ట్రాన్స్‌పోర్టు బడ్జెటు 1973-74 నుంచి 1977-78 బడ్జెట్ వరకు చూసినట్లయితే ఎంతో బాగా అభివృద్ధి చెందింది. మైలేజిలో కూడా బాగా అభివృద్ధి చెందింది. 21, 880 కిలో మీటర్లు రోడ్డును

మెయిన్‌టెయిన్ చేయడానికి 73-74 లో 5 కోట్ల 92 లక్షలు మాత్రమే ఖర్చు పెడితే ఈ రోజు 28,766 కిలోమీటర్లు మెయిన్‌టెయిన్ చేయడానికి 14 కోట్ల రూపాయలు ఈ సంవత్సరం బడ్జెటులో ఎలాట్ చేసినారు. ముఖ్యంగా మినిష్టరు గారిని అధికారులను కూడా అభినందిస్తున్నాను. కాని ఆల్ ఇండియా నారమ్స్ ప్రకారం చూస్తె 25 కోట్ల రూపాయలు అవసరం ఉంటాయి, కాబట్టి ఈ రోడ్స్‌కి బడ్జెటులో ఇంకా తక్కువనే ఇచ్చినారని నేను చెప్పక తప్పదు. ఎందు కంటే ఏ దేశంలో అభివృద్ధి జాగుపడాలి అన్నా ఆ దేశంలో ఉన్నటువంటి రైతులు, గ్రామాలలో ఉన్న రైతులంతా పంటలు పండించి మార్కెటుకు తీసుకు వచ్చి బాగా మంచి ధరను సంపాదించాలి అంటే ఆ ప్రాంతంలో రోడ్డులు మాత్రం చాల బాగుండాలి. అప్పుడే రైతులకు మంచి ధరలు అందుబాటులో ఉంటాయి. ఈ దేశంలో ఆర్థిక ప్రగతి బాగా ముందుకు పోవడానికి అవకాశం ఉంటుంది. రోడ్డుల అభివృద్ధికొరకు ఇంకా ఎక్కువ డబ్బును కేటాయించాలి. అంతేకాదు పంచాయతీరాజ్ వ్యవస్థలో భూమికి కాంపెన్‌సేషన్ లేకుండా ఎన్నో రోడ్డులు గ్రామాలలో వేసినారు. తరువాత కల్వర్టస్ కట్టినారు. మరుమ్ రోడ్డులు కూడా వేసినారు. కొన్నిచోట్ల కంకర రోడ్డులు వేశారు. ఇంటీరియర్ గ్రామా లకు వెళ్లే రోడ్డులు అన్నీ పంచాయతీరాజ్ వ్యవస్థనుంచి ఇంకా ఎక్కువ సంఖ్యలో పి. డిబ్లు. డి. శాఖవారు తీసుకోవాలి అని నేను ముఖ్యంగా మంత్రిగారిని కోరు తున్నాను. నాల్గవ ప్రణాళికలో రోడ్లకు 10 కోట్ల 80 లక్షలు ఖర్చు పెట్టారు. అయి దవ ప్రణాళికలో 29 కోట్ల 26 లక్షలు ఖర్చు పెడుతున్నారు. చీఫ్ ఇంజనీరుగారు, వారి స్టాఫ్ సక్రమంగా, సమర్థవంతంగా నిర్వహిస్తున్నందుకువారిని, వారికి అన్ని విధాలా సహకారానిస్తున్న మంత్రిగారిని అభినందిస్తున్నాను. ట్రాన్స్‌పోర్టుకు వస్తున్న ఇన్‌కమ్‌ను పి.డబ్లియు.డి.కి డైవర్ట్ చేసి రోడ్లు అభివృద్ధి పరచాలని కోరుతున్నాను.

ఇక ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటుకు సంబంధించి వారికి 81 కోట్ల 88 లక్షల ఆదాయం పన్నుల రూపంగా వస్తుంటే ఖర్చు 7 కోట్ల 77 లక్షలు మాత్రమే వున్నది. ఈ డిపార్టుమెంటులో వున్న లంచగొండితనాన్ని రూపుమాపితే ఇంకా ఎక్కువ ఆదాయం రావడానికి అవకాశం వుంది. ట్రాక్టర్లపై పన్ను తీసివేసినందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. తన ఫారమ్‌నే కాకుండా మిత్రుల ఫారమ్స్‌ను కూడ దున్నటానికి, ఇతర విధంగా ఎగ్రికల్చరల్ పర్పసెస్‌కు ఉపయోగించినా టాక్స్ పడకుండా చూడాలని కోరుతున్నాను. ఆర్.టి.సి.ని అభివందించకతప్పదు. ఈనాడు ట్రయిన్ ప్రయాణం కంటే బస్సు ప్రయాణం సులభం అయింది. రాత్రి ప్రయాణము చేసి పగలు పనులు చూసుకొని తిరిగి పట్టణానికి చేరే నైట్ సర్వీసులు ప్రవేశపెట్టారు. ఆర్.టి.సి. కాడి బిల్డింగ్ యూనిట్, రిపేరింగ్ యూనిట్, వైర్స్, రీ లేడింగ్ వీటివల్ల కూడా చాలా ప్రయోజనం కలిగి లాభం పొందుతున్నందుకు కూడా అభినందనలు తెలియచేస్తున్నాము. ప్రతి డిపోలో చాలా పాత బస్సులు వదులుతున్నారు. ఇటువంటి విషయాలలో ఆర్.టి.సి. ఎక్కువ శ్రద్ధ వహించడం లేదు.

పాత బస్సుల స్థానంలో కొత్త బస్సులను వేయాలని కోరుతున్నాను. ఇక్క ప్యాసెంజర్ల ఎమినిటీస్‌కు చాలా తక్కువ ఖర్చు పెడుతున్నారు. నా నియోజకవర్గంలో మూడు నాలుగు రూట్స్ వున్నాయి. ఎక్కడా ప్రయాణికులకు కనీసం షెడ్స్ కూడా ఏర్పాటు చేయలేదు ప్రయాణికులు ఎండాకాలంలో, వానాకాలంలో చాలా ఇబ్బందులు పడుతున్నారు కనుక షెడ్స్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. మన సభ్యులలో ఒక అలవాటు వుంది పొలిటిక్స్‌ను దృష్టిలో పెట్టుకుని మాట్లాడుతూవుంటారు. మనలను మనమే తిట్టుకుంటూ మాట్లాడుతాము ఆర్.టి.సి. చైర్మన్‌ను నాన్ అఫిషియల్‌ను వేస్తె ఆయన ఇది చేస్తున్నాడు, అవి చేస్తున్నాడు, ఆయన కరప్టు అని వెంకటరత్నంగారు చెప్పారు. ఈ రకంగా అయితే మన నాన్ అఫిషియల్స్‌ను మనమే నీచ పరుచుకుంటున్నట్లుఅవుతుంది.

A. Sriramulu :—Yesterday, our entire charge was against an Official Chairman. Let not Mr. Govardhana Reddy forget about it. We are not making any distinction between the official and the non-official. where bad things are done, we are not sparing anybody.

Sri P. Govardhana Reddy :—But you are always looking only to non-official Chairmen just to take political prejudice. ఇక, జనరల్ మేనేజర్ పోస్టు వుంది. ఆర్.టి.సి.లో సమర్థవంతంగా పని చేసే యువకులు ఎంతోమంది వున్నారు. అటువంటివారికి ప్రమోషన్ ఇచ్చే బదులు ఎవరినో బయట ఐ.ఎ.ఎస్. వారినో ఐ.పి.ఎస్. వారినో తీసుకువచ్చి జనరల్ మేనేజరుగా వేస్తున్నారు. అందువల్ల అందులో పనిచేసేవారికి నిరాశ కలుగుతున్నది. కనుక ఆర్.టి.సి.లో పనిచేసేవారికి జనరల్ మేనేజర్ పోస్టు ఇస్తే బాగుంటుంది. బోర్డులో అఫిషియల్స్, నాన్ అఫిషియల్స్ వుండటం అవసరం. ఆర్.టి.సి.ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నందుకు మంత్రిగారిని, చైర్మన్‌గారిని అధికారులను అభినందిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ సి.వి.కె. రావు :—అధ్యక్షా, ఇప్పుడు గోవర్ధన రెడ్డిగారు మాట్లాడుతూ నాన్ అఫిషియల్ చైర్మన్‌పై నాన్ అఫిషియల్స్ విమర్శించడం గురించి మాట్లాడారు. అటువంటి దృక్పథం అటువైపు వున్నవారికి వున్నదేమో కాని ఇటువైపు వున్నవారి ఉద్దేశం సమర్థులను బలపరచడం, అసమర్థులను అనిపీతిపరులను విమర్శించడం. ఈ విషయాన్ని గోవర్ధనరెడ్డిగారు గ్రహించాలని కోరుతున్నాము. ఒక మనిషికి ఒక పని అప్పగించినప్పుడు ఆ పనిని అయన సమర్థతతో చేశాడా లేదా అనేది చూడాలి. ఒక వేళ ఒక ఆఫీసరు తప్పు చేస్తే దిద్దటానికి మినిసరి వుంది. నాన్ అఫిషియల్ తప్పు చేసి పొలిటికల్ అంత్రెజ్లా క్రింద దాక్కోటానికి వీలుంది. ఒక అఫిషియల్ సరిగా పని చేయకపోతే బాధ్యత మంత్రిగారిపై వుంటుంది. ఇందిరాగాంధిగారి పుణ్యమా అని అనేకమందికి మంత్రి అరిగింది. ఇక్కడ ఈ ఆరు సంవత్సరాలలో అనేక రిపోర్ట్స్ పెట్టారు. తప్పుడు రిపోర్టులు పెట్టారు డిపార్టుమెంటులు తయారుచేసినవని చెప్పి తప్పుకోవచ్చు.

మంత్రులు అసమర్థులుగా వుంటే డిపార్టుమెంటు అసమర్థంగా వుంటుంది. పోర్ట్స్ చాలా ఉపయోగమైనవి. బ్రిటిష్ వారు ఈ దేశానికి రావటానికి పోర్ట్స్ కేంద్రం అయినవి. కాంగ్రెసువారి సంపాదనకు ఏది కేంద్రమో చెప్పలేముకాని

12.10 p.m. వారు దేశం నుండి పారిపోటానికి కేంద్రం కావచ్చు. పోర్ట్సు కు సంబంధించి నాలుగు పేజీల డిమాండు పెట్టారు, ఎందుచేత మంత్రిగారు ఊరుకున్నారు? మంత్రిగారు మంచివారు, నాకు తెలుసు, సర్టిఫికెట్ యివ్వక తప్పదు. బహుశ: కేబినెట్‌లో సెకండు సిటిజను క్రింద అయిపోయినారేమో. లేకపోతేఆ యన మాటను డిపార్టుమెంటు లెక్కచేయటంలేదు. పోర్టు డిపార్టుమెంటు చాలా తెలివైన డిపార్టుమెంటు. నాలుగుపేజీలలో సోది అంతా ఎంత ఖర్చు పెట్టామని చెప్పడం తప్ప ఏ విధంగా ఖర్చు పెట్టాం, పని ఎట్లా జరిగింది అనేది చెప్ప లేదు, దురదృష్టవశాత్తు ప్రధానమైనటువంటి పోర్టు డిపార్టుమెంటు కాకినాడలో వుంది. ఆ డిపార్టుమెంటు పని చేసేతీరు సిగ్గుచేటుగా వుంది. ఏ వుద్యోగికి అయినా అందులో సదుపాయం లేదు, సామర్థ్యం చూపించడానికి అవకాశం లేదనుకున్నప్పుడు ఆయనను విశాలమైనటువంటి డిపార్టుమెంటుకు పంపించాలి. అందుకు మంత్రిగారు సహాయం మంచిది. పోర్టు వ్యవహారం సిగ్గుచేటుగా వుంది. డబ్బు దుర్వినియోగం అవుతున్నది, అడ్వయిజరీ కమిటీలు వున్నప్పటికి, ఏదో ఆ నిమిషం వ్యవహారం చూడడం తప్ప సక్రమమైన అదుపు లేదు, సభ్యుల సలహాలు తీసుకోవడం లేదు, వర్కింగు గ్రూప్ ఆన్ పోర్ట్సు పైన వుండి సూచనలు చేసింది. ఏ సూచనలు ఆమోదించలేదు, కొన్నిసూచనలు చేసింది ఆ ప్రకారం కాకినాడ సెంట్రల్ సెక్టరులో, స్టేటు సెక్టరులో బందరును పడవేశామన్నారు. ఇది వాటికి డబ్బు లేదు, పాసిటి ఆఫ్ ఫండ్సు అన్నారు, వేళాకోళం అయిపోయింది ఉన్న ఫండ్సు ఏ విధంగా నిర్వహించారు అనే వివరాలు లేవు గాని పాసిటి ఆఫ్ ఫండ్సు అంటారు, పోర్టుస డిపార్టుమెంటు స్క్రాప్ ఆఫ్ పేపరు తప్ప ఏమి లేదు. కాకినాడ పోర్టు నుండి నాల్గవ ప్లాను పీరయడులో సుమారు 88 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. 88 కోట్ల ఆదాయం సంపాదించిన ప్రధానమైనటువంటి పోర్టు, వ్యవహారం, అభివృద్ధి సిగ్గుచేటుగా ఉందని చెప్పాలి. మంత్రిగారి దృష్టిని కేంద్రీకరించవలసింది ఏమంటే సముద్ర వ్యాపారము కూడుకున్న విషయం గనుక్కొని దానిని అభివృద్ధి చేయవలసి వుంటుంది డిపార్టుమెంటులో స్టాఫ్ సరిపోకపోతే యింక్రీజు చేయాలి. ఈనాడు అక్కడ తగినటువంటి ఉత్సాహం పట్టుదల లేదని డైరెక్టరు, పోర్టు ఆఫీసరు అనుకుంటే వారిని అక్కడినుండి తీసి ఉత్సాహం ఉన్నచోట చేయండి. విడ్డూరమైనటువంటి రాష్ట్రప్రభుత్వం. యీ ప్రభుత్వానికి ఎక్కడ ఏది ఉపయుక్తమో తెలియడం లేదు. ఇక రెవిన్యూ రియలైజేషను చూస్తే, సుమారు 5 లక్షల ట్రాఫిక్ హ్యాండిల్ చేసిన మీదట 69—70 16 న్నర లక్షల ఆదాయం వచ్చింది. అయిదు బావు లక్షల ట్రాఫిక్ హ్యాండిల్ చేసినపుడు 15 లక్షల పైన వచ్చింది. ఎలా వచ్చింది? ఆ లెక్కలు ఏమిటి? ఎక్కువ ట్రాఫిక్ హ్యాండిల్ చేసినపుడు తక్కువ ఆదాయం వచ్చింది, తక్కువ ట్రాఫిక్ హ్యాండిల్ చేసినపుడు ఎక్కువ ఆదాయం ఎలా వచ్చింది అనే దానికి ఎక్స్‌ప్లనేషన్ ఉండాలి మధ్యన తీసివేశారా? ఈ ప్లాను, 76—77 లో ఆరున్నర లక్షల టాఫ్రిక్ హ్యాండిల్ చేసినప్పుడు 29

లక్షల పైన వచ్చింది. వ్యాల్యూ ఆఫ్ ఎక్స్‌పోర్టు చూస్తే: 74—75లో 46 ఆదాయం వచ్చింది. 76—77లో మాత్రం 82 కోట్లు వచ్చింది. కాకినాడ పోర్టు యింత అభ్యుదయకరమైనటువంటిది అయినప్పటికి ఎందుకు శ్రద్ధ వహించడం లేదు రోడ్డు మీద మాట్లాడటానికి పైసం దు. హనుమయ్యగారి డిపార్టుమెంటు వుంది. సంజయ్యగాంధి వచ్చినప్పుడు మీటింగులకు మనుష్యులను తీసుకురావడానికి బస్సు లను పంపించారు. దురదృష్టవశాత్తు ఆయన పోయాడు, ఇప్పుడైనా గుణపాఠం నేర్చుకొని ఆ డిపార్టుమెంటును అభివృద్ధి చేయడానికి పూనుకోవాలి. ఆర్ టి. సి. ఆయన జమిందారి క్రింద వున్నట్లు వుంది, ఇక రోడ్డు విషయం. పి. డబ్ల్యూ. డి. అంటే పబ్లిక్ ఎనిమి నంబరు వన్ అని రాజాజిగారు అన్నారు, కాంట్రాక్టరుకు గురువు. యీ రాజ్యం కా.టాక్టర్ను చేతిలో వుంది సమర్థవంతులైనటువంటి యింజినీర్సు రాణించలేరు, కాంట్రాక్టర్సు రికమండేషన్స్ వున్న యింజనీర్సు రాణిస్తారు. ఇక్కడ రిపోర్టు సరిగా లేదు, లిస్టు ఆఫ్ యింపార్టెంటు ప్లాను వర్క్సయిన్ ప్రొగ్రెస్ అని సుమారు 82 చూపించారు, పోయిన సంవత్సరమువి లెక్క వేసుకున్నారా? ఎన్ని పోయిన సంవత్సరమువి పూర్తి చేయ కపోయిరో ఆ వివరాలు లేవు. యీ డిపార్టుమెంటు సమర్థవంతగా పని చేయాలి. ఆర్. టి. సి. పోర్టును ఆదాయం సంపాదించేవి, వాటిలోవున్న లోపాలను సరిచేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

(శ్రీ) వై. వెంకటరావు:— అధ్యక్షా, ఈ రోజు ప్రవేశపెట్టిన పద్దులను బలపరుస్తూ కొన్ని విషయాలు మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తాను. కొంత మంది గౌరవ సభ్యులు ప్ర తిని సాధించలేదన్నారు, ప్రగతి తప్పనిసరిగా సాధించ బడింది, అయితే సాధించవ సినంత సాధించలేదనే క్రిటిసిజంకు తావు వుంది, ఎంత చేసినా, ఆర్.టి.సి., పి.డబ్ల్యు.డి. రోడ్స్ అండ్ బిల్డింగ్సు డిపార్టుమెంట్సు ఏమీ చేయలేదని చెప్పడం సబబుగా లేదని మనవి చేస్తున్నాను.

(శ్రీ) సి వి.కె. రావు:— మీరు తాళం వేస్తూ వుండండి.

(శ్రీ) వై. వెంకటరావు:— నేను అంకెలతో చెబుతున్నాను, ఎట్రాండంగా మాడ్లాడడం లేదు, రోడ్సు ఆన్ ప్రొడక్టివ్ అని చాలా మీగర్ గా ఎలాట్‌మెంటు యిస్తున్నారు, ఆదనంగా కేటాయింపులు చేస్తే తప్ప లాభం లేదు. యిప్పుడు యిచ్చిన కేటాయింపు చాలదు. రూరల్ ఎకనమీ బిల్డప్ చేయాలంటే ముఖ్యంగా రోడ్సుకు ప్రాధాన్యత యివ్వాలి. రైతు దున్ని పండిస్తున్నాడు, మారుమూల గ్రామాల నుండి ధాన్యాన్ని మార్కెటుకు తీసుకురావాలంటే రోడ్డు సౌకర్యాలు లేవు, అందుకని రైతు అమ్ముకోలేని దౌర్భాగ్యమైన పరిస్థితులలో వున్నాడు, రోడ్డు సౌకర్యం లేక బండ్లమీద తీసుకుపోవాలంటే ఒక రూపాయకు బదులు ఐస్తాకు నాలుగురూపాయలు యిచ్చుకోవలసి వస్తున్నది. అప్పుడుగాని మార్కెటుకు చేరని పరిస్థితి వుంది. వర్షం కురిస్తే అసలు అమ్ముకోలేని పరిస్థితి వుంది. రోడ్డు సౌకర్యాలు కల్పిస్తే గ్రామ సీమలలో ఆర్థికాభివృద్ధి తీసుకురావటానికి వీలుంటుంది. ఉన్న రోడ్సు సరిగా లేవు. ఆర్.టి.సి. లో బస్సు పైర్ల పేర్ అండ్ వేర్ మీద ఎక్కువగా ఖర్చు పెట్టడం జరుగుతున్నది. రైతుల నుండి షుగర్ సెస్ వసూలు చేస్తున్నారు. రోడ్సు కొరకు ఎంత యిస్తున్నారనేది చూస్తే చాలా మీగర్ గా

50 వేలు మాత్రము యిస్తున్నారు. ఇప్పుడు మన మంత్రిగారు, ఆఫీసర్సు-
12-20 p.m. అ తా శ్రద్ధ చేసి షుగర్ కేన్ సెస్‌గా వసూలు చేసిన దానిలో సగం రోడ్లకు ఇవ్వడానికి నిర్ణయించారు. దాదాపు కోటి రూపాయలదాకా వస్తున్నది. దానిలో 10, 15% రిసెర్చికి ఖర్చు పెట్టి, దాని ద్వారా వచ్చేది రోడ్లకు ఖర్చు పెట్టినవాడు అన్ని రోడ్లనూ అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. ఈనాడు పాడిపరిశ్రమ చాలా అభివృద్ధి చెందుతున్నది. అనేక గ్రామాలలో మిల్క్ సొసైటీలు పెడుతున్నారు. పాలను అక్కడి నుంచి రోడ్ పాయింటుకు రావడంలో ఆలస్యం అయితే పాలు పులిసిపోయి రైతులు ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి ఇంటీరియర్ రోడ్లను కూడా డెవలప్ చేయడానికి అదనపునిధులు కావాలని మనవి చేస్తున్నాను. మన దేశంలో ఎక్కువమంది జనాభా గ్రామాలలోనే ఉన్నారు. అటువంటి గ్రామాలలో ప్రయిమరీ హెల్త్ సెంటర్సు లేవు గర్భిణీ స్త్రీలు వెంటనే వైద్య సౌకర్యం కోసం పట్టణాలకు పోవలసిన అవసరం ఉంటుంది. ఈ సందర్భాలలో రోడ్లు చాలా అవసరం. వాటికి ఇప్పుడు కేటాయించిన నిధులు తక్కువని నివేదిస్తున్నాను. రోడ్లలో 5, 6 క్లాసిఫికేషన్సు ఉన్నాయి. ఆర్. అండ్ బి. రోడ్లని. పంచాయతీ రోడ్లని, పంచాయతీ సమితీ రోడ్లని—ఈ విధంగా ఉన్నాయి. ఇన్ని క్లాసిఫికేషన్సు తీసివేసి వీలుంటే 2 క్లాసిఫికేషన్సుగా పెడితే బాగుంటుందేమో ఆలోచించాలని మనవిచేస్తున్నాను. మా జిల్లాలో గోవల్లె నుంచి విజయవాడకు 80 మైళ్ళ దూరం ఉంటే దాదాపు 20 మైళ్ళ వరకు రోడ్డు వేసి ఉంది. 10 మైళ్ళు అక్కడక్కడ మిసింగ్ లింక్సు ఉన్నాయి. ఫ్లడ్ బ్యాంకన ఎలాంగు ది రివర్ ఉన్నాయి. ఆ 10 మైళ్లలోని లింక్సును పూర్తి చేస్తే దాదాపు 20 లక్షల జనాభా విజయవాడకు రావడానికి సౌకర్యం కలుగుతుంది. కనుక దానిని దృష్టిలో పెట్టుకోవాలని మనవిచేస్తున్నాను. కైకలూరు నుంచి ఏలూరు వెళ్లడానికి చిన్న ఎడ్లగాడి, పెదఎడ్లగాడి దగ్గర ఆర్. అండ్ బి. వారు బ్రిడ్జెస్ నిర్మించి రోడ్ల సౌకర్యాలు కలుగజేస్తారు. తరువాత ఆర్. టి. సి గురించి కొన్ని విషయాలు చెప్పాలి. నిరుద్యోగ సమస్య విలయ తాండవం చేసే రోజులలో ఈ ఆర్. టి. సి. లో ఎంతో మంది ఉద్యోగులను, కార్మికులను నియమించుకోవడం జరిగింది. 40 వేల మందికి పైగా ఉద్యోగస్థులు, కార్మికులు దీనిలో పని చేస్తున్నారు. యుటిలైజేషను గురించి, ఆర్టిఫిషియల్ గురించి గౌరవసభ్యులు చాలామంది లెక్కలు చెప్పారు. ఈనాడు అన్ని వృద్ధి చెందుతున్నాయి ఈనాడు ప్రతిరోజు 24 లక్షల మంది బస్‌లలో ప్రయాణం చేస్తున్నారు విజయవాడనుంచి హైదరాబాద్ రావడానికి నైట్ సర్వీసెస్ ఎన్నో ఉన్నాయి. ఎంతో సమర్థవంతంగా పని చేస్తున్నాయి. ప్రజలకు సౌకర్యాలు కలుగజేస్తున్నారు. ఇంకా సౌకర్యాలు కలుగజేయాలని మనం అడగాలి. 1973-74 లో ఎన్ని బస్ స్టేషన్సు ఉన్నాయి ఈనాడు ఎన్ని ఉన్నాయి అవి ఒకసారి చూడండి. చాలా అభివృద్ధి చెందింది. తెనాలిలో బస్ స్టేషనుకు ముఖ్యమంత్రి శ్రీమతి గత సంవత్సరం శంకుస్థాపన చేస్తే అప్పుడే తయారైంది. ఇప్పుడు శరవేగంగా తయారు అవుతున్నాయి. కండక్టర్సు ఉన్నారు, డ్రయివర్సు ఉన్నారు, సైట్ సూపర్‌వైజర్సు ఉన్నారు. వారికి ఇవ్వవలసినటువంటి ఫెసిలిటీస్ చాలా తక్కువగా

ఉన్నాయి. వారికి ఫెసిలిటీసును ఇవ్వాలని మనవి చేస్తున్నాను, ట్విన్ సిటీసులోని విద్యార్థులకు కొన్ని కన్‌సెషన్సు ఇచ్చారు. అది ఇతర బస్తీలలోను, ఇతర చోట్ల ఉన్న విద్యార్థులకు కూడా ఆ సౌకర్యాలు విస్తరింపజేయాలని కోరుతున్నాను. జర్నలిస్టులకు కూడా ఇచ్చామని అన్నారు. సంతోషం. కొన్ని డిపోలలో రోడ్‌వర్డీ వెహికల్స్ లేవు. వాటిని రిప్లేస్ చేయాలి. అది ఆర్థికంగా ఇబ్బంది అయిన విషయం. ఒకేసారి అన్నీ చేయాలంటే కష్టం. కనుక ఫేజ్ ప్రోగ్రాంలో రిప్లేస్‌మెంటు జరగాలి. ఫేర్స్ పెంచకుండా ఎక్స్‌పాన్షన్ ప్రోగ్రాములు చేస్తున్నారంటే చాలా సంతోషించవలసిన విషయం. ఇంకా అదనంగా సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాను. ఆర్ టి.సి లో ఫైర్లమీద చాదాపు ఒక కోటి రూపాయలు సేవ్ చేశారని రిపోర్టులో చెప్పారు. అది కూడా అదనంగా రోడ్ల మీద ఖర్చు పెడితే ఇంకా ఎక్కువ సేవ్ చేసుకోవచ్చును. పాసింజర్సుకు ఇంకా ఎక్కువ సౌకర్యాలు కలుగజేయడానికి కూడా అవకాశం ఉంటుందని మనవి చేస్తూ తమరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, శ్రీ హనుమయ్యగారు నిర్వహించే ట్రాన్స్‌పోర్టుడిపార్టుమెంటు చాలా నాటోరియస్ డిపార్టుమెంటువారు. సిటిజెన్స్‌కు పక్రమంగా సెర్వు చేయడం లేదు. ఆ డిపార్టుమెంటు వారు కామన్ మాన్‌ను ఇబ్బంది పెడుతున్నారు. ఈ ప్రభుత్వం టాక్సులను మాత్రం విపరీతంగా పెంచుతుంది కాని వారికి కావలసిన సౌకర్యాలను సమకూర్చడం లేదు ఈ బస్సులు అసలు సైముకు నడవడం లేదు. మనుష్యులు ఒక బస్ ఎక్కి కూర్చున్న తరువాత ఈ బస్ సరిగా లేదు కనుక పోవడం లేదు ఇంకొక బస్సు ఎక్కండని కండక్టరు అంటాడు. ఉదయం పూట బస్సులు చాలా రష్‌గా ఉంటాయి — ఈ ట్విన్ సిటీసులో. అటు వంటప్పుడు ఒక బస్ ఎక్కి దిగి ఇంకొక బస్ ఎక్కాలంటే ఎంత కష్టమో ఒకసారి ఆలోచించండి. ఇటువంటి అవకతవకలు ఎన్నో ఈ డిపార్టుమెంటులో జరుగుతువ్నాయి. కాబట్టి వీటన్నిటినీ సరిదిద్దాలి. ఈ బస్‌లు ఎప్పుడూ ఎక్కడో ఒకచోట అగిపోతూనే ఉంటాయి. నిన్న సికిందరాబాదులో క్లాక్‌టవర్ దగ్గర రెండు డబుల్ డక్ బస్సులు పాడైపోయినవి. ఇక్కడే సమయానికి మెకానిక్‌లు లేకపోతే డిస్ట్రిక్టు సర్వీసులలో ఎక్కడో జంగిల్‌లో ఆగిపోతే ఆ ప్రయాణీకుల గతి ఏమి కావాలని ప్రశ్నిస్తున్నాను. అక్కడ త్రాగడానికి నీళ్లు దొరకవు. ఉండుటకు షెల్టర్సు ఉండవు. ఇన్ని సంవత్సరాలుగా ఈ ఆర్. టి.సి డిపార్టుమెంటు ఏమి చేస్తున్నది ? ట్రైన్ కాన్ఫరెన్సులు పెట్టి క్లినీషెస్ గురించి చెబుతారు. అసలు బస్‌లు క్లీన్‌గా ఉండవు. అసలు వాటిని కడగరు. డిస్ట్రిక్టు బస్‌లలో ప్రయాణం చేస్తూ ఉండగా వాంతులు చేసుకుంటారు కొంతమంది. అప్పుడు దానిని శుభ్రం చేయించకుండా దానిమీద కొంత మట్టి తీసుకొని వేసి పోతారు. అందుచేత అటువంటి సందర్భాలలో తప్పకుండా ఆ బస్‌ను క్లీన్ చేయించాలి. టికెట్ లేకుండా ప్రయాణిస్తున్న ప్రయాణీకులను పట్టుకొనడానికి స్పెషల్ స్క్వాడ్సును వేసారు. దానికి 60 లక్షల రూపాయలు ఖర్చు చేసారు. వారు ఎంతమందిని పట్టుకున్నారు ? ఇది కరప్షనే. వారు కండక్టర్లను పట్టుకొని

12-30 p.m.

డబ్బులు తీసుకొని ఊరుకొంటున్నారు. ఇటువంటి సందర్భాలన్నీ మా దృష్టికి వస్తున్నాయి. ట్రైర్లను 10 వేల మైళ్లు వెళ్ళగానే తీసివేస్తారు. అవి బాగా ఉండగా తీసివేసి పాత ట్రైర్లుగా అమ్మి ఆ డబ్బును కూడా కాజేస్తున్నారు. రోడ్లు ఎందుకు బాగుచేయరు? ముఖ్యంగా ఈ నియోజకవర్గంలో ఎల్లారెడ్డి ప్రాంతంలో ఆ బస్సులలో ఎవరూ కూర్చోలేరు, పల్లెటూరి ప్రజలు మీ కళ్ళకు కనిపించడం లేదా? ఆ బస్సు సీట్లు చాలా అధ్వాన్నంగా ఉంటాయి. సీట్లు చిరిగి రబ్బరు బయటికి వచ్చినా కూడా దానిని అడిగే వాళ్ళు లేరు. రోడ్లు చాలా అధ్వాన్నంగా ఉంటాయి. జిల్లాలలో పి. డబ్ల్యు. డి. రోడ్లు ఎన్నయితే ఉన్నాయో వాటి అన్నిటిలో కంకర బయటికి వచ్చేసింది. మనుష్యులు వాటి మీద నడవలేరు. వాటికి మైంటినెన్సు లేదు. వాటి మీద ఎడ్లు నడవలేవు. బండ్లు నడవలేవు. బస్సులు ఏమి నడుస్తాయి? మీరు ఈ విషయం కూడా చూడాలని కోరుతున్నాను 1970 లో 22 డాడ్జి బస్సులు కొన్నారు. సుమారు 40 లక్షలు ఖర్చుపెట్టారు. అవి 20 వేల కిలో మీటర్లు నడవగానే ఆపివేశారు. కారణం ఏమిటి? కమిషన్‌కోసం కొన్నారా? జేబులు నింపుకోవడం కోసం కొన్నారా? ఇక్కడ కమిటి వాళ్లు వాటిని అమ్మివేయాలంటున్నారు. ఈ డబ్బు అంతా వృధా అవడం అంటే ప్రభుత్వానికి తెలియాలి, ఇది మంత్రుల స్వంత డబ్బు కాదు. అది ప్రజల డబ్బు, లేక్కు పేయర్సు డబ్బు అని. ఈనాడు బ్రతకడానికి కష్టంగా ఉంది.

. సికింద్రాబాదులో మునిసిపల్ రోడ్ల విషయం నేను ఎన్నోసార్లు స్వయంగా చెప్పి, వాటికి కేటాయిస్తున్న డబ్బు ఏమి చేస్తున్నారని అడిగిన మీదట ఒక్కసారిగా సికింద్రాబాదులోని రోడ్లన్నీ తీసుకున్నారు. ఎక్కడెక్కడో డైవర్షన్స్ చేస్తున్నారు. దానివల్ల లేక్కు 10 పైసల నుంచి 20 పైసలకు పెంచేసారు. ఆడవాళ్లు చంటిపిల్లలతో ఒక మైలు మైలున్నర నడిచిపోవలసి వస్తున్నది. ఈ బస్సుల తీరు అర్ఫన్ పిల్లలలాగా దిక్కులేకుండా ఉన్నది. సికింద్రాబాదులో బస్సు డిపో లేదు. ఎందుకు పెట్టరు? వీళ్ల దగ్గిర టిక్కెట్లుకు ఇంత డబ్బు వసూలు చేసేప్పుడు వాళ్లకు వెల్ఫర్సు ఎందుకు పెట్టరని నేను ఎన్నోసార్లు మంత్రిగారికి చెప్పినా ఏమీ జరగలేదు. ఎండకు, వానకు ప్రజలు ఎంతో కష్టపడిపోతున్నారు. వాళ్ళు అలా ఎండకు ఎండుతూ వానకు నానుతూ ఉండవలసిందేనా? ఎక్కడెక్కడ వెల్ఫర్లు లేవో అక్కడ వెంటనే వెల్ఫర్లు నిర్మించాలి. బస్సులు సమయానికి నడపడం లేదు. దానివల్ల స్త్రీలు, పిల్లలు ఎంతో నెవు పేచివుండవలసి వస్తూ నానా యాతనలకు గురి అవుతున్నారు. కనుక బస్సులు ట్రైముకు నడిచేలాగా చూడాలి. ఆడవాళ్లకు టాయిలెట్ రూమ్సు లేవు. వాళ్ళకు చాలా కష్టంగా ఉన్నది. విదేశాలలో స్త్రీలు కెప్టెన్లు, బస్సులు నడుపుతున్నారు. ఇక్కడ కూడా ఆడవారికి ట్రెయినింగు ఇచ్చి కండక్టరులుగానూ, డ్రయివర్సుగానూ తీసుకోవాలని కోరుతున్నాను. ఇక రోడ్డు ట్రాన్స్‌పోర్టు అథారటి విషయం చెప్పడం కష్టం. అందులో కరప్షన్ బాగా ఉన్నది. పెద్ద ఆఫీసర్లను అరెస్టు చేసిన సంగతి అందరికి తెలుసు. అంశులో పనిచేసే మామూలు ప్యూనుకు కూడా లారీ ఉంది. ఆ కరప్షన్ అరికట్టి ప్రభుత్వానికి అధికంగా డబ్బు వచ్చేట్లు చూడాలి. ఆ డబ్బు అంతా కూడా క్రిమినల్ వేస్టు, వ్యక్తుల, జేబులు విండుతున్నాయి. నేషనల్ పర్మిట్స్ అని ఒక స్కీము

పెట్టారు. ఈనాడు అది ఒక కరప్షన్ డిపార్టుమెంటుగా ఉన్నది. మంచి ఆఫీసర్లను ప్రోత్సహించి, చెడ్డ ఆఫీసర్లను సస్పెండు చేయాలి.

శ్రీ చేబ్రోలు హనుమయ్య :— అది ఈ డిపార్టుమెంటు చేయదు నేషనల్ పర్మిట్సుకు ఒక హైపవర్ కమిటి ఉ ది. హై ఆఫీషియల్సు దాంట్లో ఉంటారు. వాళ్లు చేస్తారు.

శ్రీమతి కె. ఈశ్వరీబాయి :— కరప్షను చేసిన వారిని పట్టి ది, అరెస్టు చేసింది, నేను చెప్పింది నిజమా కాదా ? భవిష్యత్తులో అటువంటివి జరుగకుండా చూడాలి. ఈ డబ్బు అంతా ప్రభుత్వానికి రావాలి. ఒక మామూలు ప్యూనుకు లారీ ఉంటే ఎంత తింటున్నాడో ఆలోచించాలి. లారీలు రేష్‌గా నడపడం వల్ల ప్రతి దినం కొంతమంది చనిపోతున్నారు. రేష్ డ్రయివింగు చేసినవాళ్ల లైసెన్సు కేన్సిల్ చేయాలి. వారి పైన ఏక్షన్ తీసుకోవాలి. కొన్ని రోజు లైనా సస్పెండు చేయాలి. ఫారిన్‌లో కారు కొంచెం స్పీడు నడిపితే వాళ్ల లైసెన్సు గుంజేసుకొంటారు. ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. లారీవాళ్లు దినంలో నడపకూడదని రాత్రిళ్లు 10 గం.ల నుంచి ఉదయం 7 గం.ల వరకూ మాత్రమే లారీలు నడపడానికి అనుమతి ఇవ్వాలి. మొన్న కరీంనగర్ లో ఒక బస్సు బోల్తాపడి అందులో ఉన్న 70 మంది ప్రయాణీకులలో 17 మందికి దెబ్బలు తగిలి ఆస్పత్రిలో చేర్చారు. డ్రయివరు త్రాగి బస్సు నడుపుతున్నందువల్ల అది జరిగింది. చీఫ్ ఇంజనీర్ రాజారావు గారి కారుకు ఆర్.టి.సి. బస్సు డీకొనడం వల్ల ఆయన భార్య, బిడ్డ, డ్రయివరు స్పాటులోనే చచ్చిపోయారు. వాళ్ళపైన ఏమి ఏక్షన్ తీసుకుంటున్నారు ? మీరు ఒకసారి స్ట్రిక్టుగా ఏక్షన్ తీసుకుంటే వాళ్ళ లైసెన్సు కేన్సిల్ చేసినట్లయితే ఇకముందు అటువంటివి జరుగకుండా ఉంటాయి. అట్లా చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సి. పీటర్ పాల్ :—అధ్యక్షా, ప్రజా పనులు, రవాణారులు, భవనాలు 12-40 p.m.
మంత్రిగారు ప్రతిపాదించిన బడ్జెటు, రోడ్డు రవాణా శాఖామాత్యులు ప్రతిపాదించిన బడ్జెటు పోర్టులు రేవుల విషయంలో ప్రతిపాదింపబడిన బడ్జెటును బలపరుస్తూ నేను కొన్ని విషయాలు మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకు రావాలి అనుకుంటున్నాను. మొట్టమొదట రోడ్డు రవాణా శాఖ విషయంలో చూసినట్లయితే రోడ్డు శాఖలు వేరు, రోడ్డు రవాణా సంస్థ వేరు. ఈ రెండూ కూడా అవినాభావ సంబంధంతో కలిసిపోయినప్పుడు మాత్రమే ఏక్సిడెంట్స్ జరగకుండా ఉండడం, ఫాల్స్ పర్మిట్స్ ఇవ్వకుండా ఉండడానికి గాని లేక ఇంకా ఏమైనా ప్రజలకు ఉపయోగపడే పనులు చేసుకోడానికి గాని అవకాశం కలుగుతుంది, మనకి దగ్గర బస్సులు లేకపోయినా సరే కొన్ని కొన్ని చోట్ల డొంక రోడ్డు ఉండేటటువంటి మారు మూల ప్రాంతాలకు బస్సులు వేయడం రూట్స్ తీసుకోవడం జరుగుతోంది. మన కెపాసిటీ ఎంత, మన దగ్గర ఉన్న బస్సుల సంఖ్య ఎంత అని నడిచేటటువంటి రోడ్డులు ఎటువంటి కండిషనులో ఉన్నాయి, ఈ బస్సు ఎంతకాలం వస్తుంది అనేటటువంటివి ఇక్కడ ఉన్న టెక్నికల్ ఆఫీసర్స్ అందరికి తెలిసినప్పటికీ కూడా అది పట్టించుకోకుండా బస్సులను ముందుగానే వేసేస్తున్నారు. అట్లా కాక అంత వంగు మన దగ్గర ఉన్నప్పుడు మాత్రమే ఇవి తీసుకున్నట్లయితే

ప్రజలకు ఉపయోగపడే విధానం చేసినటువంటి వారము అవుతాము. మనకి చాల మంది టెక్నికల్ పెర్సన్స్ ఉన్నారు. రవాణా సంస్థలో ఉత్సాహంతో పనిచేస్తున్న వాళ్లే ఉన్నారు. అయితే వాళ్లకు ఇస్తున్నటువంటి ఇన్ సెంటివ్స్ అవి కూడా మనం ఒక ప్రక్క ఆలోచించాలి. ఈ సంస్థలో పని చేస్తున్న కండక్టర్స్‌కి ఉద్యోగ రక్షణలు లేవు! పేసెంజర్స్ టికెట్ తీసుకోకుండా పోయి నందుకు అతనే శిక్షింప బడుతున్నాడు. ఉద్యోగం లేక కడుపుకోసం ఉద్యోగంలో చేరితే అతను తప్పు చేశాడు అని చెప్పి మనం తీసివేస్తున్నాము. అటువంటి వారికి ఏ విధంగా రక్షణ కల్పించాలి. టికెట్ లేని పాసెంజర్స్‌కి వంద రూపాయలు జుర్మానా వేస్తామని బస్సులన్నిటిలో కూడా వ్రాశారు. వాళ్లు దౌర్జన్యంతో ప్రవేశించిన వారైనా బొరబాటున తీసుకోని వారైనా? ఈ విషయాలలో క్లారిటీ అనేది ఇంతవరకూ లేదు ఇటువంటి విషయాలలో త్వరగా నిర్ణయం తీసుకోవాలి. వీరు గ్రామాలలో నిలబడేదానికి అవకాశాలు కల్పించాలి. వారు దయకోసం పెట్టుకున్న పెటిషన్స్‌లో నిర్ణయాలు చేసేప్పుడు రూల్స్ ప్రకారమే పోతున్నారు గాని హ్యూమనిటేరియన్ కన్సిడరేషన్ ఉండడం లేదు. ఎస్.ఎస్.సి. చదివి కండక్టరు ఉద్యోగానికి వచ్చినవారు ఏక్టు చదువుకుని ఏక్టు ప్రకారం పనిచేయడం లేదని ఉద్యోగంలో నుంచి తీసివేసిన పరిస్థితి జరుగుతూ ఉంది. అట్లాంటిది పెట్టకుండా వాళ్ల బోర్డులోనే ఒక కమిటీని అప్పాయింట్ చేయాలి. మెర్సీ కమిటీ అని ఇదివరకు ఉండేది. అట్లాంటిదే మళ్ళీ అప్పాయింటు చేయాలి. ఎటువంటి పరిస్థితులలో జరిగిందో చూడాలి. ఉదాహరణకు రోడ్డు పరిస్థితులు సరిగాలేనపుడు మధ్యలో స్పీడు తగ్గిస్తే డ్రైవరు సరి అయిన టైముకి చేరలేడు చేరకపోతే మనం అడుగుతూనే ఉన్నాము. రోడ్డు బాగా లేదు కనుక వాడు రాలేదు అని మనం అనుకునే పరిస్థితిలో తేము. స్పీడులో వస్తున్నపుడు రోడ్డు బాగా లేక ఏక్సిడెంట్సు జరిగే అవకాశం ఉంటుంది. కనుక రోడ్డు పరిస్థితులు బాగున్నవా లేవా అనేది కూడా చూచి డ్రైవరు చేస్తున్న ఏక్సిడెంట్స్ విషయం తీసుకోవాలి. విద్యుద్దీపాల విషయంలో ఏ విధంగా గ్రామీణ విద్యుద్దీకరణ అని చేస్తూ ఉన్నామో అదే విధంగా ప్రజా రవాణాల విషయంలో కూడా చేయాలి. కనుక అన్ని రోడ్డులను మరామత్తులు చేసేదానికి తగినంత సహాయం కేంద్రం నుంచి పొందేదానికి కూడా కనీసం ఈ ప్లానింగులోనైనా వచ్చేదానికి తప్పకుండా ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. నేను పబ్లిక్ వర్క్స్ మినిస్టరుగారిని అభినందిస్తూ ఏమి చెబుతున్నాను అంటే గెస్టు హవుసుల విషయంలో పార్లమెంటు మెంబర్స్‌కి శాసన సభ్యులకు చాల అన్యాయం జరుగుతూ ఉంది. వాళ్లని తీసుకు వెళ్ళి 5,6 స్థానాలలో వేశారు. మేము అనేక పనులతో తిరుగుతూ ఉంటాము. ముందుగా రిజర్వేషను చేసుకోవాలి అని ఒక కండిషను. పైగా అక్కడ ఐ.ఏ.ఎస్. ఆఫీసరు వస్తేనో లేకపోతే ఇంకొక ఆఫీసరు వస్తేనో శాసన సభ్యులకు ఇవ్వరు. ఇంజనీర్లు ముందుగానే వారి పేర్లమీద వ్రాసి పెట్టేస్తూ ఉంటారు. ముఖ్యంగా జిల్లా కేంద్రాలలోనూ, తాలూకా కేంద్రాలలోనూ శాసన సభ్యులు ఎప్పుడు వచ్చినా అప్పుడు పోయి ఆఫీసర్లతో రిప్రజెంటు చేయవలసి ఉంటుంది. వాళ్ళకు ఇచ్చినది మరొకడవ స్థానం అయినప్పటికి వీళ్ళకొరకు, మరీ ముఖ్యంగా జిల్లాలో

కనీసం ఒక్క గదిని, బస్సులలో ఏ విధంగా అయితే సీట్లు ఉంచుతున్నారో అట్లాగే ఉంచాలి. లేకపోతే జిల్లా కేంద్రాలకు పోయినప్పుడు ఇబ్బంది కలుగుతూ ఉంది.

బస్సు షెల్టర్స్ విషయంలో కొన్ని కొన్ని ప్రపోజల్స్ చేసి ఆగిపోయినవి ఉన్నాయి. ముఖ్యంగా నా నియోజక వర్గంలో మా తాత ముత్తాతల టి నుంచి గత ఎన్నో ఏండ్లుగా, బస్సులు పుట్టినప్పటినుంచీ ఆగుతున్నటువంటి ఒక బస్సు స్టేజిని. అక్కడ షెల్టర్‌కి శాంక్షన్ అయితే అది జరగకుండా ఆపారు. కారణం తెలియదు హరిజనుల ఇళ్లల్లో ఉన్నంత మాత్రమున వారు దౌర్జన్యాలు చేస్తారని దోపిడీలు చేస్తారని అపమానాలు చేస్తారని బస్సు స్టేజిని మార్చడం ఖాగా లేదు. ఇంతవరకు ఎన్ని దోపిడీలు జరిగాయి, ఎన్ని అవమానాలు జరిగాయి. అది ఏమీ యోచించకుండా దానికి బదులు ఇంకొక చోట రిక్వెస్టు స్టాపు అని పెట్టడం చాల విచారకరమైన విషయం. ఇప్పుడైనా సరే ఆ షెల్టర్‌ని లేకప్ చేయాలి. అది తిమ్మాపురం అనే గ్రామంలో. మరి ముఖ్యంగా సాతునూరు నుండి తిమ్మాపురం వరకు జిల్లా పరిషత్తు రోడ్డును ఆర్. అండ్ బి. వారు తీసుకున్నారు. ఈ మధ్య నాకు వచ్చిన రిప్లై ఆన్సర్ చూస్తే ఇంకా తీసుకోలేదని తెలిసింది. అది చాల అధ్వాన్నంగా ఉంది. మొత్తం అదితొమ్మిది మైళ్ళు దానికి కూడా ప్రయారిటీ ఇవ్వాలి. ఆర్. టి. సి. బస్సులు తిరుగుతున్నాయి కేంద్ర ప్రభుత్వంతో పోరాడి ఈ రోడ్డుల విషయంలో మనం ఎప్పుడైతే సరి అయిన శ్రద్ధ తీసుకుంటామో అప్పుడే మనం ప్రజలకు సరి అయిన సౌకర్యాలు చేయగలుగుతాము. అనేకమైన ప్రభుత్వ భవనాలు లీక్ అవుతున్నాయి. వర్షాలు కురిసినప్పుడు ఉండడానికి వీలు లేకుండా ఉన్నాయి. పోలీసు స్టేషనులు అయితే మరీ అధ్వాన్నమైన దశలో ఉన్నాయి. ఇది ఒక ఫ్రీజడ్ ప్రోగ్రాము క్రింద తీసుకొని ఈ సంవత్సరం ఇన్ని స్టేషనులలో రిపేరు చేయాలి అని చెప్పి పెట్టుకొని సంవత్సరానికిన్ని చొప్పున చేయాలి. ఒక ప్రొగ్రాము ఉండాలి. ముఖ్యంగా రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటుకి భవనాలు లేవు. పోలీసు డిపార్టుమెంటులకు భవనాలు లేవు. వీటన్నిటికీ ప్రాధాన్యత ఇచ్చి లేకప్ చేయాలి. బస్సులలో తక్కువ చదువుకున్న వాళ్లు కండక్టర్లుగా వస్తారు కనుక వారిలో తర్ఫ్ నెస్ ఉంటుంది కనుక అది పోవడానికి రీ ఓరియంటేషన్ క్లాసులు పెట్టాలి. ఇది ఇదివరకు కూడా నేను చెప్పాను. ఇక్కడకు వచ్చిన ఆఫీసర్లు శాసన సభ్యులు మాట్లాడినది నోటుచేసుకొని సమాధానాలు చెప్పడం కాదు. దానిమీద ఫాలో ఆఫ్ ఏక్షన్ కూడా తీసుకోవాలి. దానిని గురించి సభ్యులకు ప్రత్యేకంగా లిఖిత పూర్వకంగా గాని లేకపోతే ఏదైనా సభలు సమావేశాలలో లేక మళ్ళీ ఇట్లాగే బడ్జెట్లు వచ్చినప్పుడు వోట్ ఆన్ ఎక్కౌంటు వచ్చినప్పుడు పోయిన సభలో చేసిన ప్రతిపాదనలకు ఎటువంటి చర్య చేనికి తీసుకున్నారో తెలియజేయాలి. ఆర్ టి.సి వారు రీజినల్ ఆఫీసులు పెట్టారు. ఇది చాలా ముదావహమైన విషయం. ఇతర స్టేట్స్‌తో పెట్టుకున్న సంబంధాలలో మద్రాసులో చాల దయహీనంగా ఉంది. వాళ్ళు మన బస్సు వాళ్లకి బోర్డులలో గాలి పెట్టుకోడానికి కూడా పర్మిషన్ ఇవ్వేలా లేరు. కనుక సెపరేటు డిపోగాని సెపరేటు స్టాండింగుగాని ఉన్నటువంటి గరిస్థితులలో ఎక్స్‌ట్రా చేసి పెట్టడం అవసరం

అని నేను భావిస్తూ ఉన్నాను. సూపర్ డీలక్స్ బస్సును గుంటూరునుంచి ఒకదానిని నడపాలి. ఇంతవరకు గుంటూరు నుంచి సూపర్ డీలక్స్ బస్సు లేదు. తెనాలి నుంచి వస్తూ ఉంది. అక్కడ 8,10 మంది శాసన సభ్యులు ఉండడమే కాకుండా మంత్రిగారు కూడా గుంటూరు వారే అయి గుంటూరునుంచి డీలక్సు బస్సు లేకుండా పోవడం చాల విచారకరం. ఆర్.టి.సి. సర్వీసెస్‌లో సీనియారిటీకి ఇన్సెంటివ్స్ పెట్టాలి అన్నప్పుడు ప్రమోషన్స్ విషయంలో కొన్ని కమిటీలను వేసినప్పుడు కార్పొరేషన్‌లో ఉండి పనిచేస్తున్నవారిని గుర్తించి తగిన విధంగా ప్రోత్సాహం కలిగించాలి. విజయవాడనుంచి గుంటూరు రోడ్డు మీద గుంటూరు దాటేప్పుడు గుంటూరు దగ్గర ఒక ఓవర్ బ్రిడ్జి చాల అవసరం. మంగళగిరి దగ్గర ఓవర్ బ్రిడ్జి కట్టిస్తున్నారు. దానికి నా సంతోషాన్ని తెలియజేస్తున్నాను. అట్లాగే గుంటూరు ప్రక్కన గుంటూరు దగ్గర తెనాలి రైలు క్రాస్ చేసే దగ్గర ఎంతో
12-50 p.m. ఇబ్బంది జరుగుతూ ఉంది. దానికి కూడా ఓవర్ బ్రిడ్జి కావాలి. చిలకలూరిపేట బస్ స్టాండ్ అక్కడ నుంచి షేజ్ చేయకుండా, బస్ డిపో అనుకూలంగా వేరే కట్టి అనుకూలంగా బస్సులు వున్న స్థలం నుంచి ప్రయాణం చేసేటట్లుగా, ప్రజలకు దగ్గరగా వుండేవిధంగా, ప్రజలకు దగ్గరగా వుండే ప్రాంతం నుంచి పోయేటట్లుగా చేయవలసిందిగా కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

(శ్రీ వి. బి. తిరుమలయ్య (విశాఖపట్నం) :—అధ్యక్షా, ఇప్పుడు ట్రాన్స్‌పోర్టు మినిస్టరుగారు, పి. డబ్ల్యు. డి. మినిస్టరుగారు, ఫిషరీస్ మినిస్టర్‌గారు ప్రవేశపెట్టిన డిమాండ్సును నేను వ్యూనయపూర్వకంగా బలపరుస్తూ, కొన్ని సమస్యలను వారి దృష్టికి తీసుకు రావాడానికి ప్రయత్నిస్తాను. విశాఖపట్నం జిల్లాలో బస్ స్టేజ్ అనేది లేదు అక్కడ రైల్వే జంక్షన్ వున్నది. అక్కడ నైట్ హాల్ట్‌కు బస్సు స్టేజ్ లేదు. అక్కడ స్టేజ్, మెడ్సు కడితే పబ్లిక్ సౌలభ్యానికి, బస్సులు ఆగడానికి వీలవుతుంది. మంత్రిగారినీ దానికి సంబంధించి చర్యలు తీసుకోవలసినదిగా కోరుతున్నాను ఎంకకంటే ఇప్పుడు లారీలపై వెళ్ళడం బంద్ చేశారు కాబట్టి పబ్లిక్‌కు ప్రయాణానికి సంబంధించి ఎక్కువ సౌకర్యాలు కల్పించవలసిన అవసరం వుంది. వైజాగ్ నుంచి శంకరపల్లి, శంకరపల్లి నుంచి మొగిలిపేట రోడ్డు వుంది. ఆ రోడ్డు జిల్లా పరిషత్తు చేతిలో వుంది. వర్షాకాలం వస్తే బస్సులు బంద్ అవుతున్నవి, ఒకే బస్సు వుంది. అది కూడా ఎక్కడా ఆపరు, పబ్లిక్‌కు చాలా అసౌకర్యంగా వుంది. అక్కడ ఇంకొక బస్సును కూడా వేయవలసిందిగా కోరుతున్నాను. అంతేగాక, అటువంటి రూట్సులో పాత బస్సులు వేస్తున్నారు. కొన్ని వంకలమైళ్ళు ప్రయాణం చేయవలసినవి యివి మధ్యలో ఆగిపోయి, ప్రజలకు చాలా యిబ్బంది కల్పుతున్నది. అందువలన యీ డిస్ట్రిక్టు రూట్సులో కొత్త బస్సులు వేయాలి డిస్ట్రిక్టు రూట్సులో పాత బస్సులు సిటీలో కొత్త బస్సులు నడుపుతున్నారు. డిస్ట్రిక్టులో ప్రయాణం చేసేవి కొత్త బస్సులు వుండాలి, ఎందుకంటే ఎక్కడయినా యీ బస్సులు ఆగిపోతే యింకొక బస్సు వచ్చేది లేదు: అందువలన యిక్కడ కొత్త బస్సులు వెయ్యాలని నేను కోరుతున్నాను. విశాఖపట్నములో రైల్వే జంక్షన్ వుంది. అక్కడ ఏడు లైన్సు వున్నాయి. కర్ణాటక బస్సులు

పోతూ వుంటాయి. మనకు మాత్రం బస్సులు సరిగా లేక, బస్సు సెల్టర్సు కూడా లేకుండా పబ్లిక్ చాలా యిబ్బంది పడుతున్నారు. మినిష్టర్ గారు దీని గురించి వెంటనే చర్య తీసుకోవాలి. అలాగే పరిగి వికారాబాదు రోడ్డు వుంది. అక్కడ ఒక సర్వీసు నడుస్తున్నది అక్కడ కంకర వేస్తే ఆ రోడ్డు సరిగా వుంటుంది. అలాగే తాండూరు పోయే రోడ్డు, అనంతగిరి గుట్ట వుంది. దానిక్రింద ఒక రోడ్డుబాగు చేస్తే లారీలు, బస్సులు వెళ్ళడానికి సౌకర్యంగా ఉంటుంది. ఈ పనిని వెంటనే చేపట్టవలసిందిగా మంత్రిగారికి మనవిచేస్తున్నాను. మరొక విషయం. వికారాబాదులో పి. డబ్ల్యు. డి. వారి క్వార్టర్సు వున్నాయి. వీరు సరిగా కిరాయిలు యివ్వడం లేదు. ఇవి కిరాయిపై యివ్వాలా, లేక హాయర్ పర్చేజ్ పై యివ్వాలా? వారు గత రెండు వేలు బకాయి వుంది. ఆ కమిటీలో నేను కూడా సభ్యుడిని ఆర్. డి. ఒ, మేము అంతా కూర్చుని వారిని సెక్రటేరియట్ నుంచి ఒక్కజాబు కూడా రావడం లేదు. దాని గురించి ఒక జి ఒ యిచ్చి, సత్వరంగా చేయడానికి చర్యలు తీసుకోవాలని చెబుతూ, యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కె. రంగదాసు (కొల్లాపూర్) :—అధ్యక్షా, రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వ్యవహారంలో మిత్రులు చాలా అభిప్రాయాలు వెల్లడించారు. శాసనసభ్యులము కాబట్టి కొంత పొగడ్త కూడా అవసరమనుకున్నారనుకుంటాను, కొన్ని ఫెసిలిటిస్ ఏర్పాటు చేశారు కాబట్టి, కొంత పొగడ్త అవసరమనుకున్నారనుకుంటాను. అంతేగాని, యీవాళ సామాన్య పౌరుడు కూడా రోడ్డు ట్రాన్స్‌పోర్టును పొగిడే పరిస్థితి లేదని నేను మనవిచేస్తున్నాను. సామాన్య పౌరుడు పొగడడు అనేది మిత్రులకు తెలియడం అవసరమని నేను భావిస్తున్నాను. అధ్యక్షా, జిల్లాలలో బస్సుల పరిస్థితి చాలా అధ్వాన్నంగా వుంది. ప్రతి రోజుపై కూడా ఒకటి రెండు బస్సులు ఆగిపోయినవి మనకు కనబడుతూ వుంటాయి. 4900బస్సులు వున్నట్లు నోటులో కనపరచారు. 43500 మంది సిబ్బంది వున్నట్లు కనపరచారు. ఇంత బ్రహ్మాండమైన సిబ్బంది వుంది. బహుశా ఒక స్వతంత్ర రాజ్యానికి మిలిటరికి సరిపోయేటంతగా పెట్టుకున్నారు అయినా, ప్రతిరోజూ ఒకటి రెండు బస్సులు ఎక్కడ చూసినా ఆగిపోయినవి కనబడుతూ వుంటాయి. ముఖ్యంగా వేసవికాలంలో యీ విధంగా జరుగుతూ వుంటుందంటే మేనేజిమెంటు ఎంత దుస్థితిలో వుందో చెప్పక తప్పదు.

శ్రీ సిహెచ్. హనుమయ్య :—మిలిటరీలో కూడా అక్కడక్కడ ఆగిపోతుంటాయి. అట్లాగే యిక్కడ కూడా అక్కడక్కడ ఆగిపోవడం జరుగుతూ వుంటుంది.

శ్రీ కె. రంగదాసు :—మంత్రిగారికే అంత సంతృప్తికరంగా వుంటే యింక యూ డిపార్టుమెంటును భగవంతుడు కూడా రక్షించలేడు, ఒక బస్సు హైదరాబాదునుంచి బయల్దేరి రెండు మూడు మైళ్ళు వెళ్లిన తరువాత ఆగిపోతుంది. మరొకబస్సు వచ్చేటప్పటికి ఆరుగంటలకు పైగా పడుతుంది. ఇది సిటిలో. ఇక సిటిదాటి డిస్ట్రిక్టు వెళ్ళే బస్సుల పరిస్థితిలో ఆ పాసింజర్సు

ఎ త ఇబ్బంది పడుతున్నారో ఆలోచించండి, 5 మైళ్ళు 60 మైళ్ళు వెళ్ళిన తరువాత ఆగిపోతాయి, ప్రత్యేకించి రాత్రుళ్ళు వెళ్ళేటప్పుడు, నిద్రాహారాలు లేకుండా అందులో కూర్చోవడం,ఇవన్ని ప్రజలు సహిస్తున్నారు, సహించక చేసేదేమి లేదు. ఇదే ప్రవేట్ ఆపరేటర్స్ అయితే వారిపై ఎన్నో నిర్బంధంగాతీసుకు వస్తారు. వీరి ధాటికి తట్టుకోలేక వారు కనీస సౌకర్యాలయినా చేస్తారు. ఆర్.టి.సి వారు మాత్రం ఎటువంటి ప్రయత్నాలు చెయ్యరు. హాస్యాస్పదమైన విషయమేమిటంటే ఒక చిన్న లోపం వచ్చినా స్కూల్డైవరు వుండదు. మాకు ఆర్డర్సు లేవు అంటారు. అక్కడేపడేస్తారు, వేసవి కాలంలో, పిల్లలతో పాసింజర్సు ఎంత బాధపడతారో వూహించండి, మంత్రిగారు మిలిటరీలో కూడ ఆగిపోతాయి అంటున్నారు, ఇంకా ప్రజలు ఎటువంటి బాధలు యీ ట్రాన్స్‌పోర్టులో పడుతున్నారో ఆర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను. బస్సుల సీట్లుగురించి చాలామంది చెప్పారు. అయ్యప్పగారు కోపపడవద్దు కానిబలిజె పీనుగను పాడెమీద కూర్చోబెట్టి తీసుకువెడతారు, పండబెట్టి
1.00 p. m. తీసుకు వెళ్లరు. ఈబస్సుసీట్లు చూస్తే బలిజె పీనుగ జ్ఞాపకం వస్తుంది. పల్లెటూరి ప్రజలు కనుకవెళ్లగలుగుతున్నారు. శాసన సభ్యులు కూడా వాటిలో ప్రయాణం చేయవలసివస్తే ఈ స్తోత్ర పాఠాలు మానుకుంటారు. కోటానుకోట్ల రూపాయలు ప్రయాణీకుల నుంచి వసూలు చేస్తున్నారు. ప్రయాణీకులకు సౌకర్యాలు కలుగచేసే బదులు ఇబ్బందులు కలుగచేయడం మంచిది కాదు. ఈ విషయం పునరాలోచించాలని మనవిచేస్తున్నాను. ఈ డిపార్టుమెంటు ద్వారా 1976-77 లో 85 కోట్ల 94 లక్షల రూపాయల గ్రాస్ ఇన్‌కం చూపించారు. ఖర్చులు మొత్తం పోగా తేలింది 288 లక్షల రూపాయలు. 85 కోట్ల రూపాయలను ప్రజలనుంచి వసూలు చేస్తున్న సంగతి మంత్రి గారు మరచిపోతూంటారు. ప్రభుత్వమే ఇచ్చినట్లు అనుకుంటూంటారు. ప్రజలనుంచి వచ్చే రాబడి అనే సంగతి గుర్తుంచుకోవాలి. 85 కోట్ల ఆదాయం వస్తే 288 లక్షలు మాత్రమే మిగిలిందని మేము ఏమీ అనము. ఎందువల్లనంటే కార్పొరేషను ప్రజల సౌకర్యం కోసం ఏర్పడింది కనుక ఇంతకంటె ఎక్కువ లాభం లేదే అని బాధపడము. మొత్తం అంతా ఖర్చు అనా బాధ లేదు కాని ప్రజలకు కావలసిన సౌకర్యం ఏర్పాటు చేయవలసిన విధి మీ మీద ఉంది కనుక భవిష్యత్తులోనైనా అవసరమైన చర్య తీసుకోడం అవసరమని మనవిచేస్తున్నాను. భవిష్యత్తు అన్నప్పుడు మంత్రి గారు అనవచ్చును మేనుండేది రెండు మూడు నెలలే కదా అని. ఉన్నంతవరకైనా చేయాలి కదా. విశ్వాసపాత్రుడైన బంటు చివరి రోజు వరకు చేస్తాడు తన పనిని. ఆ ప్రకారమే పని చేయాలి అంటున్నాను. తిరుపతి దేవస్థానం ట్రాన్స్‌పోర్ట్ విషయంలో ప్రజలు కష్టపడుతూంటే అక్కడి ఛేర్మెన్ గారి తృప్తి కొరకో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు చర్య బలపరచడం కోసమో ప్రభుత్వం చర్య తీసుకుని జాతీయం చేసి యాత్రీకులకు ఈ రోజు వరకు ఇబ్బంది తీర్చలేని పరిస్థితి ఉందంటే హార్షి చదగిన విషయం కాదు. ఈ రోజు వరకు అక్కడి కార్మికులకు మేనేజిమెంటుకు తగాదాలువ్వాయి. తగవు చెప్ప ధర్మరాజా అంటే దూడా, బ్రై వాడే అన్న చందాన ఇక్కడనుంచి ఒక ఐఏఎస్ ఆఫీసరును వ్యవహారం చక్కబెయ్యి అని పంపితే ఆయన మొత్తం అంతా మనమే తీపుకుంటే మంచిదని రిపోర్టు ఇచ్చాడు. దానిని ప్రభుత్వం ఆమోదించారు.

రమ్మెలు జరిగాయి. వ్యవహారం పెరిగింది. ఛేర్మన్ గారికో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకో అక్కడ ఉండే కార్మిక వర్గానికి స్టాఫ్‌కు సరిపడనంత మాత్రంచేత ఈ విధంగా చేయడంవల్ల ఈ రోజు వరకు యాత్రికులు బాధపడుతున్న సంగతి అందరికి తెలుసు. జిల్లాలలో వేలాది బస్సులు సక్రమంగా లేనప్పుడు పవిత్రమైన ప్రదేశంలో దేవస్థానం డబ్బుతో నిర్మించుకున్న రోడ్లపై మీ పెత్తనం చెలాయించే ప్రయత్నం చేయడం కంటె దేవస్థానానికి తిరిగి అప్పగించి మేనేజిమెంటు సక్రమంగా జరిగేట్లు చేయాలి. సక్రమంగా మేనేజిమెంటు చేయలేకపోతే ట్రస్టు బోర్డును రద్దుచేయాలి. అసమర్థమైన ట్రస్టుబోర్డును అక్కడపెట్టి దానికి ఉన్న అధికారాలను మీరు తీసుకుని దేవస్థానానికి సంబంధించిన రోడ్ల మీద మీపెత్తనం చెలాయించడం సరైనది కాదు. ఈ విషయం పునరాలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను, రెండు సంవత్సరాల క్రితం మైలవరం డాము చూడడానికి మేము వెళ్ళాం. మెయిన్ రోడ్డు నుంచి 10-12 మైళ్ళు ఉంటుంది మెటల్ రోడ్డు, గవర్నమెంటు బస్సులో వెళ్ళడానికి ఒకటిన్నర గంటలు పట్టింది. అటువంటి రోడ్ల మీద బస్సులు నడుపుతారు. కాని చుట్టు ప్రక్కల ఉండే 8-10 గ్రామాల ప్రజలు చేరే గ్రామానికి మెయిన్ రోడ్డు నుంచి రెండు మూడు మైళ్ళు ఉన్న దానికైనా రోడ్లు ఉండవు. ఎన్ని రిప్రెజెంటేషన్లు ఇచ్చినప్పటికి, హైదరాబాదులోని బోర్డుకు వివరాలు తెలిపినప్పటికి, జిల్లా నుంచి అది మొరం రోడ్డు కాబట్టి బస్సులు వెళ్ళడానికి లేదు అని వాస్తే మా మొరలన్నీ ఖతం ఐపోతున్నాయి. ఫెయిర్ వెదర్ రోడ్లు కొన్ని తీసుకున్నా. ప్రజలు చక్కగా వేసుకున్న రోడ్లు రెండు మూడు మైళ్లు ఉంటే తృణీకార భావంతో ప్రజల సౌకర్యం చూడకుండా ఉంటున్న పరిస్థితిలో ప్లాను ప్రకారం పరిధి ఐదు మైళ్లకు ఎట్టి ఇబ్బంది లేకుండా బస్సు సౌకర్యం కలుగచేస్తామంటే బూటకం తప్ప మరేమీ కాదు. పరిస్థితులు ఎట్లా మారుతున్నాయో గుర్తించాలి. ఈ రోజు ఉదయం బ్రహ్మాండమైన వార్త వచ్చింది. మిలటరీ కూ వచ్చి భుట్టో ప్రభుత్వం పడిపోయింది, వారిని జైలులో పెట్టారు. ఒక్కొక్క ప్రభుత్వమే పడిపోతున్నదన్న విషయం తెలుసుకుని నిరంకుశంగా ప్రజలకు కావలసిన సౌకర్యాలు అర్థం చేసుకోకుండా, అన్నింటికి మేమే, మాకే హక్కు ఉందని పల్లె ప్రజలకు హక్కు లేదనే భావం సడలించుకుని పల్లె ప్రజల డబ్బుతో పైకెక్కలాడుతున్నామని సంగతి గుర్తించాలని సవినయంగా మనవిచేస్తున్నాను. వారు చెల్లించే కోటానుకోట్ల రూపాయిల డబ్బుతోనే బ్రతుకుతున్నారు, కులుకుతున్నారు. ఒక్కొక్క ఛేర్మెన్ కింద ఎంతంత ఖర్చు అవుతుందో ఆలోచించండి. ఇవంతా ఎవరిస్తున్నారు ? పల్లె ప్రజలు. అది అర్థంచేసుకోకపోతే మనవారినే తృప్తిపరచాలి. మనం బాగుపడాలనే భావం ఉంటే అది మంచిది కాదని ప్రజలను ధోకా చేసినట్లు అవుతుందని మనవి చేస్తున్నాను. 1976-77 సంవత్సరానికి రోడ్డు రవాణా కింద వాహనాల కింద 29 కోట్ల 94 లక్షలు వచ్చినట్లు చూపించారు. ఖర్చు చాలా తక్కువ ఉంది. 72 లక్షల 49 వేలు ఖర్చు కాగా 28 కోట్లు చిల్లర మిగిలి ఉంది. దీనినుంచి పెచ్చు మొత్తాలు రోడ్ల కొరకు ఎందుకు ఇవ్వకూడదని అడుగుతున్నాను. రోడ్ల మీద తిరిగే వాహనాల వల్ల వచ్చే టాక్స్‌లో ఎక్కువ భాగం రోడ్లకు ఎందుకుఇవ్వరు? రోడ్లకై ఆర్టిసి వారు నామినల్‌గా కొంత డబ్బు ఇస్తారు తప్ప పెచ్చు భాగం రావడం

లేదు. హెచ్చు భాగం ఇంటిలోనుంచి ఇస్తే వాహనాలు తిరగడానికి వీలుగా రోడ్లు బాగుపడతాయి. భవిష్యత్తులో ఈ కేటాయింపు ఎక్కువ చేసుకోడానికి ప్రయత్నం చేయాలని నేను కోరుతున్నాను. ఇంతకు ముందు ఒక పర్యాయం హైదరాబాదు బాగా ఉన్నప్పుడు వివరించాను. లారీలమీద జరుగుతున్న దోపిడీ గురించి ఒక్క పర్సంటు ఐనా తగ్గిందా అంటే లేదు. హైదరాబాదు చాటగానే పట్టపగలే చెయిర్ వేసి ఎస్ ఐ. కూర్చుంటాడు. పోలీసులు ఉంటారు. రాత్రివచ్చే దొంగలు కారు, నక్సలైట్లు కారు. వారిని మించినవారు వీరు. రేయింబవళ్లు ఇదే పని. పోలీసు స్టేషను ఉన్న ప్రతిచోట, పోలీసు ఔట్ స్టేషను ఉన్న ప్రతిచోట ఇదే పరిస్థితి. లారీ యజమానులకు ఎంత కష్టం కలిగిస్తున్నారంటే వారిలో చాలామంది ఆ వృత్తి మానుకోవలసివస్తున్నది. ఇంత సిబ్బంది ఉన్నప్పటికి ఇంత ఆదాయం వస్తున్నప్పటికి ఏమైనా దీనిని అరికట్టడానికి ప్రయత్నం చేస్తున్నారా? ఒక్కరోజు టాక్సు చెల్లించడం ఆలస్యమైతే పెనాల్టీ వేస్తారుకదా. లారీని పట్టుకుంటారు. జరిమానాలు వేస్తారు. కోర్టులచుట్టూ తిప్పుతారు. లంచాలు బహిరంగంగా తీసుకుంటుంటే వీరిపై ఏ విజిలెన్స్ ఉండదా? వారిపై అది పని చేయదా? ప్రభుత్వానికి ఇదేమయినా గౌరవప్రదమా అని ప్రశ్నిస్తున్నాను. ఇద్దరు మంత్రులకు నేను చూపించాను. ఏమి చేస్తామని నవ్వారు. ఇంత బలహీనమైన పరిస్థితులలో ఉంటే ఎప్పుడు సంస్కరించబడుతుంది? ఎట్లా పరిష్కరించబడుతుంది? దీనిని గురించి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోతే కష్టనష్టాలు ఏర్పడుతాయని మనవి చేస్తున్నాను. రోడ్ల విషయంలో మొత్తంమీద యీ శాఖ బాగా పని చేయాలనే ఉద్దేశం కనబడుతోంది. కష్టపడుతున్నారు. ఐదవ ప్రణాళికలో సవరించిన అంచనాల ప్రకారం 89 కోట్ల 26 లక్షల రూపాయలు మనకు కేటాయింపు జరిగింది. ఇప్పటికి రూ. 14,72,73,000 లు ఖర్చు ఐనట్లు లెక్క చెప్పారు. మిగిలింది 14 కోట్ల 53 లక్షలు ఉన్నాయి. ఈ డబ్బు 18 కోట్లనుంచి 20 కోట్లవరకు పెంచారంటే ముఖ్య మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పెంచగలిగారని చెప్పవచ్చును. కాని ప్రస్తుతం మన రోడ్లు ఉన్న అధ్వాన్న పరిస్థితికి 29 కోట్లు కాదు, మరొక 50 కోట్లు అయినా సరిపోయే పరిస్థితి లేదు. మెయింటెనెన్స్‌కుకూడా సరిపోని పరిస్థితి ఉంది. క్రొత్త రోడ్లద్వారా ఈ పరిస్థితులు బాగు చేసుకోడానికి ఈ డబ్బు సరిపోదని అనుకుంటాను. మన రాష్ట్రానికి రోడ్ల అవసరం గురించి ప్రత్యేకించి చెప్పవలసిన పని లేదు. ఈరోజు వరకు తాలూకా కేంద్రాలకు బ్లాక్ టాప్డ్ రోడ్లు లేవు. వేయబడిన మెటల్ రోడ్లపై కార్లు వెళ్ళాలంటే మా కార్లయితే విరగడమో ఎట్లాగో జరుగుతుంది కాని మంత్రుల కార్లయితే పది మైళ్లు వెళ్ళేసరికి వెనుక యాంబులెన్స్ రావలసిందే. మంత్రులెవరయినా తాలూకా కేంద్రాలకు రావలసివుంటే వేలు ఖర్చుచేసి మొరంవంటిదేదో పోస్తారు. మంత్రిగారు టిటర్న్ కాగానే ఆ దుమ్ముకూడా వారి కారుతోనే లేచిపోతుంది. మరునాటినుంచి యథాప్రకారం. మంత్రిగారికి కొన్ని రోడ్ల పేర్లు చెప్పి ప్రోగ్రాం యివ్వకుండా వాటిని చూడాలని రిక్వెస్ట్ చేసాను. తాలూకా కేంద్రాలలోని రోడ్ల గతి యిట్లావుంటే మిగతా రోడ్ల సంగతి ఎందుకు? ఎక్కడయినా వాగు దాటిపోవడానికి అవకాశం లేకపోతే కల్వర్ట్ కాని కనీసం రెండు పైపులు వేసి శాశ్వతంగా నైనా చేయించవలసిందని మొరపెట్టుకోవలసిన పరిస్థితులున్నాయి. మంత్రిగారు వెంటనే శ్రద్ధతో ఆర్డర్లు వేస్తారు. గవర్నమెంటు అంటే నేక్రకొరియటు

కదా. అక్కడనుంచి రిప్లయిలు వస్తాయి ఫండ్సు లేవని, ఉన్నప్పుడు ఆలోచిస్తామని. మంత్రిగారు వేసిన ఉత్తరువుకే మైనస్ వాల్యూ, నో ప్లస్ వాల్యూ. ఇటువంటి పరిస్థితులు మీకుకూడా వస్తూంటాయి. జిల్లాలలో కొన్ని లక్షల రూపాయిలతో బాగుబడి ఉపయోగించే రోడ్లు వేయకపోతే ప్రజలు ఎంత బాధపడతారో అలోచించాలి. ముఖ్యమంత్రిగారు చూచారు. కొల్లాపూరు రోడ్డు విషయం చెబుతాను.

శ్రీ జె. వెంగళరావు :—కొల్లాపూరుకు స్వతంత్రం వచ్చినతరువాత బ్రిడ్జి మొదలు పెట్టాం, తారురోడ్డు వచ్చింది, టి బి. పెట్టారు, జూనియర్ కాలేజి వచ్చింది. ఇన్ని సంవత్సరాలుగా రంగదాసుగారు శాసన సభ్యుడుగా ఉన్నారు. రెండు సంవత్సరాలుగా ఏమి జరిగిందో చెప్పండి. 1-10 p.m.

శ్రీ కె. రంగదాసు .—నేను అన్నీ చెబుతాను మంచీ చెడూకూడా. వారు వేర్పాటు చేసిన రోడ్డు 45 కి.మీ. అందులో 22 కి.మీ. దాదాపు 6 సంవత్సరాలుగా బ్లాక్‌టాప్ చేసారు. 15 లక్షలు ఖర్చు చేసారు. అక్కడనుంచి 28 కి.మీ. పోతే కొల్లాపూరు వస్తుంది ఆ 28 కి.మీ. ముఖ్యమంత్రిగారి కారు రాలేదు ఏదుమ్మో వస్తేతప్ప. ఆర్ టి సి. బస్సులు కొట్టుకుపోతారు కాని ప్రయివేటువాడు పోవాలంటే గాంగ్ పెట్టుకుని మన్ను వేసుకుంటూ పోవాలి. చాలా అధ్వాన్నమయిన పరిస్థితిలో వుంది. పోయిన సంవత్సరంనుంచి ప్రయత్నం చేస్తున్నాం. చివరకు తెలింది ఏమిటంటే—ఆర్డర్లు వేసాము, అవుతుందని. ఆరు సంవత్సరాలలో ఆగ్థం ఐనది. ఇప్పుడు మిగతాదానికి బాధ్యత వహించక వెళ్లిపోతాం అంటున్నారు.

శ్రీ సిహెచ్. వెంకట్రావు :—మేము ఎక్కడా వెళ్ళిపోతాం అనలేదు. వారే ఊహించుకుంటున్నారు.

శ్రీ కె. రంగదాసు :—మిగతా భాగం బ్లాక్‌టాప్ అయేట్లు చూడండి. నిన్న రాజారాంగారు సోమిలి అణువిద్యుత్ కేంద్రం వేర్పాటుకు అనువైనచోటు అని చెలవిచ్చారు. ఎప్పుడైనా అధికారులు రావాలన్నా మంత్రులు రావాలన్నా సోమిలికు వెళ్ళడానికి అదే రోడ్డు దీనిని దృష్టిలోపెట్టుకుని బాగుచేయించాలని కోరుతున్నాను. ఎన్నాళ్లనుంచో లేని మరమ్మత్తులు చేయించాము అన్నారు. తప్పకుండా చేయించారు.నా ఒక్క నియోజకవర్గంలానే కాదు. ఇతరనియోజకవర్గాలలో యింతకంటె ఎక్కువ చేసినా నేను తృప్తిపడతాను నాకు ఎక్కువ చేయలేదని నేను షికాయత్ చేయడం లేదు. అందరికి అవసరమైన ఈ రోడ్డును బాగు చేయవలసిందిగా కోరుతున్నాను. హైదరాబాదు నుంచి నాగర్ కర్నూలు వరకు ఒక రోడ్డు ఉంది. దిండినది కూడా అక్కడ ప్రవహిస్తున్నది అక్కడ ఒక బ్రిడ్జికడితే హైదరాబాదు నుంచి నాగర్ కర్నూలు వరకు చాలా దగ్గర రోడ్డు అవుతుంది. బస్సులు నడపడానికి అవకాశం ఉంటుంది దీనిని తీసుకోవాలని కోరుతున్నాను, రంపత్ వేటకు నమీపంగా ఉంటుంది. భవనాల విషయంలో తాలూకా కేంద్రాలలో హాస్పటలు బిల్డింగ్స్ చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. మెయింటెనెన్స్ లేకుండా వర్షాకాలంలో పడిపోయే దశలో ఉన్నాయి. కనుక ఉన్న వాటిని మెయింటేన్

చేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. మిత్రులు అనేక విషయాలు చెప్పారు. వాటిని చర్విత చర్వణంగా కాకుండా పోర్ట్స్ గురించి రెండు మాటలు చెప్పి ముగిస్తాను. మనకు 8 రేవులున్నాయి. వాటిలో విశాఖపట్టణం మన మేనేజి మెంటులో లేదు. మిగిలిన వాటికి మన ఆధ్వర్యంలో ఉన్న వాటికి ఎక్కువ సౌకర్యాలు కల్పించి ఎగుమతి దిగుమతి వ్యాపారం జరిగేట్లు రెండు ముడు మంచి రేవుల విషయమై శ్రద్ధ వహించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

1-20 p.m.

శ్రీ సిహెచ్. వెంకట్రావు :— అధ్యక్షా. ఈ రోజున రోడ్లు, ట్రాన్స్‌పోర్టు డిమాండ్లపై మొత్తం 15 మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. ప్రత్యేకించి 11 మంది రోడ్ల గురించి మాట్లాడారు. చాల సూచనలు చేశారు ఎక్కువ మంది సభ్యులు చెప్పి ది ప్రధానంగా రోడ్డుల ఆవశ్యకతను గుర్తించి ఇంకా రోడ్డులు ఎక్కువ తీసుకోవల్సిన అవసరం ఉంది. డెవలప్ చేయవలసిన అవసరం ఉంది, దానికి రోడ్ను కొరకు ఇచ్చిన నిధులు చాలడం లేదు, ఇంకా ఎక్కువ నిధులు ఇవ్వాలి అని ప్రధానంగా చెప్పారు. దీనితో ప్రభుత్వం కూడా పూర్తిగా ఏకీభవిస్తోంది. ప్రభుత్వానికి ఉన్న ఆర్థిక వనరులు దృష్టిలో పెట్టుకుని సుమారు 850 రూపాయలు ఒక్క ఇరిగేషను, పవరు, మైనరు ఇరిగేషను మొత్తం మీద మల్టిపర్పస్ ప్రాజెక్టులకొరకు చేశాము. దీని వల్ల మిగిలిన సెక్టారును మనం ఎక్కువ చేసుకోలేక పోతున్నాము. అయినా మనం ముఖ్యమంత్రిగారు, మన ఆర్థిక శాఖామంత్రిగారు, రోడ్డుల యొక్క ప్రాధాన్యత గుర్తించి గత ప్లానులో కన్నా ఈ ప్లానులో ఎక్కువ పెట్టాము. ఇప్పుడే మన రంగరాజుగారు వైండప్ చేస్తూ చెప్పారు 4వ ప్లానులో ఓరిజినల్‌గా ప్లాను 10 కోట్లో ఎంతో ఉంటే 5వ ప్లాను 18 కోట్ల రూపాయల క్రింద ఉంటే దానిని సుమారు 29 కోట్ల రూపాయలకు రివైజు చేసి ఎన్‌హాన్సు చేసి అట్లా ఎన్‌హాన్స్ అయిన దాంట్లో ఆర్ అండ్ బి కి కూడా డ్యూ షేరు ఇచ్చి కొంతవరకు న్యాయం చేయడం జరిగింది. జరిగిన ఈ న్యాయానికి నేను ముఖ్యమంత్రిగారిని ఆర్థిక మంత్రి గారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను జరిగిన దానికన్నా ఇంకా ఎక్కువ జరగవలసినది ఉందని గౌరవసభ్యులు చెప్పినదానితో నేను ఏకీభవిస్తున్నాను రోడ్ను గురించి చాలమంది సభ్యులు చెప్పారు. రోడ్డుల విషయంలో ఒక్క లోపము మూలము కొట్టవచ్చినట్లుగా కనబడుతూ ఉంది. ప్లానింగు కమిషన్ వారు రోడ్డులు అన్‌ప్రొడక్టివ్ అని కేటగరైజ్ చేయడం దురదృష్టకరంగా పరిణమించింది. మరి నేషనల్ లెవెలులో గాని స్టేటు లెవెలులో గాని ఎలొకేషన్ కావాలి అన్నప్పుడు అది అన్ ప్రొడక్టివ్ అన్న తరువాత మనం ప్లానింగు కమిషన్ అప్రూవల్ రాకుండా ప్లాను ఎలాకేషన్ గాని మిగిలిన మెయిన్ సెక్టార్స్ గ్రాంటు గాని ఎక్కువ తీసుకోలేక పోతున్నాము. దానిని కొంతవరకు సవరించవలసిన అవసరం ఉన్నది మరి ఇప్పుడే కొత్తగా ప్లానింగు కమిషన్ రీకాన్‌స్టిట్యూట్ చేశారు. కొత్త వారు వచ్చారు. వారు కూడా బహుళ: పుర పరిశీలించి రోడ్డుకి నేషనల్ లెవెల్ లో ఎక్కువ ప్రయారిటీ ఇస్తారని ఇవ్వవలసిన అవసరం ఉండని కనీసం రేవ ప్లానులోనైనా

రోడు డెవలప్ మెంటు ప్లానుగా తయారు అవుతుందని నేను ఆశిస్తున్నాను. 6 వ ప్లానులో కూడా రివ్ హైవేనాన్ కమిషన్ రికమెండేషన్స్ ప్రకారం 74–75కి 10వన్నర కోట్ల రూపాయలు మనకు ఉన్న మైలేజి ప్రకారం—అప్పుడు మనకు22 వేలకిలో మీటర్లు ఉన్నదిదానికి 10 కోట్లు మంజూరెన్ గ్రాంటు కావాలి అని అన్నప్పుడుమన ఆర్థికవనరులు, డబ్బు మనకు 7 న్నర కోట్లు రూపాయలు శాంక్షన్ చేసుకున్నాము. కాని 1975–76 వ సంవత్సరం నుంచి వారు ఏ రేటు నిర్ణయించారో దానిని బట్టి మనం 10.86 రావాలి అనుకున్నాము. 10.83 కోట్లు రూపాయలు ప్రభుత్వం కేటాయించింది 1976–77 లో 15 కోట్లు రూపాయలు కేటాయించారు. ఈ సంవత్సరం 14 కోట్ల రూపాయలు మంజూరెన్స్ గ్రాంటు క్రింద మనకు వస్తుంది. ఇది ఇంతకుముందు దానికన్న రెట్టింపు అయినట్లు మనకు కనిపించినా మనకు ఉన్న లేబరు చార్జీలు మెటల్ చార్జీలు పెరిగి ఖర్చులు పెరగడం వల్ల మనం అశించిన కార్యక్రమాలు చేయలేకపోతున్నాము. దానితోపాటు ఇంతకుముందు మనవి చేసినట్లుగా 22 వేల కిలోమీటర్లు రాష్ట్రంలో ఆర్. అండ్ బి. క్రింద ఉండే దానిని ఇంతకుముందు తీసుకున్న రోడ్లు కన్నా 74–75 వ సంవత్సరం, ఎక్కువ మంది శాసన సభ్యులు తరువాత కోరిన దానిమీద ఆ జిల్లాకు ఆ జిల్లాలలో పంచాయితీ రాజ్ నుంచి ఆర్ అండ్ బి శాఖకు తీసుకోవాలి అని ఎక్కువగా ఒత్తిడి ఉండడం వల్ల, న్యాయమైన కోరిక అవడం వల్ల సుమారు 4 వేల కిలోమీటర్ల రోడ్డులు తీసుకున్నాము. మళ్ళీ ఈ సంవత్సరం కూడా ఇంకో మూడు వేల కిలోమీటర్లు దాకా, శాసన సభ్యులు కోరికపై తీసుకోవాలని ప్రభుత్వ ఆలోచనలో ఉంది. ఇంతకన్న తీసుకుంటే తప్పనిసరిగా గ్రాంటు ఎక్కువ కావలసిన అవసరం ఉంటుంది. అయినా గ్రాంటు లేదని చెప్పి తీసుకోకుండా ఆపడానికి అవకాశం ఉండదు కాబట్టి అవి తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయం జరుగుతోంది. చాలమంది శాసన సభ్యులు వారి వారి నియోజక వర్గాలలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల గురించి చెప్పారు, ఇంకా చేయవలసినది చెప్పారు. ఇప్పుడే రంగదాసుగారు వారి నియోజక వర్గంలోని రోడ్డుల గురించి చెప్పారు ఇంతకుముందెన్నడూ జరగనంత అభివృద్ధి కార్యక్రమాలు ఈ రెండుమూడు సంవత్సరాలలో రోడ్డుల భవనాల శాఖలో జరిగాయని నిశ్చయంగా చెప్పగలము. ఎక్కడైనా ఒక్కచోట వారి నియోజకవర్గాలలో జరగలేదు అంటే ఒప్పుకోవచ్చు గాని, వారి నియోజక వర్గంలో చేయవలసిన కార్యక్రమం చేయలేదు అంటే ఒప్పుకోవచ్చుగాని మొత్తము మీద అనేక చోట్ల కొన్ని కోట్ల రూపాయలు బ్రిడ్జెస్ శాంక్షన్ చేశాము. ఇదివరకు ఎప్పుడూ జరగనంత కార్యక్రమం జరిగింది. ఇంకా జరగవలసిన కార్యక్రమం కూడా ఎక్కువగానే ఉంది. పాలవెల్లి గారు మాట్లాడారు. విశాఖపట్టణం జిల్లాలో మూడు బ్రిడ్జిలు శాంక్షన్ చేయడం జరిగింది. అవి ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. ఇంకా చేయవలసిన కార్యక్రమాలు ఉన్నాయి. పాలవెల్లిగారు ఇంకా రోడ్స్‌ని తీసుకోవాలి అన్నారు. అవి తీసుకునే కార్యక్రమాలు కన్సిడరేషనులో ఉన్నాయి. నల్లగొండ, గుంటూరు జిల్లాలను కలిపేదానికి కృష్ణానదిమీద ఓడపల్లి పొందుగుల దగ్గర ఒక బ్రిడ్జి శాంక్షన్ చేయాలని పెద్దలు నాగిరెడ్డిగారు అన్నారు. వారు ఈ డిమాండు మీద

మాట్లాడలేదు గాని ఇంతకముందు క్వశ్చన్ వేశారు. అది చాలా ముఖ్యమైన బ్రిడ్జి, దానిని రెండు నెల్లో శాంక్షన్ చేస్తామని ఈ సందర్భంలో వారికి నేను మనవిచేస్తున్నాను. ఇది చాల ముఖ్యమైన బ్రిడ్జి. మద్రాసుకి విజయవాడకి డైరెక్టుగా ఒక 80, 40 మైళ్ళు డిస్టెన్స్ కూడా తగ్గుతుంది కాబట్టి ఇది మనం తీసుకోవలసిన అవసరం ఉందిఅనే ఉద్దేశంతో దానిని కూడా శాంక్షన్ చేయడానికి ప్రభుత్వ నిర్ణయం తీసుకుందని మనవి చేస్తున్నాను. ఆర్.టి.సి.కి రోడ్డులకు అవినాభావ సంబంధం ఉంది రోడ్డులు మంచిగా ఉన్నప్పుడే ఆర్.టి.సి కి బాగా ఎఫిషియంటుగా చేయడానికి అవకాశం ఉంటుంది. దానితోపాటు దానికి వేర్ ఆండ్ టేర్ తగ్గించడానికి వీలు ఉంటుంది. ప్రొఫిట్స్ కూడా ఇప్పుడు ఉన్న దానికన్నా ఎక్కువ రావడానికి అవకాశం ఉంటుంది. ప్రయాణీకులకు కూడా సౌకర్యం ఎక్కువ ఉంటుంది. అందుచేత ఆర్.అండ్.బి.కి ఆర్.టి.సి.కి కోఆర్డినేషన్ ఉండాలి అనే ఉద్దేశంతోనే ఇదివరకు లేకపోయినా రెండు సంవత్సరాల క్రితము ఆర్.టి.సి. బోర్డులో ఆర్.అండ్.బి.కి సంబంధించిన చీఫ్ ఇంజనీరుని కూడా బోర్డులో డైరెక్టరుగా చేయడం జరిగింది. ముందు ముందు ఈ కార్యక్రమం కోఆర్డినేషన్‌తో జరుగుతుంది అని సభవారికి నేను మనవి చేస్తున్నాను. మనకు ఉన్న 2,100 లో మీటర్లకు గవర్నమెంటాఫ్ ఇండియా గ్రాంటుక్రింద ఇస్తున్నారు. ఈ గ్రాంటు ఆశించిన మేరకు లేదు. తక్కువగా ఉంది. దీనిని నేషనల్ లెవెల్ లో కూడా ప్రయారిటీ తక్కువ ఇవ్వడంవల్ల బోర్డరు రోడ్డులకు ఎక్కువ గ్రాంటులు ఇవ్వడం వల్ల మన నేషనల్ హైవేస్ కి ఇచ్చే గ్రాంటు కొంత తగ్గింది. అయినా ఉన్న దానిని పరిమితం చేసుకొని రోడ్సు అభివృద్ధి చేసుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఈ సంవత్సరం ఎక్కువ కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని అడిగాము. అదీ కాకుండా రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న ముఖ్యమైన రోడ్డులు—కట్ మోషన్స్ ఇచ్చిన గౌరవ సభ్యులు కూడా కొంతమంది చెప్పారు. కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి రాష్ట్రప్రభుత్వం అన్ని ప్రధానమైన మార్గాలను నేషనల్ హైవేస్‌గా మార్పించ లేకపోయింది అని విమర్శించారు. అది వాస్తవం కాదు. గత మూడు నాలుగు సంవత్సరాలనుంచి ముఖ్యమంత్రిగారు నేను కూడా పదే పదే ఢిల్లీలో ఆ శాఖకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ మంత్రులతోనూ ప్రధాన మంత్రితోనూ మన రాష్ట్రంలో ఇంతవరకు నేషనల్ హైవేస్‌గా తీసుకోలేదు, తీసుకోవలసిన అవసరం ఉంది అని అనేకమార్లు చెప్పడం జరిగింది. కాని అక్కడ కూడా ధనాభావము వల్ల దేశం మొత్తం మీద ఏ రాష్ట్రంలోనూ ఒక్కమైలు కూడా తీసుకోలేదు కాబట్టి మన రాష్ట్రంలోనూ తీసుకోలేదు. అందుచేత ఈ సంవత్సరం అయినా కనీసం తీసుకోవాలని మళ్ళీ మన స్టేట్ గవర్నమెంటునుంచి నాలుగు రోడ్డులు నేషనల్ హైవేస్‌గా కన్వర్టు చేయాలని రికమెండు చేయడం జరిగింది. దానిని ఈ సంవత్సరమైనా కొంతవరకు కేంద్ర ప్రభుత్వం సానుభూతితో ఆలోచించి కొన్ని రోడ్డులు అయినా తీసుకుంటారని ఆశిస్తున్నాను అదీ కాకుండా స్పెషల్ రోడ్డు ఫండు అని గ్రాంటు ఉంది. దానికి కొంత గ్రాంటు మనకు కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తుంది. దాని క్రిందకొన్ని స్కీములు శాంక్షన్ చేస్తున్నాము. ఎకడమిక్ ఇంపార్టెన్స్ క్రింద ఈ మధ్య ఇంకా ఏమారు 7,8 వెలల క్రితము మనకు 2.90 కోట్ల రూపాయలకు ప్రత్యేకంగా

మూడు స్కీములు శాంక్షన్ చేశారు, అవి మనం యి. అండ్ ఇ స్కీముల క్రింద చేక్ చేసుకున్నాము తిరుమలయ్య గారు విశాఖపట్నానికి రైల్వే బ్రిడ్జి కావాలన్నారు. పీటర్ పాల్ గారు గుంటూరు టౌన్‌కి ఒకటి కావాలి అన్నారు గౌరవసభ్యులు కొంత మంది నిడుబ్రోలుకి కావాలన్నారు. విజయశిఖామణి గారు వారు రాజీనామా ఇచ్చిన దాంట్లో ఒక కండిషన్ ఏదో చెబుతున్నారు. ఆ కారణం అయి ఉండదుగాని తిరుపతికి కావలసిన బ్రిడ్జి ఎప్పుడో అనుకున్నాము శాంక్షన్ కూడా జరుగుతోంది. రైల్వే వారు నిధులు కేటాయిస్తామని అన్నారు. ఆ బ్రిడ్జికూడా పూర్తి అవుతుంది ఇంకా మన రాష్ట్రంలో చేయవలసిన ఓవర్ బ్రిడ్జిలు చాల ఉన్నవి. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు చాల తక్కువగా వస్తున్నాయి. స్టేటుగవర్నమెంటుకి ప్రోబ్లమ్ లేదు. నంబర్ ఆఫ్ ఓవర్ బ్రిడ్జస్ తీసుకోడానికి సిద్ధముగా ఉన్నాము. కాని కేంద్ర ప్రభుత్వంలో వారికి నిధులు తక్కువగా ఉండడం వల్ల మీరు ముందుకు పోతున్నారు, కో ఆర్డినేషన్ లేదు, మీతో బాటు మేము రాలేక పోతున్నాము. మీరు ముందు శాంక్షన్ చేస్తే మేము శాంక్షన్ చేసే పరిస్థితిలో లేము అని చెప్పడం వల్ల మనం ఎక్కువ ఓవర్ బ్రిడ్జిస్ తీసుకోలేక పోతున్నాము. కేంద్ర ప్రభుత్వం డబ్బు ఇస్తే మాత్రం తీసుకోడానికి సిద్ధముగా ఉన్నాము. శ్రీ వంకా సత్యనారాయణగారు షుగర్ ఫ్యాక్టరీస్ గురించి చెప్పారు. నేను వారితో ఏకీభవిస్తున్నాను. షుగర్‌కి మనం చాల ఇంపొర్టెన్స్ ఇస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా డైరెక్టరేటు పెట్టి షుగర్ ఫ్యాక్టరీస్ ఎన్ కరేజి చేసి రైతులను ప్రోత్సహించి ఫ్యాక్టరీ పెట్టేవారికి కూడా కొన్ని కన్సెషన్స్ ఇచ్చి కో-ఆపరేటివ్ సెక్టార్‌లో షుగర్ ఫ్యాక్టరీస్ పెట్టి చేయాలి. అంతర్జాతీయంగా మనకు మార్కెట్ ఎక్కువ ఉంది కాబట్టి షుగర్ ప్రొడక్షను ఎక్కువ చేయాలి. కేన్ ప్రొడక్షన్ ఎక్కువ చేయాలి అని చూస్తున్నాము. దానికి తగినట్లు రైతుకి కూడా సౌకర్యం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. షుగర్ ఫ్యాక్టరీ ఏరియాలో రోడ్సు ఎక్కువగా డెవలప్ చేయాలి. దానికి ఎక్కువ గ్రాంటులు ఇవ్వాలి. అంతకు ముందు ఎంత కలెక్టు చేసినా ప్రతి సంవత్సరం 50 లక్షల రూపాయలు ఇస్తున్నా దానిని మన ముఖ్యమంత్రిగారే ఆర్థిక శాఖా మంత్రిగారు 50 శాతం రోడ్సుకి ఇవ్వడానికి ఒప్పుకున్నందుకు చాలా సంతోషం. కాని అది కూడా చాలదు అని గౌరవసభ్యులు చెప్పినదానితో నేను ఏకీభవిస్తున్నాను.

Sri S. Jaipal Reddy :—On a point of order, Sir. Time and again, our hon, Minister is referring to the Finance Minister and the Chief Minister in very kind terms. The fact is that is a Cabinet system of Government on the principle of collective responsibility. The Minister is speaking for the entire Cabinet. How does the question of one Minister thanking the Chief Minister or another Minister arise? Is it in order.

Mr Deputy Speaker:—I think there is no point of order.

Sri S. Jaipal Reddy:—In his speech of 10 minutes, the Minister has thanked the Finance Minister and the Chief Minister a number of times. It is a Cabinet system of Government on the principle of collective responsibility. When the Minister is giving his reply, he

is doing so onbehalf of the entire Government· How can one Minister thank another Minister?

Mr. Deputy Speaker:-But no body can stop him

1-30 p.m.

Sri A. Sriramulu:—Another part of the same point of order, Sir. The hon. Minister for Public Works is agreeing with the suggestions and comments of the members in regard to the discussion. But he is shifting the responsibility on to the Finance Minister and the Chief Minister· There, again, collective responsibility comes. He is agreeing that the road conditions are bad, he is agreeing that sugar cane roads are to be developed.

(శ్రీ జె. వెంగళరావు :—ఇందులో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఎక్కడవుంది?

Sri A. Sriramulu – I would suggest that some of us should look into the parliamentary system and practice as to the Cabinet form of Government. One Minister is trying to shift the responsibility on to the other Minister· It is a joint responsibility.

Sri Ch.Venkat Rao—I am not discliming any joint responsibility గౌరవ సభ్యులు శ్రీరాములుగారు ఇట్లా మాట్లాడటం న్యాయంకాదు. కన్సర్న్డ్ మినిస్టరు, ముఖ్యమంత్రిగారు ఏ డిపార్టుమెంటు వ్యవహారం అయినా చూడాలి. అది-ఈవెన్ దిస్ విల్ బి ఎప్రూవ్డ్ బై ది క్యాబినేట్.

Sri A. Sriramulu —We are not concerned with the movement of the files or discussions among the Ministers. we are concerned with the allotment and performance.

(శ్రీ సిహెచ్. వెంకట్రావు :—దీనిని మంచిగా తీసుకోవాలి.

Sri C. V. K. Rao—Is he such a helpless Minister that he cannot do any thing without the blessing of the Chief Minister and Finance Minister? If so we appreciate that position.

(శ్రీ సిహెచ్. వెంకట్రావు :—ఎవరు ఏమర్థంలో అందరకూ తెలుసు. Definitely there is justification for more grants; but there is no possibility at the present. మిగిలిన రోడ్లు, బ్రిడ్జెస్ తీసుకుంటున్నాము. ఈ సంవత్సరం ఇంకా ఎక్కువ గ్రాంట్స్ ఇచ్చి వాటిని సరిగా యుటిలైజ్ చేయడానికి కృషి చేస్తాము. సభ్యులు విమర్శలు చేయక చక్కని సలహాలు ఇచ్చినందుకు అభినందిస్తున్నాను. రంగదాస్‌గారు బ్రిడ్జి విషయం చెప్పారు. బ్రిడ్జి అంటే రెండు మూడు పైపులు వేస్తే అయ్యేది కాదు. లక్షల కొలది డబ్బు అవుతుంది. చిన్న బ్రిడ్జిలు అయితే తొందరగా కట్టవచ్చు. పెద్ద బ్రిడ్జి అయితే ప్లాన్ ఎప్రూవ్ కావాలి. డబ్బు శాంక్షన్ కావాలి. It will take some time but definitely all the necessary and important bridges will be constructed, Sir. కట్ మోషన్స్‌ను ఇచ్చిన సభ్యులు వాటిని ఉపసంహరించుకొని డిమాండును పూర్ణంగా ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

(శ్రీ పి. జనార్ధనరెడ్డి:— గత సంవత్సరం ఎస్టిమేట్స్ కమిటివారు కాజీపేట, రామగుండం కలిపే మానేరు మీద బ్రిడ్జి కట్టాలని చెప్పారు. ఎన్ని పైరవీలు చేసినా ఇంతవరకూ దానిని మొగలుపెట్టలేదు. యు రెక్వెస్ట్ ది కమిటి రిపోర్ట్ మెండేషన్స్.

శ్రీ సి. వి. కె. రావు:— స్టేట్ రోడ్స్ మెయిన్‌టెయిన్ చేయడానికి కేంద్రప్రభుత్వ నార్మ్స్ ప్రకారం 25 కోట్లు కావాలని నిర్ణయించారని చెప్పారు. వాని వీరి దగ్గర 14 కోట్లు వుంది కనుక చేయలేకపోయామని చెప్పారు. అంటే పది కోట్ల వరకూ రోడ్లు రిపేరు చేయకుండా అట్లాగే వుంచుతారా?

శ్రీ వంకా సత్యనారాయణ:— సుగర్ ఫ్యాక్టరీచుట్టు వున్న రోడ్డు మీద బ్యాన్ వుంది. 165 రూపాయలు చెల్లిస్తేకాని సీజన్‌లో లారీలను ఎలా చేయడంలేదు. షుగర్ ఫ్యాక్టరీలకు లారీలను ట్రక్కులను పోవటానికి వీలుగా ఆ బ్యాన్‌ను తొలగించాలని నేను స్పెసిఫిక్‌గా చెప్పాను. హైవేలో నర్సాపురం-విడదవోలు మధ్య కాకరవర్రు వంతెనను శాంక్షన్ చేశారు. బడ్జెటులో ఎలాట్‌మెంట్ లేదని మా దృష్టికి వచ్చింది. హౌస్‌లో కమిట్ అయ్యారు కనుక దానిని ఎలాగైనా ప్రొవైడ్ చేస్తారా?

శ్రీ సిహెచ్. వెంకట్రావ్ :— సమయం లేదు కనుక వివరంగా సమాధానం చెప్పకపోయినా గౌరవ సభ్యులు చెప్పిన వాటినన్నిటిని నోట్ చేసుకొని వాటిని చేయడానికి ప్రయత్నిస్తామని హామీ ఇస్తున్నాను. ఈశ్వరీబాయ్‌గారు చెప్పినవాటిని దృష్టిలో పెట్టుకుంటాము. జనార్ధనరెడ్డిగారు చెప్పిన మానేరు బ్రిడ్జి విషయంలో పీజిబిలిటి బట్టి, డబ్బును బట్టి లేకవ్ చేయటానికి అవకాశం వుంటే చేస్తాము. వంకా సత్యనారాయణగారు చెప్పినట్లు రాష్ట్రంలో చాలా చోట్ల ప్రాహిబిటెడ్ రోడ్స్ వున్నాయి షుగర్ ఫ్యాక్టరీలకు పోయే రోడ్లకు సంబంధించి ప్రొహిబిషన్ లేకపోతే ట్రాఫిక్ ఎక్కువ అవుతుందని ట్రాఫిక్‌ను తగ్గించటానికి ప్రొహిబిట్ చేశారు. కేన్‌కు సంబంధించి సంవత్సరానికి నాలుగు నెలలు హార్డ్‌షిప్ వుంటుంది. సంవత్సరం నుండి నెల రోజులు తగ్గించి నెలకు ఎంత ప్రొరేటా వుంటుందో అంత కట్టటానికి పర్మిషన్ ఇచ్చాము. ప్రొహిబిటెడ్ రోడ్స్‌ను అభివృద్ధి చేయటానికి, త్వరలోనే ప్రొహిబిషన్ తీసేసి వెహికిల్స్‌కు ఉపయోగపడాలనే ఉద్దేశంలోనే ప్రభుత్వం వుందని మనవిచేస్తున్నాను.

*శ్రీ సి. హెచ్. హనుమయ్య:— అధ్యక్షా, ఈ ట్రాన్స్‌పోర్ట్ డిమాండ్ పట్ల సభ్యులందరూ ఆకర్షితులయినందుకు సంతోషం. ఈ రోజు సభముందు మూడు డిమాండులు వున్నప్పటికి ఎక్కువమై ట్రాన్స్‌పోర్టు డిమాండుపై తీసుకున్నందుకు, విమర్శలు కానివ్వండి, సలహాలు కానివ్వండి ఈ డిమాండు పై 1-40 p. m.
క్కువ చేసినందుకు సభ్యులను అభినందిస్తున్నాను. అధ్యక్షా, 1974వ సంవత్సరంలో ఆర్.టి.సి. ఆదాయం 20 కోట్లు వుండేది. అది 1977 సంవత్సరానికి 29 కోట్లకు పెరిగింది. 1974లో ఆన్ని రకాలైన వెహికిల్స్ లక్షా 5 వేలు వుంటే ఈనాడు లక్షా 49 వేలకు పెరిగాయి, 78—74లో నేషనలైజ్ చేసిన బస్సులు 3044 మాత్ర మే నడిచేవి, ఈనాడు 5138 బస్సులు రోడ్డుమీద వున్నవి. ఆదాయం కూడా అదేరకమైన రేషియోలో వచ్చింది. పెట్టిన పెట్టుబడికి తగిన లాభం రాలేదని చాలామంది మిత్రులు చెప్పారు. లాభము కోరకు పెట్టినటువంటి సంస్థగాదు ఆర్. టి. సి. ప్రజా సౌకర్యాలకు వుపయోగపడేటటువంటిది. 68 కోట్లు పెట్టుబడి పెట్టినా తగినటువంటి ఆదాయం రాలేదని చాలామంది స్నేహితులు చెప్పారు.

(శ్రీ) ఎ. శ్రీరాములు :—జనరల్‌గా రిప్లయి యివ్వవచ్చుననుకోండి మంత్రి గారు. కాని ఓపెనింగు స్పీచులో చాలా సీరియస్ యిరెగ్యులారిటీస్ పాయింటౌట్ చేయడం జరిగింది. ఆ సీరియస్ యిరెగ్యులారిటీస్‌కు మొదట సమాధానం చెప్పి తర్వాత చెప్పవచ్చు. వెహికల్స్ లక్షల్లో పెరిగాయి అంటే మీ కృషివల్ల పెరిగింది గాదు ప్రజల కృషివల్ల పెరిగింది. అందుచేత ఆ సీరియస్ యిరెగ్యులారిటీస్‌కు మొదట సమాధానం చెప్పి తరువాత ప్రోగ్రెస్, అచీవ్‌మెంట్సు గురించి చెప్పవచ్చు.

*(శ్రీ) సి. హెచ్. హనుమయ్య :—ప్రోగ్రెస్ చెప్పిన తరువాత మీరు చెప్పిన వాటి అన్నింటికి చెప్పడానికి సిద్ధంగా వున్నాను, మీరు చెప్పిన దేనిని వదలవలసిన అవసరం లేదు, వదిలిపెట్టం. మిత్రులు 68 కోట్లు పెడితే యీ సంవత్సరం 2కోట్లు లాభం వచ్చింది, నియర్లీ మూడు కోట్లు వచ్చిందని చెప్పారు, ఒకసారి పట్టిక చూడండి. ఈ సంవత్సరము ఉద్యోగస్తులకు-1.88 లక్షలు డి.ఎ. మెర్జెడ్ స్కేల్, డి.ఎ. ఎక్‌స్ట్రా-యివ్వాలన్నప్పుడు, అనేక సౌకర్యాలు కలగజేసినందుకు 1.88 లక్షలు యీ సంవత్సరము వచ్చిన ఆదాయములోనుండి యివ్వడం జరిగింది. మిత్రులు జనార్ధనరెడ్డిగారు చెప్పారు. 5 కోట్ల 17 లక్షలు నికర లాభముగద చెప్పవలసింది అని. నిజమే, పోయిన సంవత్సరానికి కూడా యీ సంవత్సరం డి.ఎ. యివ్వడం జరిగింది. 1975-76 డి.ఎ. యిచ్చినందువల్ల దానిలోనుండి కొంత తగ్గిపోయినటువంటి పరిస్థితి వుంది. అది ఒకటే గాదు, 49 లక్షలు తీసుకున్నారని చెప్పారు మీరు, 49 లక్షలు ఎందుకు తీసుకున్నామంటే చాలా జాగ్రత్తగా ఆలోచన చేసి—మాకు వచ్చినటువంటి మూడు కోట్లు పై చిల్లర లాభం అగుపడుతుంది-అది గనుక-యీ మూడు కోట్ల చిల్లర చూపించినట్టుగా వుంటే ఇన్కం టాక్స్ కట్టవలసివస్తుంది 55 పర్సంటు.

Sri A. Sreeramulu :—On a point of order, Sir. So. the State Government is trying to evade income-tax. It is duping the Government of India. It is a highly derogatory statement.

(శ్రీ) జె వెంగళరావు :—అది గాదు. ఇన్కం టాక్స్ ఎగ్గొట్టాలని కాదు. ఇన్కం టాక్స్ ఎగ్గొట్టాలని ఆయన చెబుతారా? ఇన్కం టాక్స్ కడితే దానిలో మేరు మనకు వస్తుంది, ఎక్కడ పోతుంది, అది గాదు.

(శ్రీ) సి.హెచ్. హనుమయ్య :—మీరేమి పొరపాటు పడవలసిన అవసరం లేదు.

Sri A. Sreeramulu :—It is amazing if not shocking.

(శ్రీ) జె. వెంగళరావు :—ఆయన చెప్పింది పూర్తిగా వినండి. సగం మాట విన్నారు. విన్న తరువాత చెప్పండి.

Sri A. Sreeramulu :—వింటే It is going to be very damaging అందుకని స్టాపు చేశాము.

(శ్రీ) సీహెచ్. హనుమయ్య:—నేను చెప్పిన తరువాత చెప్పండి.

Sri A. Sreeramulu :—I am on a point of order. You have to direct the Minister to resume his seat. This is my point of order :- పబ్లిక్ అండర్ టేకింగ్స్ గవర్న మెంటు అండర్ టేకింగ్స్. వాటిలో వచ్చే ఆదాయం ఒకవేళ నికర లాభం తేలితే ఇన్కం టాక్స్ కట్టవలసిన అవసరం వుంది-అది కట్టాలా కట్టకూడదా అనేది సెపరేట్ క్వశ్చన్ అనుకోండి నికర ఆదాయం ఎక్కువ చూపించ పోవడానికి కారణాలలో యిదొక కారణం చెబుతున్నారు- 49 లక్షలు అంటున్నారు, ఇన్కం టాక్స్ కట్టవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అందుకొరకు తగ్గించామని చెప్పారు. ఇది చాలా డామేజింగు స్టేటుమెంటు. It is not benefitting the dignity of the State Government కనుక హౌస్‌లోకి వచ్చి యిలాంటి స్టేటుమెంటు చేస్తే, ముఖ్యమంత్రిగారు చూడండి, ప్రిస్టేజి దెబ్బ తింటుంది, ప్రొద్దున మన ప్రభుత్వం గురించి మన ఫంక్షన్ గురించి ప్రజలు ఏమనుకుంటారో ఆలోచన చేయవలసిందిగా పాయింటు ఆఫ్ ఆర్డరు యిలాంటి స్టేటుమెంటు మినిస్టరుగారు చేయవచ్చునా?

(శ్రీ జె. వెంగళరావు:—ఆయన పూర్తిగా చెప్పేది వినకుండానే మధ్యలో పాయింటు ఆఫ్ ఆర్డరు అని లేచారు. చెప్పేది అంతా వినండి.

(శ్రీ ఎ. శ్రీరాములు :—చెప్పినదాని గురించి చెబుతున్నాను, దానిని రెక్టిఫై చేసుకోమనండి.

(శ్రీ సి హెచ్. హనుమయ్య :—అధ్యక్షా, గౌరవ సభ్యులు అనుకుంటున్నారు-యిది సెంట్రల్ గవర్న మెంటుకు ఎగ్గొట్టాలనే వుద్దేశముతోచేస్తున్నటువంటిది కాదు. స్టేటు గవర్న మెంటుకు అవసరం కూడా లేదు, స్టేటు గవర్న మెంటుకు కార్పోరేషనుకు సెంట్రల్ గవర్న మెంటు నుండి కొన్ని గ్రాంట్సు వస్తున్నాయి. ఆ ఉద్దేశముతో చేయడం లేదని మనవి చేస్తున్నాను కనుక 49 లక్షలు సర్‌చార్జి ఎక్కువ చేయడం జరిగింది, యీ సర్‌చార్జి మళ్లీ కార్పోరేషనుకు పాసింజరు ఎమినిటీస్ కొరకు గ్రాంటు యివ్వడం జరిగిందని చెప్పబోతున్నాను, మిత్రులు యింకొక రకమైనటువంటి అర్థం తీసుకొని ...

(శ్రీ ఎ శ్రీరాములు :—ఎందుకు చేశారండి.....

(యింటరప్షన్స్)

(శ్రీ సి. హెచ్. హనుమయ్య :—కావచ్చునండి...

Sri A. Sreeramulu :— Kindly verify the record- either from the tape-recorder or the reporter's notes.

(శ్రీ జె. వెంగళ రావు :—ఆయన చెప్పడముతోనే మీరు మొదలుపెడితిరి. సర్‌చార్జి వేశాం 49 లక్షలు తీసుకొని పాసింజర్సు సౌకర్యం కొరకు యిస్తున్నామని చెప్పబోతుంటే మీరు మొదలుపెడితిరి.

(శ్రీ సి.వి.కె. రావు :—ఇది మేడిన్ స్పీచు. ఫస్టు హైము యిచ్చాను, అంత సీరియస్‌గా తీసుకోకూడదని చెప్పాలిగద....

Sri S. Jaipal Reddy :—On a point of order, Sir. In addition o causing damage to the prestige of the Government and reputation

of the Corporation that it has made an attempt of saving itself from Income-tax, he has also committed another mistake. He is guilty of contempt of the House because he has gone back on his own statement. He is denying a statement which he has made on record a few minutes back.

(Mr. Speaker in the Chair)

శ్రీ జె. వెంగళరావు :—ఆయన చేసిన స్టేటుమెంటు 49 లక్షలో 59 లక్షలో సర్‌చార్జి వేసేది పాసింజరు ఎమినిటీస్ కొరకు యివ్వడానికి చేశామని చెప్పారు.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—స్పష్టంగా చెప్పారు.

శ్రీ జె. వెంగళరావు : — లేదు, ఆయన ఆ మాట చెప్పకుండానే మీరు దానిని పట్టుకుంటే ఎట్లా ?

శ్రీ జె. చొక్కారావు:—మంత్రిగారు మాట్లాడేప్పుడు మధ్యలో అలా లేస్తే ఎట్లా ? సర్‌చార్జి వేసేది ఒక ఆర్.టి.సి. కే గాదు, అన్ని బస్సులకు వేస్తున్నారు.

శ్రీ ఎ.శ్రీరాములు:—మాజీ రవాణా శాఖామాత్యులు మాట్లాడవలసిన అవసరము లేదని మా అభిప్రాయం.

శ్రీ జె. చొక్కారావు:—ఆధ్యక్ష, ఆలా మాట్లాడవచ్చా?

శ్రీ ఎ. శ్రీరాములు:—వారు మాజీ ఆమాత్యులు, ప్రస్తుతమున్న ఆమాత్యులు మాట్లాడుకారు. There is record, Sir. This is what transpired in this House just before you came here. The Transport Minister was explaining to the House as to why it was done. He said that if it is not levied, the income will go up and the Corporation will be obliged to pay income tax. That is on record. So, we immediately raised a point of order that the Government cannot resort to methods of evasion of income-tax.

Mr. Speaker:—I have been following.

Sri A. Sreeramulu:—Now, the Chief Minister is trying to defend.

శ్రీ జె. వెంగళరావు:—డిఫెండు చేయడంగాదు. సర్‌చార్జి ఆర్.టి.పి. మీదనే కాదు, పైవేటు ఆపరేటర్సు మీద వేస్తున్నాగు, ఆ సర్‌చార్జి వేసి సంవత్సరానికి రెండున్నర కోట్లు పాసింజరు ఎమినిటీస్ కొరకు ఆర్.టి.సి. కి యిస్తున్నాం.

శ్రీ ఎ. శ్రీరాములు:—మీరు ఏమైనా చేయండి, ఎట్లా చేసినా ఆక్షేపణ లేదు, మా ఆక్షేపణ ఏమంటే, 49 లక్షలు ఎందుకు వేశామంటే నికర ఆదాయం పెరిగిపోతుంది, యిన్‌కంటాక్స్ కట్టవలసిన పరిస్థితి వస్తుందని చెప్పి వేశామన్నారు: రికార్డు వుంది. I would request the Speaker to verify the record. అదిలేదని ముఖ్యమంత్రిగారు అంటున్నారు.

Sri S. Jaipal Reddy:—In adition to what Mr. Sreeramulu has said, the Minister said that if the income is to be shown crossing the mark of Rs. 3 crores, income tax will have to be paid by the Corporation. He made the statement specifically. He referred to the figure of Rs. 3 crores also.

*శ్రీ సి. హెచ్. హనుమయ్య :- అధ్యక్షా, గౌరవనీయ సభ్యులు, అనుభవం కలిగిన సభ్యులు సి.వి.కె రావుగారు చెప్పారు మేడిన్ స్పీచు అని మొదటిసారి అందువల్ల పొరపాటు అయి వుండాలని అన్నారు, మెడిన్ స్పీచు కాదు, యాజ్ ఎ మినిస్టరు చెబుతున్నాను నేను ఏ వుద్దేశముతో చెప్పలేదు, యిన్కం టాక్స్ ఎగ్గొట్టవలసిన అవసరం ఆర్ టి సి కి లేదు, ప్రభుత్వానికి కూడా లేదు, ఆ వుద్దేశముతో చెప్పలేదని మనవి చేస్తున్నాను, నేను చెబుతున్న దానిని పూర్తిగా వినకుండా త్వరగా లేచి లేనిపోని క్వశ్చన్స్ వేసి కన్ఫ్యూజ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఏమైనా సరే, ఆ వుద్దేశముతో చేయలేదని పెద్దలకు మనవి చేస్తున్నాను. ఆర్ టి సి కి యీ సంవత్సరము మూడున్నర కోట్లు పాసింజరు ఎమినిటీస్ కొరకు యివ్వడం జరిగింది. ఇదివరకు ఎన్నడు లేనంత డబ్బు పాసింజరు ఎమినిటీస్ కొరకు- బస్ స్టాండ్స్ బస్ స్టేషన్లు, బస్ షెల్టర్లు, అనేక ప్రాంతాలలో కట్టేదానికి మూడున్నర కోట్లు యివ్వడం జరిగింది అన్ని ప్రాంతాలలో పని చురుగ్గా సాగుతుందని మనవి చేస్తున్నాము. ఈశ్వరీబాయిగారు సికింద్రాబాదులో కట్టలేదని, హైదరాబాదు సిటిలో ఎక్కువ షెల్టర్లు లేవని చెప్పారు, సికింద్రాబాదులో పెద్ద బస్ స్టాండు కట్టాలనే ఆనుకుంటున్నాం, సైటు ఎవేలబుల్ గా లేదు, యీ సంవత్సరము జంట నగరాలలో వంద షెల్టర్లు కట్టడం జరిగింది, యింకొక వంద షెల్టర్లు కట్టడానికి సిద్ధంగా వున్నామని మనవి చేస్తున్నాను.

దాదాపుగా నేషనల్ హైవే రోడ్లు కాని హైవే రోడ్లు? కాని కూడలి స్థలాలన్నింటిలో షెల్టర్లు కట్టడానికి ప్రయత్నం చేస్తున్నాము. తాలూకా హెడ్ క్వార్టర్సు దగ్గర నుంచి పెద్ద పెద్ద ఔన్సులన్నింటిలో అన్ని సౌకర్యాలతో బస్ స్టేషన్లు కట్టడానికి కూడా ప్రయత్నం చేస్తున్నామని ఈ సందర్భంలో మనవి చేస్తున్నాను. శ్రీ ఎన్. వెంకటరత్నంగారు మాట్లాడుతూ 88 కోట్లు పెట్టుబడికి తగినటువంటిదిగా చెప్పారు. దానికి నేను ఇంతకుముందే మనవి చేసాను. కొంత మంది స్నేహితులు ఇంకొక విషయం కూడా చెప్పారు. వడ్డీ కూడా రావడం లేదని చెప్పారు. వడ్డీ, అన్నీ పే చేసిన తరువాత వచ్చిన లాభం అని మనవి చేస్తున్నాను. భారత దేశంలో ఉన్నటువంటి కార్పొరేషన్లు అన్నింటికన్నా మన కార్పొరేషనుకు ఎక్కువ లాభం వచ్చిందని మనవి చేస్తున్నాను. శ్రీ వెంకటరత్నం గారు మాట్లాడుతూ, ఆదాయం దుర్వినియోగం చేస్తున్నారని చెప్పారు. చైర్మన్ గారికి కారు ఇచ్చారని, జీతం ఇస్తున్నారని చెప్పారు. చైర్మన్ గా అప్పాయింటు చేసిన తరువాత వారికి కారు, జీతం ఉంటాయి. ఎక్కడికైనా వెళితే వారికి టి.ఎ. లు కూడా ఉంటాయి. వారు కాంట్రాక్టర్లు దగ్గర, స్పేర్ పార్టును సప్లయి చేసేవారి దగ్గర లక్షల రూపాయలు వసూలు చేసి ఎలక్షన్లకు ఇచ్చారని చెప్పారు. అది అంతా అబద్ధం అని, అది ఏ మాత్రం నిజం కాదని మనవి చేస్తున్నాను. కొత్తగా బస్ లు వేసేటోట సర్వేచేసి వేయడం మంచిదని

1-50 p. m.

చెప్పారు. సర్వే చేయకుండా ఫేర్ ఎదర్ రూట్ను అయినా, రిగా బస్‌లు నడవడానికి అవకాశం లేకపోయినా తీసుకొని ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని చెప్పారు. నేను మంత్రిగా వచ్చిన తరువాత ఆర్. టి. ఒ, డిపార్టుమెంటులోని మరొకరు వెళ్ళి సర్వేచేసి ఇద్దరూ రికమెండు చేస్తే ఆ రూట్ తీసుకోవాలని నేను చెప్పడం జరిగింది. భవిష్యత్తులో చేసేవాటికి ఆ రకంగా జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— నేను నిడదవోలు దగ్గర జరిగిన నాలుగు ఇన్‌స్టాన్‌సెస్ చెప్పాను. మీరు స్వయంగా వెళ్ళి చూసి రండి.

*శ్రీ చేబ్రోలు హనుమయ్య :—ఏమైనా ఉంటే మిత్రులు చెప్పింది తప్పనిసరిగా చూసి మార్పు చేసేదానికి నిర్ణయం తీసుకుంటామని మనవిచేస్తున్నాను. మెంబర్సు అంతా కార్లు వాడుకొంటున్నారని చెప్పారు. నాకు తెలియదు. వారు రూల్ ప్రకారంగా వాడుకోవాలి. ఎక్కువగా వాడుకుంటే దానికి కొంత డబ్బు—మైలుకు 27 నయాపైసలు ఎంతో కట్టవలసి ఉంది. అది ఏమైనా ఉంటే ఆలోచన చేస్తామని మనవి చేస్తున్నాను.

Sri A. Sriramulu : —APZ Vehicles are the special numbers for the R.T.C. They are to be seen in very very curious places in Hyderabad and out side also and the Minister says he is not aware of it. He should have found out atleast now whether cars have been given to th the Members or not, whether these cars are going to outside Hyderabad and also to remote villages. They are going to the places which I should not mention in this House.

*శ్రీ చేబ్రోలు హనుమయ్య :—అధ్యక్షా, వారు చెప్పినట్లుగా మినిస్టరు పోయి ఎవరైనా మెంబర్సు కారులో తిరుగుతున్నారా అని చూడవలసిన బాధ్యత ఉండదు మీరు చెప్పారు కనుక తప్పనిసరిగా ఎంక్వయిరీ చేసి తగినటువంటి యాక్షను తీసుకొనడానికి అభ్యంతరం లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. శ్రీరాములు :—ఆఫీసర్సు ఇక్కడే ఉన్నారు ఎందుకు ఎంక్వయిరీ చేయలేదు ?

శ్రీ కె. వెంగళరావు :—ఆఫీసర్సు ఉంటే పిలచి ఇప్పుడే అడగమంటారా? నోటు చేసుకున్నారు, ఎంక్వయిరీ చేస్తాం అని చెప్పారు కదా.

శ్రీ ఎ. శ్రీరాములు :—రిప్లయి యివ్వాలనుకుంటే — ఈ సభ యొక్క హుందాతనం మెయిన్‌టెయిన్ చేయవలసిన అవసరం, డ్యూటీ లీడర్ ఆఫ్ ది హౌస్‌గా మీ మీద ఉంది.

శ్రీ కె. వెంగళరావు :— ఇప్పుడే అడగాలి అంటే ఎలాగ.

శ్రీ ఎ. శ్రీరాములు :—ఈ డిబేట్ ఓపెన్ అయినప్పుడే ఈ విషయం చెప్పడం జరిగింది. 11/2 గంటల క్రితం చెప్పడం జరిగింది. మంత్రిగారికి సలహాలు ఇవ్వడం కోసం ఆఫీసర్సు ఇక్కడ కూర్చోవడం. మంత్రిగారు నోట్ డవున్ చేసుకొని

ఉంటే ఈపాటికి ఇన్ఫర్మేషను తెచ్చుకొని ఉండాలి సమాధానం చెప్పాలి. ఆ పద్ధతిలో మంత్రిగారు తరువాత విచారణ చేస్తారు అంటే ఇంకొక బడ్జెట్ సెషన్ అవుతుంది.

*(శ్రీ) చేబ్రోలు హనుమయ్య :—మాకు వచ్చినటువంటి ఇన్ఫర్మేషనులో లేదు. ఉంటే మాత్రం తప్పకుండా తగినటువంటి యాక్షను తీసుకుంటామని మనవి చేస్తున్నాను. తరువాత (శ్రీ) అయ్యప్పగారు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. మొన్నటి వరకు వారు ఆర్.టి.సిలో మెంబరుగా ఉన్నారు. అక్కడ ఏదో ఫైర్ యాక్సిడెంటు అయిందని, ఫైర్సులో పొరపాటు జరిగిందని, బేరింగ్సులో దొంగతనం జరిగిందని చెప్పారు పీటిమీద పోలీసు రిపోర్టు, ఎంక్వయిరీ జరుగుతున్నది. తగినటువంటి ఆఫీసర్సు మీద యాక్షను తీసుకొంటున్నారు. మహారాష్ట్రలో మనకన్నా తక్కువతో నడుపుతున్నారని చెప్పారు మహారాష్ట్రలో కిలో మీటరుకు 6 పైసలు వసూలు చేస్తూ ఉంటే మనం 5 పైసలు మాత్రమే వసూలు చేస్తున్నామని మనవిచేస్తున్నాను. మొన్నటివరకు వారు ఈ కార్పొరేషనులో మెంబరుగా పని చేసారు. ఇదివరకు వారు కొన్ని విషయాలు చెప్పి ఉంటారు. వారు ఇంకా సలహాలు ఇస్తే వాటిని కూడా పరిశీలిస్తామని మనవిచేస్తున్నాను. (శ్రీ) పాలవెల్లిగారు మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వస్తున్నదని చెప్పారు. ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటుకు 72 లక్షల రూపాయలు ఖర్చు అవుతున్నది. 28 కోట్ల పైచిల్లర లాభం వస్తున్నది. డిపార్టుమెంటును పెంచడం లేదని చెప్పారు. ఈ సంవత్సరం 58 మంది ఇన్‌స్పెక్టర్సును, కొంత మంది డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్సును, కొంత మంది అసిస్టెంటు ట్రాన్స్‌పోర్టు కమీషనర్సును, కొంతమంది ఆర్.టి. ఒలను డైరక్టుగాను వేసుకొనడం జరిగింది. డిపార్టుమెంటును చాలా పెంచాము. (శ్రీ) వంకా సత్యనారాయణ గారు మాట్లాడుతూ ఖమ్మంలో జరిగిన మీటింగు గురించి చెప్పారు. ఎక్కడైనా జాతర జరిగినా, తిరణాలు జరిగినా, పెద్ద మీటింగు జరిగినా అక్కడి ప్రజలకు సౌకర్యం కల్పించేదానికి ప్రయత్నం చేస్తాము. అక్కడ 20 పాయింట్సు ప్రోగ్రాం బ్రహ్మాండంగా జరుగుతూ ఉంటే అక్కడికి కొన్నిబస్సులు మూవ్ చేయడం జరిగింది ఆ ప్రాంతములోని ప్రజల సౌకర్యం కోసం చేయడం జరిగింది తప్ప దానికి నష్టం లేదని మనవిచేస్తున్నాను.

(శ్రీ) ఎ. శ్రీరాములు :—ప్రతి డిపోనుంచి కొత్తగూడెం బస్‌లను పంపించమని ఇనస్ట్రక్షన్సు పంపించారు. నా దగ్గర ఆ ఇనస్ట్రక్షన్స్ కాపీ కూడా ఉంది. ఈ వెహికిల్సు ఎన్ని ట్రిప్స్ వేసారు? మైలేజి ఎంత అయింది అని వ్రాసిన నాన్ రెవిన్యూ ట్రిప్ షీట్సు కూడా వా దగ్గర ఉన్నాయి. ఆర్.టి.సి ఖర్చుతో ప్రజలను సంజయ్‌గాంధి కోసం కొత్తగూడెం తీసుకొని వెళ్ళిన మాట వాస్తవమా కాదా? లేకపోతే రుజువు చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను తిరణాలకు అయితే బస్ ఫేర్ కలెక్టుచేసి తీసుకొని వెళ్ళారు. అలాగకాకుండా ప్రజలను బ్రతిమాలి బస్‌లలో ఎక్కించుకొనిపోయి నాన్ రెవిన్యూ ట్రిప్స్ అని వ్రాసిన రికార్డ్సు వా దగ్గర ఉన్నాయి.

*శ్రీ చేబ్రోలు హనుమయ్య :—అక్కడ 20 పాయింట్సు ప్రోగ్రాం జరుగుతూ ఉంటే ఆ చుట్టుప్రక్కల ఉన్న జిల్లాలనుంచి అక్కడికి——

శ్రీ ఎ. శ్రీరాములు :—ఆ 20 పాయింట్సు ఎక్కడ జరుగుతున్నాయి ? ఎవరు జరిపిస్తున్నారు ? ఈ 20 పాయింట్సును కొత్తగూడెంలో ఏమి జరిపించారు ?

(ఇంటరెప్షన్సు)

*శ్రీ చేబ్రోలు హనుమయ్య :—ఇంతమంది గౌరవసభ్యులు ఒకేసారి లేచి అడిగితే నేను ఏమి చెప్పగలను. వారు కూర్చొని అడిగితే కరెక్టుగా చెబుతాను. 20 పాయింట్సు ప్రోగ్రాం కొత్తగూడెంలో జరిపేదానికి బ్రహ్మాండమైన స్కేలులో జరుగుతూ ఉంటే——

శ్రీ వంకా సత్యనారాయణ :—20 పాయింట్సు కాదు 25 పాయింట్సు.

*శ్రీ చేబ్రోలు హనుమయ్య :—25 పాయింట్సు ప్రోగ్రాం అనుకోండి. దానిని గురించి ఇంకా ఎక్కువగా చెప్పవలసిన అవసరం లేదు. అక్కడ ప్రజల సౌకర్యం కోసం ప్రక్క జిల్లాలలో ఉన్న బస్‌లను మూవ్ చేయడం జరిగింది.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—20 పాయింట్సు ప్రోగ్రాం అక్కడ ఏమి జరుగుతుంది ? మొత్తం రాష్ట్రంలో ఇంప్లిమెంటు కావాలి కాని కొత్తగూడెంలో 20 పాయింట్సు ప్రోగ్రాం ఏమి జరుగుతుంది ?

2-00p.m. Mr. Speaker :—This need not be explained. You (Minister) can go to the next point.

Sri S. Jaipal Reddy:—Sir, any statement made by the Minister on the Floor of the House must make sense, As you know, in English Grammer no sentence is Valid unless it conveys sense. He told a sentence or made a statement. 20 పాయింట్సు ప్రోగ్రాము కొత్తగూడెంలో జరుగుతున్నది. ఏమి ప్రోగ్రాము జరుగుతున్నది ? what sense does it convey? That is my point of order.

Mr. Speaker:—You have no doubt raised a relevant point. But it is not a point of order.

శ్రీ చేబ్రోలు హనుమయ్య :—అధ్యక్షా, మాకు అది 20 పాయింట్సు ప్రోగ్రాము కానివ్వండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఇప్పుడు ప్రభుత్వ ప్రోగ్రామ్సు జరుగుతూ ఉంటాయి 20 పాయింట్సు గానీ 25 పాయింట్సు గానీ. ప్రతి ప్రభుత్వ ప్రోగ్రాముకు మీరు ప్రజలను ఫ్రీగా తీసుకపోతారా ?

Mr. Speaker:—It is not a point of order.

*శ్రీ చేబ్రోలు హనుమయ్య :—అది 20 పాయింట్సు ప్రోగ్రాము కానివ్వండి ఇంకోటి కానివ్వండి. ప్రజా సమూహం ఎక్కడ గుమికూడితే అ

